RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 328 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, మార్చి , 3 , 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## తెలంగాణకు భారాస, భాజపా

# ఏం చేశాయి?

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**వనపర్తి, మార్చి02, తెలంగాణ పత్రిక:** వనపర్తి తనకు చదువుతో పాటు సంస్కారం నేర్పిం చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వనపర్తి విద్యార్థిగా తెలంగా ణకు వన్నెతెచ్చాడనే కీర్తి తీసుకొస్తాన ని హామీ ఇచ్చారు. స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 'ప్రజాపాలన-ప్రగతి బాట' బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. "గతం లో వనపర్తి రాజకీయాల్లో కక్షలు, ధన ప్రభావం ఉండేది కాదు. ఐదేళ్ల క్రితం ఇక్కడి నుంచి ఎన్నికైన ఎమ్మెల్యే రాజ కీయాలను కలుషితం చేశారు. కేసీఆ ర్ పదేళ్లు తెలంగాణకు ముఖ్యమం త్రిగా ఉన్నారు. మోదీ 12 ఏళ్లుగా ప్రధానిగా ఉన్నారు. తెలంగాణకు భాజపా, భారాస ఏం చేశాయి? ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ జరి గిందా? లేదా? చెప్పాలని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నా. భారాస, భాజపా నాయకుల తప్పుడు ప్రచారాన్ని రైతులు తిప్పికొట్టాలి. విద్యుత్ డిమాండ్ పెరుగుతున్నా ఎక్కడైనా కోతలు విధించామా? రూ.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామా?లేదా? మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నాం. 65 లక్షల మంది మహిళలు స్వయంసహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. సభ్యుల సంఖ్య కోటికి చేర్చాలని ప్రయత్నిస్తున్నాం. కోటి మంది ఆడ బిడ్డలను కోటీశ్వరులను చేయాలని కృషి చేస్తున్నాం.ఆడబిడ్డలు ఆశీర్వదిస్తే మరో 15..20 ఏళ్లు సీఎంగా.. ఆడబిడ్డలుఆశీర్వ దిస్తే రేవంత్‌రెడ్డి మరో 15.. 20ఏళ్లు సీఎంగా కాంగ్రెస్ అధికారంలో ఉం టే.. తమ బతుకు బస్టాండ్ అవుతుందని భాజపా, భారాస నేతలు భయపడుతున్నారు. పదేళ్లుగా పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పండ బెట్టారని భారాస నేతలను అడుగుతున్నా. కృష్ణా జలాలను ఏపీ సర్కారు రాయలసీమకు కొల్లగొట్టుకు పోతుందంటే అందుకు కారణం కేసీఆర్. 811 టీఎంసీల్లో 511 టీఎంసీలు ఆంధ్రాకు తీసుకెళ్లండని కేసీఆర్ సంతకం పెట్టారు. ఆ సంతకమే ఇవాళ తెలంగాణ రైతాంగానికి శాపంగా మారింది. ఎస్ఎల్‌బీసీ పాపాల భైరవుడు కేసీఆర్ కాదా? పదేళ్లు భారాస పాలనలో ఎస్ఎల్‌బీసీ పనులు ఆగిపోవడం వల్లే కుప్పకూలింది. టన్నెల్‌లో 8మంది ప్రాణాలు పోవడానికి కారణం కేసీఆర్. కేసీఆర్‌ను నమ్మినందుకే పాలమూరు పడావు పడింది. అప్పుడే నన్ను దిగు..దిగు అని కేటీఆర్, హరీశ్‌రావు, కవిత అంటున్నారు. పాలమూరు రైతు బిడ్డ సీఎం అయితే చూసి ఓర్వలేరా? కేసీఆర్.. మీరు ఏలడానికి పుడితే.. మేం బిచ్చమెత్తుకునేందుకు పుట్టామా? పాలమూరు ప్రజలకు తెలివితేటలు లేవా? మీ మాదిరిగా మేం చదువుకోలేదా? కిషన్‌రెడ్డి సైంధవుడిలా అడ్డు పడుతున్నారు. మామునూరు ఎయిర్ పోర్టు ప్రధాని మోదీ ఇచ్చారు.. నేనే తెచ్చానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెబుతున్నారు. అదే నిజమైతే.. మెట్రో రాలేదు, ఆపింది మోదీనే కదా? మూసీ ప్రక్షాళనకు నిధులు రాలేదు.. ఆపింది మోదీనే కదా?. రీజినల్‌రింగ్ రోడ్డు ఉత్తరభాగం నేనే తెచ్చానని కిషన్‌రెడ్డి చెబుతున్నారు. దక్షిణ భాగం ఆగిపోయింది. ఆపింది మీరే కదా? పాలమూరు రంగారెడ్డికి 60 టీఎంసీల నీటి కేటాయింపులు పదేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. ఆపింది మీరు కాదా? వస్తేనేమో ఆయన ఖాతాలో రాసుకుంటారు.. రాకపోతేనే రేవంత్ రెడ్డి ఏం చేయలేదంటారు. సికింద్రాబాద్‌లో వరద బాధితులకు కిషన్‌రెడ్డి ఏం చేశారు. నా కంటే చిన్నోడు రాష్ట్రానికి సీఎం అయ్యిండని కిషన్‌రెడ్డికి కడుపు మంట. కిషన్‌రెడ్డి.. మీ దగ్గర మోదీ, ఈడీ, సీబీఐ ఉండొచ్చు. ఎంతకాలం ఈడీ, సీబీఐని చూపించి బెదిరిస్తారు? మేం ఎవరికీ భయప డం. మోదీ మనకు ఏదో ఒకటి చేయాలనే ఆలో చనలోనే ఉన్నారు. మోదీ చేయాల నుకున్నా.. కిషన్‌రెడ్డి సైంధవుడిలా అడ్డు పడుతున్నారు. తన రహస్య మిత్రుడు దిగిపోయాడని కిషన్‌రెడ్డి బాధపడుతున్నారు." అని సీఎం ప్రశ్నించారు.



## జాదవ్‌పూర్ యూనివర్సిటీలో ఉద్రిక్తత..

# విధ్వంసం కేసులో ఒకరు అరెస్ట్

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని జాదవ్‌పూర్ యూనివర్సిటీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థి సంఘం ఎన్నికల తేదీలను వెంటనే ప్రకటించాలని స్టూడెంట్స్ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల నిరసన హింసాత్మకంగా మారింది. ఉపాధ్యాయ సంఘం కార్యాలయాన్ని వారు ముట్టడించి నిప్పంటించారు. దీంతో యూనివర్సిటీలో పరిస్థితులు అదుపుతప్పాయి. కాగా, విద్యా శాఖ మంత్రి బ్రాత్య బసు జాదవ్ యూనివర్సిటీని సందర్శించారు. విద్యార్థులు ఆయన వాహనాన్ని చుట్టుముట్టి దాడి చేశారు. కారు బానెట్‌ను ధ్వంసం చేశారు. దానిపై బ్రోకర్ అని రాశారు. వాహనంపైకి బూట్లు విసిరారు. విద్యార్థుల నిరసన నేపథ్యంలో మంత్రి బసు రెండు గంటలపాటు వాహనంలో చిక్కుకుపోయారు. పరిస్థితిని నియంత్రించేందుకు పోలీసులు ఇబ్బందిపడ్డారు. మరోవైపు మంత్రి కాన్వాయ్ ముందుకు కదలడంతో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. దీంతో స్టూడెంట్స్ మరింత రెచ్చిపోయారు. మంత్రి బసు కారు విండోను ధ్వంసం చేశారు. దీంతో అద్దం పగలడంతో మంత్రిబసు ఎడమ చేతికి గాయమైంది. ఆయనను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## కేసీఆర్ అంటే కాళేశ్వరం..

# కాంగ్రెస్ అంటే శనీశ్వరం

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల మార్చి 02 , తెలంగాణ పత్రిక :** కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్ల పర్యటనలో భాగంగా కేటీఆర్ దేవునిగుట్ట తండాలో రైతులను కలిశారు. ఈ సందర్భంగా సాగునీరు లేక తాము పడుతున్న ఇబ్బందులను కేటీఆర్‌కు రైతులు వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకువచ్చి మల్కపేట రిజర్వాయర్‌లో పోస్తే దేవునిగుట్ట తండాలోని రైతులు వ్యవసాయం చేసేవారు. కేసీఆర్ మీద ఉన్న కోపం, ద్వేషంతో మేడిగడ్డలో జరిగిన కుట్రపూరిత ప్రమాదాన్ని సాకుగా చూపించడంతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయి. సిరిసిల్ల ప్రాంతంలోని చాలామంది రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాళేశ్వరం నీళ్లు రాక తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లోనూ వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు. మేడిగడ్డ పర్రెను రిపేర్ చేసి నీళ్లు ఇవ్వవచ్చు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాకు మండు వేసవిలో ఎర్రటి ఎండల్లో కూడా సిరిసిల్ల జిల్లాలోని అప్పర్ మానేరు ముత్తడిదుంకింది. మిడ్ మానేరు, అప్పర్ మానేరు నింపడం తో ఎర్రటి ఎండల్లో కూడా వాగులు చెరువులను నింపి రైతులను కాపాడుకున్నం. సిరిసిల్ల జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. చూస్తూ ఊరుకోం. 48 గంటల్లో నీళ్లను వదిలి పెట్టకపోతే మంత్రి ఛాంబర్ ముందట ధర్నా చేస్తాం.ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని కేటీఆర్ హెచ్చరి ంచారు.కేసీఆర్ మీద కోపం ఉంటే రాజకీయంగా తలపడాలి కానీ రైతులను గోస పెట్టొద్దు. ఇప్పటికే 450 మంది రైతుల ను రేవంత్ రెడ్డి పొట్టన పెట్టుకున్నాడు. కాంగ్రెస్ చెప్పిన రైతు డిక్లరేషన్‌లో ఒక్క మాటను కూడా నిలబెట్టుకోలేదు. రైతుబంధును కూడా వేయడం లేదు. ఈ ప్రభుత్వానికి కరెంటు ఇచ్చే తెలివి లేదు నీళ్లు ఇచ్చే తెలివి లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నీళ్లేమో పాతాళంలోకి పోయాయి.. నిధులేమో ఢిల్లీకి పోతున్నాయి.. నియామకాలు ఏమో గాల్లో కలిసిపోయాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను కాపాడుకోవడానికి వెంటనే నీళ్లను విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం మిడ్ మానేరులో 16 టీఎంసీల నీళ్లు ఉన్నాయి.



## బీఆర్ఎస్ నాయకుడికి కేసీఆర్ ఆర్థికసాయం

**ఖమ్మం, మార్చి 02, తెలంగాణ పత్రిక :** ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకుడు దోకుపర్తి సుబ్బారావుకి పార్టీ అధినేత కేసీఆర్ ఆర్థిక సాయం అందజేశారు. కొంతకాలంగా సుబ్బారావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కేసీఆర్.. ఆయన్ను ఎర్రవల్లిలోని తన నివాసానికి ఆహ్వానించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఆయనకు ధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఖమ్మం టౌన్ మాజీ బీఆర్ఎస్ అధ్యక్షుడు అయిన సుబ్బారావు.. కేసీఆర్‌కు వీరవిధేయుడిగా ఉన్నారు. సోషల్‌మీడియా వేదికగా కేసీఆర్ సందేశ్ పేరిట పార్టీ కార్యకలాపాలను ఆయన ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యానికి గురయ్యారు. ఈ క్రమంలోనే ఆయన్ను ఎర్రవల్లికి ఆహ్వానించి ఆయన వివరాలను తెలుసుకున్నారు. ఆర్థిక సాయం అందజేశారు. కాగా, ఆపదలో ఉన్న తనను ఆదుకున్న పార్టీ అధినేత కేసీఆర్‌కు సుబ్బారావు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరూ

# మాట్లాడ లేదు: వి హెచ్

**హైదరాబాద్, మార్చి 02, తెలంగాణ పత్రిక :** తన నివాసంలో బీసీ నేతలతో జరిగిన సమావేశంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగాఎవరూ మాట్లాడలేదని తేల్చి చెప్పారు. అలాగే బీసీ కులగణనకు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కూడా సహకరిస్తామని తెలిపారని, త్వరలోనే సీఎం అపాయింట్మెంట్ కోరుతున్నామని ఆయన తెలిపారు. సీఎం అపాయింట్మెంట్ ఇస్తే.. ఆయనతో మాట్లాడి.. మున్నూరుకాపు సభ ఎప్పుడు ఎక్కడ పెడతామో చెబుతానని వీహెచ్ అన్నారు.పార్టీలో ఒకరిద్దరు నేతలు నాపై కోపంగా ఉండొచ్చు..కానీ తాను పార్టీకి చెడు చేయనని ఈ సందర్భంగా వీ హనుమంతరావు తేల్చి చెప్పారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు మున్నూరు కాపు నేతల సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా వీ.హెచ్. మాట్లాడారని కాంగ్రెస్ అధిష్టానం సీరియస్ అయింది.

## అవసరమైతే రోబోల సాయంతో

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు

## సీఎం రేవంత్‌రెడ్డి



**దోమలపెంట, మార్చి 02, తెలంగాణ పత్రిక :** ఎలాంటి ప్రాణ నష్టం ఉండకూడదనే ఉద్దేశంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో మనుషులు, మిషిన్లతో పాటు అవసరమైతే రోబోల సాయం తీసుకునే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సొరంగంలో 8మంది గల్లంతైన నేపథ్యంలో సహాయకచర్యలను సీఎం, మంత్రులు టన్నెల్‌లోకి వెళ్లి స్వయంగా పరిశీలించారు. అనంతరం ఎస్ఎల్‌బీసీ వద్ద అన్ని విభాగాల అధికారులు, ఏజెన్సీలతో సహాయక చర్యలపై సమీక్షించారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. "ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను 2005-06లో ప్రారంభించారు. 2014 తెలంగాణ ఏర్పడే నాటికి 32 కిలోమీటర్ల టన్నెల్ పూర్తయింది. కానీ, గత పదేళ్లుగా భారాస ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదు. ఈ పనులు చేస్తున్న సంస్థ విద్యుత్ బిల్లులు చెల్లించలేదని విద్యుత్ సరఫరా కూడా నిలిపివేశారు. దీంతో గత పదేళ్లుగా టన్నెల్ పనులు ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ ప్రాంతానికి కృష్ణా జలాలు అందించాలని నిర్ణయించాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రాజెక్టును పూర్తి చేయాలని.. ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించాం. టన్నెల్ బోరింగ్ మిషన్‌కు కావాల్సిన విడి భాగాలను అమెరి కా నుంచి తెప్పించి పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకున్నాం. కానీ, అనుకోకుండా ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదాలు జరిగినప్పుడు రాజకీయా లు చేయడం కాదు.. బాధిత కుటుం బాలను ఆదుకోవాలి. విపత్తు సమయం లో జాతీయ స్థాయిలో నిపుణులైన 11 కేంద్ర సంస్థలు, ప్రైవేటు ఏజెన్సీలు 9 రోజులుగా సహాయక చర్యల్లో పాలుపంచుకుంటున్నాయి. గల్లంతైన 8మంది ఆచూకీ ఇప్పటి వరకూ తెలియలేదు. ఈ ఆపరేషన్ కొలిక్కి రావడానికి మరో రెండు.. మూడ్రోజుల సమయం పడుతుందని అధికా రుల సమీక్షలో తేలింది. కన్వేయర్ బెల్ట్ పాడవటం వల్ల సిల్టు తొలగించేందుకు ఆటంకమేర్పడింది. రేపు సాయంత్రానికి కన్వేయర్ బెల్ట్ అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారు.



## కేంద్ర మంత్రి కుమార్తెకు

# వేధింపులు ..

## పోలీసులకు ఫిర్యాదు

**ముంబయి, మార్చి 02,:** తన కుమార్తెను కొందరు యువకులు వెంబడించి, వేధింపులకు పాల్పడ్డారని కేంద్ర యువజన వ్యవహారాల శాఖ సహాయక మంత్రి రక్షా ఖడ్సే పేర్కొన్నారు. జలగావ్ జిల్లా ముక్తైనగర్‌లో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఓ కార్యక్రమంలో తన కుమార్తెను, ఆమె స్నేహితులను కొందరు యువకులు వేధించారని అన్నారు. ఆదివారం కేంద్ర మంత్రి , తనకుమార్తెతో సహా ముక్తైనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితులను అరెస్ట్ చేయా లని డిమాండ్ చేశారు. ఫిర్యాదు అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం తన కుమార్తె, ఆమె స్నేహితులతో కలిసి సంత్‌ముక్తై యాత్రకు వెళ్లారని అన్నారు. అక్కడ వారిని కొందరు వెంబడించి, వేధిం పులకు పాల్పడ్డారని అన్నారు. వీడి యోలు చిత్రీకరించారని, వెంబడిం చారని అన్నారు. వేధింపులపై పోలీ సులకు ఫిర్యాదు చేసేందుకు వచ్చా నని అన్నారు. అత్యున్నత పదవిలో ఉన్న తన కుమార్తెకే ఇటువంటి పరిస్థితి ఎదురైతే .. రాష్ట్రంలో సాధారణ బాలికల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

## నిఘా నేత్రాల నీడలో బస్టాండ్



పాలకుర్తి మార్చి 02(తెలంగాణ పత్రిక ):పాలకుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ లో మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంటా రవీందర్ సహకారంతో, పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ లింగారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్లో ప్రయా ణికులకు ఐదు ఫ్యాన్ లని మరియు ప్రయాణికులు కూర్చోవడానికి బెంచీలను బహుకరించారు.
అదేవిధంగా స్థానిక బస్టాండ్లో రద్దీ ఎక్కువగా ఉన్నందున బస్టాండ్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, దొంగత నాలు చైన్స్ స్నాచింగ్, మహిళల పట్ల ఈవ్ టీజింగ్ జరగకుండా ఉండడానికి పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై లింగారెడ్డి ప్రోత్బలంతో గూడూరు గ్రామానికి చెందిన మాచర్ల పుల్లయ్య మూడు సీసీ కెమెరాలు అందించి నందున ఎస్ఐ లింగారెడ్డి స్థానిక బస్టాండ్ లో సీసీ కెమెరాలు అమర్చినారు. ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న ఎస్ఐ లింగారెడ్డి



పాలకుర్తి మార్చి 02 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామంలోని గోపగాని వెంకటయ్య ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన 23 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని (7 క్వింటాళ్లు) పట్టుకొని, పిడిఎస్ బియ్యాన్ని నిలువ ఉంచిన నర్సింగపురం తండాకు చెందిన భూక్య టిక్యా పై కేసు నమోదు చేసి పీడియాస్ బియ్యాన్ని పిఎస్ కు తరలించడం జరిగింది. ఇట్టి దాడుల్లో పోలీస్ సిబ్బంది రాజ్ కుమార్, పాల్గొన్నారు.

## కన్వెన్షన్ నూతన ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట, మార్చి 2 (తెలంగాణ పత్రిక):గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 64వ డివిజన్ మడికొండ ధర్మసాగర్ రోడ్డు లో గల ఏ కన్వెన్షన్ నూతన ఫంక్షన్ హాల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి యాజ మాన్యం వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తొలుత యాజమానీ రాచర్ల శంకరయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు కి పుష్పగుచ్చం అందజేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఫంక్షన్ హాల్ పూజ నిర్వహిస్తున్న పూజా కార్యక్ర మంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం యాజ మాన్యం వారు ఎమ్మెల్యే నాగరాజు కి బహుమతి ప్రధానం చేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బీసీ నేతను సన్మానించిన కురుమ సంఘం నేతలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) మార్చి 02రెండు దశాబ్దాల అవిశ్రాంత పోరాట యోధుడు బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ ను మండల కురుమ సంఘం నాయకులు బండి శ్రీనివాస్,పోసుగొండ మధులు పారుపల్లిలోని ఆయన స్వగృహంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు అనుసరించాల్సిన వ్యూహంపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం బీసీ నేత జూకంటి ప్రవీణ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులకు పట్టం కట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. త్వరలోనే స్థానిక ఎన్నికలు -బీసీల స్థితిగతులు అనే అంశంపై మండల స్థాయి సమావేశం నిర్వహించి దీనికి బీసీ మేధావులను, కుల సంఘాల నాయకులను, అన్ని రాజకీయపక్షాల నాయకులను ఆహ్వానించనున్నట్లు ఆయన తెలిపారు.

## బోధన్ మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాజీనామా

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-02 బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సంధ్యా దామోదర్ తన పదవికి రాజీనామా చేశారు. సంధ్యా దామోదర్ కు ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం రావటంతో పదవికి రాజీనామా చేశారు. రాజీనామా విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించామని మార్కెట్ కమిటీ సీఈఓ తెలిపారు. ఇన్చార్జ్ బాధ్యతలను ఉపాధ్యక్షుడు చిలశంకర్ కు అప్పగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. పూర్తిస్థాయి బాధ్యతలు కూడా శంకర్ కు అప్పగించాలని సాలూర వాసులు కోరుతున్నారు.

## రెడ్డి లపై అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

# బహిరంగ క్షమాపణ చెప్పాలి

### తీన్మార్ మల్లన్న డిమాండ్ చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం

సిరిసిల్ల టౌన్ మార్చ్ 2 :రెడ్డి సామాజిక వర్గం పై చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గుండాలపు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.
ఆదివారం సిరిసిల్లలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో అధ్యక్షులు




కృష్ణారెడ్డి ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి, నారెడ్ల రాఘవరెడ్డి, నేలకొండ రాఘవరెడ్డి, ఎడమల హనుమంత రెడ్డి, కంది భాస్కర్ రెడ్డి, కంకణాల శ్రీనివాస్ రెడ్డి, తంగళ్ళపల్లి మండల రెడ్డి సంఘం అధ్యక్షులు ఏసి రెడ్డి రామ్ రెడ్డి, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి మాజీ సింగల్ విండో చైర్మన్ తదితరులతో కలిసి మాట్లాడారు. సమాజంలోని అన్ని వర్గాలతో కలిసి మెలిసి ఉంటున్న తమ సామాజిక వర్గంలో చిచ్చుపెట్టి తమ రాజకీయ పబ్బం గడుపుకోవాలని తీన్మార్ మల్లన్న ప్రయత్నించాడన్నారు. మీడియా అంటే సామాజిక మేల్కొల్పు గా పేర్కొంటూ దానిని అడ్డం పెట్టుకొని చింతపండు నవీన్ అక్రమార్జన అఘాయిత్యాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. అతని జెండా అజెండా ఏంటో తెలియదని అందరు నేతలను తిట్టడమే అతని పని అని విమర్శించారు. తనకు తానే నీతిమంతుడనని పేర్కొంటారని ఒక సామాన్యుడు హెలికాప్టర్లో తిరిగే స్థాయికి చేరుకున్నాడంటే అతని అక్రమ సంపాదన ఏంటో తెలుస్తుంది అన్నారు. సామాజిక ఉద్యమాలను చేసిన మందకృష్ణ కానీ ఆర్ కృష్ణయ్య లాంటి మహానుభావులు గాని, గిరిజన ఉ ద్యమాలు చేసిన నేతలు ఎవరు కూడా ఇతర సామాజిక వర్గాన్ని దూషించిన దాఖలాలు లేవని అన్నారు. తమ హక్కుల కోసం వారు పోరాటం చేశారు కానీ ఇతర కులాలను నిందించలేదన్నారు. రెడ్డిల హక్కులను కాల రాయటమే నీ పోరాటమని సూటిగా ప్రశ్నించారు. గ్రామాలలో రెడ్డి సామాజిక వర్గం వారు అందరితో కలిసి ఉంటారని అన్నారు. తాము సైతం చింతపండు నవీన్ ను దూషించవచ్చని,కానీ తమకు సంస్కారం ఉందన్నారు.
చట్టసభల్లో అతను సభ్యుడు కాబట్టి ఇప్పటికే తాము విలువ ఇస్తున్నామని, ఇకనైనా గతంలో ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందించాలి

### రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పాకాలను సన్మానిస్తూ కేంద్రమంత్రి బండి సంజయ్ సూచన

సిరిసిల్ల టౌన్ మార్చ్ 2:( తెలంగాణ పత్రిక ) రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పాకాల శంకర్ గౌడ్ ను కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం అభినందించి సత్కరించారు. సిరిసిల్లలో కుసుమ రామయ్య బాయ్స్ హై స్కూల్ లో ఫిజిక్స్ ఉపాధ్యాయుడు పాకాల శంకర్ గౌడ్ ఇటీవల స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డును పొందగా కరీంనగర్లో కేంద్రమంత్రి బండి సంజయ్ సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా 27 ఏళ్ల ప్రస్థానంలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందించడం వినూత్న ఆవిష్కరణల కోసం నిరంతరం శ్రమిస్తున్నార న్నారు. సార్ పాఠ్యాంశాల్లో కూడా విద్యార్థులు ముందుండేలా ప్రోత్స హించడం ప్రశంసనీయమన్నారు. వివిధ సామాజిక అంశాలపై పలుకు తెలుగు దినపత్రికల్లో వ్యాసాలు రాస్తూ సమాజాన్ని చైతన్య పరుస్తున్నారని



అన్నారు. విద్యార్థులతో కలిసి తను తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టులు ఎగ్జిబిట్స్ రాష్ట్ర జాతీయ స్థాయిలో అవార్డులు పొందడం అభినందనీయ మన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి శంకర్ గౌడ్ మరింతగా కృషి చేయాలని కోరారు. ఇందులో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప నాయకులు సంపత్, అనిల్ కుమార్, శ్రీహరి, పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి రూ. 24 వేల

# ఆర్థిక సాయం అందించిన గ్రామస్తులు



గొల్లపల్లి మార్చ్ 02(తెలంగాణా పత్రిక): గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామానికి చెందిన బుర్ర వెంకన్న- వజ్రవ్వ నిరుపేద కుటుంబం.

రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన వీరి పెద్ద కూతురు వివాహం ఈనెల 6వ తేదీన నిశ్చయంవీరి ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని గొల్లపల్లి మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ 5,000 రూపా యలు ఆర్థిక సహాయం అందజేశారు.
తాను సహాయం చేయడమే గాక గ్రామస్తులకు వీరి కుటుంబ పరిస్థితు వివరించగా దీంతో స్పందించిన గ్రామస్తులు దుర్గ మల్లేశం 10,000 రూ, దుర్గం చంద్రయ్య గౌడ్ 2000రూ, కళ్లెం రాజన్న 2116 రూ,గొట్టి పలుకుల తిరుపతి 1000 రూ,మిట్టపల్లి రమేష్ 1000 రూ, కుడుకల గంగరాజం 1000 రూ, బండారి సత్తన్న 1000రూ, బండారి మహేష్ 1000 రూ, దాసరి గంగరాజం 25 కేజీల బియ్యం బస్తా కుటుంబానికి అందజేశారు మాకు ఆర్థిక సాయం అందించిన వారందరికీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు

## కోటగిరిలో నూతన బస్టాండ్ ఏర్పాటు చేయాలి

# ప్రజాల సమస్యను వెంటనే పరిష్కరించాలి

### సిపిఐ డిమాండ్

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 2. కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సమావేశం సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఏ విట్టల్ గౌడ్ మాట్లాడుతూ..... ప్రస్తుతం కోటగిరి మండల కేంద్రంలో కోటగిరి మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య బస్టాండు లేకపోవడం ప్రయాణికులకు ఇబ్బందులకు గురవుతున్నారు ప్రయాణికులు రోడ్డుపై నిలబడి ఎండలు మండుతున్నప్పటికీ నిలబడటానికి నీడ లేక ఇబ్బందులకు గురవుతున్నారు. మహిళలు చిన్న పిల్లలు వృద్ధులు బాధపడుతురాన్నారు కోటగిరి మండల కేంద్రం ఉన్నప్పటికీ బస్టాండ్ లేకపోవడం చాలా సిగ్గుచేటు అని మండిపడ్డారు. కనీసం మహిళలకు మూత్రశాలు లేకపోవడం పై ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం బస్టాండు శిధిల వ్యవస్థకు చేరిందన్నారు. నూతన బస్టాండు వెంటనే నిర్మించాలని ప్రస్తుతం అంగడి బజార్ లో అనుకూలంగా స్థలం ఉన్నదున్న బస్టాండు నిర్మిస్తే సెంటర్ పాయింట్ అవుతుందని ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. అంగడి బజార్ ని కొత్త బస్టాండ్ కు మార్చాలని డిమాండ్ చేశారు. గత ఎన్నో సంవత్సరాల నుంచి ఉద్యమాలు చేపట్టినప్పటికీ బస్టాండు సమస్యను ప్రజా ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే ఎవరు పట్టించుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. వెంటనే తాత్కాలికంగా బస్టాండ్ ను ఏర్పాటు చేయాలని ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఈ సమస్యపై కోటగిరి గ్రామ పెద్దలు యువకులు ప్రజాప్రతినిధులు స్పందించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై దశలవారీగా ఉద్యమాలు చేపడతామని డిమాండ్ చేశార. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నల్ల గంగాధర్ గుడాల రాములు వీరేశం గంగాధర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ టూ వీలర్ ఆటో కన్సల్టెంట్ నూతన అధ్యక్షుడిగా మల్లేశం



వేములవాడ టౌన్, తెలంగాణ పత్రిక, మార్చ్,2:వేములవాడ ఆల్ టు వీలర్ ఆటో కాన్సల్టెంట్ నూతన అధ్యక్షునిగా ఎన్నికలు జరిగాయి ఎన్నికలలో అధ్యక్షునిగా ఆడేపు మల్లేశం విజయం సాధించారు.
అధ్యక్షుడు మరియు యూనియన్ సభ్యులు అందరూ కలిసి యూనియన్ అధ్యక్షుడు బాడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికున్న వారిలో వైస్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోడెం కనకయ్య, క్యాషియర్ గూడూరి నరేష్ కుమార్, సంయుక్త కార్యదర్శి బొమ్మ కంటి మహేష్, ముఖ్య సలహాదారులు అల్లాడి మారుతి, కోడెం శ్రీనివాస్. గౌరవాధ్యక్షులు కొత్త అనిల్ కుమార్. ఆటో కన్సల్టెంట్ యూనియన్ సభ్యులందరూ సంతోషం వ్యక్తం చేశారు.

## పెద్ద కుటుంబానికి చేయూతనిచ్చిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్



మల్లాపూర్ మార్చి 2 2025 టతెలంగాణ పత్రిక ):జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన మనా ల అశోక్ దుబాయ్ లో గత మూడు నెలల క్రితం రోడ్ ప్రమాదంలో మరణించగా అతనికి ముగ్గురు అడ పిల్లలు ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకొని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎస్సై రాజు చేతుల మీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎవరైనా నిరుపేదలు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే వారికి నిత్యం సరుకులు పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఎస్సై రాజు, సిబ్బంది,యువకులు పాల్గొన్నారు

## గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు లక్ష్మణ్ సాయం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) మార్చి 02 గౌటె ఫౌండేషన్ చైర్మన్ గౌటే లక్ష్మణ్ రాజపేట పట్టణ కేంద్రంలో మృ తుల కుటుంబాలను ఆదివారం పరామర్శించి సాయం అందించారు. గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన పిట్టల సోమమ్మ కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గొల్లన నరసింహ ఉప్పరి యాదయ్య మంగలి కిష్టయ్య గొల్లెని ఐలయ్య గొల్లెన రవి కనకయ్య గొల్లెన ప్రశాంత్ సున్నం బట్టి రాజు పెద్దోళ్ల సమ్మయ్య కోయ అమరేందర్ కోయ బాబు కోయ జాంగిర్ వరిమడ్ల కనకయ్య గౌటే ప్రశాంత్ గౌటే కృష్ణ గౌటే భాస్కర్ గౌటే అరుణ్ ఉప్పరి గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన ఉప్పరి నరసయ్య కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గొల్లన నరసింహ ఉప్పరి యాదయ్య మంగలి కిష్టయ్య గొల్లెని ఐలయ్య సున్నం బట్టి రాజు పెద్దోళ్ల సమ్మయ్య కోయ అమరేందర్ కోయ బాబు కోయ జాంగిర్ వరిమడ్ల కనకయ్య గౌటే ప్రశాంత్ గౌటే కృష్ణ గౌటే అరుణ్ ఉప్పరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ శ్రీ పాదరావు జయంతి

### పెద్ది కుమార్ ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులు.



హుజురాబాద్ మార్చ్ 2 (తెలంగాణ పత్రిక)ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ శ్రీ పాదరావు 88 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం మీడియాతో పెద్ది కుమార్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి ఉమ్మడి రాష్ట్రానికి సేవలందిన సమర్థమైన నాయకుడు శ్రీ పాదరావుని కొనియాడారు. సామాన్య కుటుంబలో జన్మించి, ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాన్ని సైతం వొదిలి ప్రజా సేవకు అంకితమైన గొప్ప నాయకుడు అని పెద్ది కుమార్ అన్నారు. సర్పంచ్ నుంచి ఉమ్మడి రాష్ట్రానికి స్పీకర్ గా పనిచేసిన ఆయన అనుభవం, నిబద్ధత, నాయకత్వ పటిమ, మాకు ఎంతో స్ఫూర్తి దాయకమని అన్నారు. శ్రీ పాదరావు స్పీకర్ గా ఆ పదివికి వన్నె తెచ్చారని ఎంతోమంది ప్రముఖులు, రాజకీయ విశ్లేసకులతో ప్రశంశలు పొందారని, విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారని తెలిపారు. శ్రీ పాదరావు జీవితాన్ని అధ్యయనం చేసి వారి ఆశయాలను కొనసాగించడానికి మనమంతా కృషి చేయాలని పెద్ది కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో గుడెపు సారంగపాణి, కనుమల సంపత్, కనుమల రామకృష్ణ, మీస రాజయ్య, పెద్ది శివ కుమార్, అస్గర్ పాషా, రెడ్డి సారంగం, తాడం దిలీప్, గొడిశాల పరమేష్, గోలి కిరణ్, గంగారాం మహేష్, బొమ్మ శ్రీనివాస్, గైకోటి రాజు, గుండారపు సాయి కుమార్, బోగం పృథ్వీరాజ్, గొడుగు మానస, విష్ణు, రాజు, తధితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అమెరికా సాయంపై దాగుడు మూతలు

అంతర్జాతీయ అభివృద్ధికి సహాయం అందించేందుకు సంబంధించిన తమ సంస్థ (యు.ఎస్.ఎయిడ్)ను మూసేయాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. దేశంలోని రెండు ప్రధాన పాలక పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌ల మధ్య ఇది ఒక ముష్టి యుద్ధానికి దారితీసింది. ఈ మూసివేత నిర్ణయంతో పాటు యు.ఎస్.ఎయిడ్ నిధుల గ్రహీతలుగా వున్న వారి జాబితా కూడా ప్రకటితమైంది. ఈ జాబితా ఆధారంగా భారతదేశంలో ఓటింగ్ శాతం పెంపుదల కోసం 2.1 కోట్ల డాలర్ల నిధులు అందినట్టు ట్రంప్ చెబుతున్నారు. ఆయన ఎవరో ఒకరిని ఎన్నికయ్యేలా చేసేందుకోసం ఈ నిధులు ఉద్దేశించాయంటూ ట్రంప్ ఈ వాదనను మరింత ముందుకు తీసుకువెళ్లారు. దీని కొనసాగింపుగా మరో ముఖాముఖిలో 'ఓటింగ్ శాతం పెంపుదల కోసం ఈ నిధి భారతదేశంలోని తన స్నేహితుడు మోడీకి చేరింద'ని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ప్రకటనలను తీవ్రంగా పరిశీలించవలసిన అవసరముంది. వీటిపై లోతుగా దర్యాప్తు చేయాలి. నిజమని తేలేట్టయితే గనక ఇది మన దేశ ప్రజాస్వామ్య ప్రక్రియలో విదేశీ శక్తుల ప్రత్యక్ష జోక్యం తప్ప మరొకటి కాబోదు. కనుక ఈ డబ్బు నిజంగా ఏ ప్రయోజనాల కోసం ఎవరికి చేరింది, తెలుసుకునే హక్కు మనకుంది. యు.ఎస్.ఎయిడ్ అనేది ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా అవసరమైన దేశాలకు, సమాజాలకు సహాయం అందజేసే అమాయకమైన సంస్థ ఏమీ కాదు. అమెరికా విదేశాంగ శాఖ వ్యవహారాల కొనసాగింపుగానే అది పనిచేస్తుంది. దాని దుందుడుకు విదేశాంగ విధాన ప్రయోజనాలను ముందుకు తీసుకుపోవడానికే పనిచేస్తుంది. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో నాటి సోవియట్ యూనియన్ ప్రభావాన్ని వెనక్కు కొట్టడానికే జాన్ ఎఫ్ కెనడీ యు.ఎస్.ఎయిడ్ నెలకొల్పారు. అప్పటి నుంచి ఆ యా దేశాలలో ప్రభుత్వాల మార్పు లోనూ అమెరికా కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడి సోషలిస్టు ఉద్యమాలను అణచివేయడంలోనూ అది ముఖ్య పాత్ర వహించింది. ఇటీవల అంటే 2023లో కూడా మెక్సికో మాజీ అధ్యక్షుడు ఆండ్రూ మాన్యుయేల్ లోపెజ్ ఒబ్రడార్ తన దేశ అంతర్గత వ్యవహారాలలో అమెరికా జోక్యాన్ని ఖండించారు. తన ప్రభుత్వానికి వ్యతిరేకమై గ్రూపులకు యు.ఎస్.ఎయిడ్ నిధులు నిలిపేయాలని డిమాండ్ చేశారు. 2014లో యు.ఎస్.ఎయిడ్ క్యూబన్ ట్విటర్ వేదికగా జున్‌జునే అన్న ప్లాట్‌ఫాంను ఏర్పాటు చేసి సోషలిస్టు క్యూబాలో అశాంతి, అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నించింది. అమెరికా ప్రయోజనలకు ముప్పుగా పరిగణించే ప్రభుత్వాలను మార్చివేయడానికి తామిచ్చే సహాయాన్ని సాధనంగా వాడటమనేది కొత్త లక్షణమేమీ కాదు. భారత దేశానికి ఈ విషయంలో మినహాయింపు కూడా లేదు. కేరళలో ఎన్నికైన తొలి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ సహాయాన్ని ఎలా వినియోగించిందో సాక్ష్యాధారాలతో సహా బయటపడింది. 1957–59 మధ్య అంటే కేరళలో ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్ నాయకత్వాన కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన సమయంలో భారతదేశంలో పనిచేసిన అమెరికా మాజీ రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ ఒక ఇంటర్వ్యూలో ఆ విషయాన్ని కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పారు. "మేము కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక సహాయం చేశామన్నది వాస్తవం' అని ఆయన చెప్పారు. ఆ ప్రభుత్వాన్ని తర్వాత రద్దు చేసిన సంగతి కూడా తెలిసిందే. బంకర్ వాస్తవాలు బయటపెట్టిన సంచలన ఈ ఇంటర్వ్యూ పాఠం రికార్డులు కొలంబియా విశ్వవిద్యాలయం మౌఖిక చరిత్ర విభాగం ఆర్కైవ్స్‌లో అందుబాటులో వున్నాయి. అదే విధంగా 1973–75 మధ్య భారత దేశంలో పనిచేసిన అమెరికా రాయబారి డేనియల్ పాట్రిక్ మొయిన్‌హాన్ ఇలాంటి మరో ఒప్పుకోలు ప్రకటన చేశారు. ప్రమాదకర శాంతి (డేంజరస్ పీస్) అనే తన పుస్తకంలో మొయిన్‌హాన్ కమ్యూనిస్టుల పట్టును ఎదుర్కోవడం కోసం కాంగ్రెస్ పార్టీకి అమెరికా రెండు సందర్భాల్లో ఒకసారి కేరళలో మరోసారి పశ్చిమ బెంగాల్‌లో నిధులు సమకూర్చిందని వెల్లడించారు. భారత దేశ అంతర్గత రాజకీయ వ్యవహారాల్లో అమెరికా చాలా చురుకైన పాత్ర పోషించిందనీ, గట్టిగా జోక్యం చేసుకుందనీ అమెరికా రాయబారులు స్వయంగా ఒప్పుకున్న ఈ రెండు సందర్భాలు సుస్పష్టం చేస్తున్నాయి. ప్రజాస్వామికంగా ఎన్నికైన కమ్యూనిస్టు ప్రభుత్వాలను కూలదోసేందుకు ఆ విధంగా అమెరికా జోక్యం చేసుకుందని అర్థమవుతుంది. కనుక కాంగ్రెస్, బిజెపి (లేదా దాని పూర్వ రూపమైన జనసంఘ్)లకు విదేశీ జోక్యాన్ని ఆహ్వానించే విషయంలో ఎలాంటి అభ్యంతరం లేదనే వాస్తవాన్ని బట్టి చూస్తే దేశ సార్వభౌమత్వం పట్ల ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల వారి నిబద్ధత ఏపాటిదో లేక నిబద్ధతా లేమి ఎంతటిదో కళ్లకు కడుతుంది. ఈ నేపథ్యంలో చూసినప్పుడు భారత దేశంలో ఓటింగు శాతం పెంపు కోసం 2.1 కోట్ల డాలర్ల చెల్లింపులు చేసినట్టు అమెరికా అధ్యక్షుడు వెల్లడించిన అంశం చాలా తీవ్రంగా తీసుకోవలసి వుంటుంది. దీన్ని విస్మరించడం లేదా తోసిపారేయడం కుదిరేది కాదు. అసలు అది దేనిగురించోనన్నట్లు మాట్లాడుతూ బిజెపి లేదా కాంగ్రెస్‌లు దాన్ని కప్పిపుచ్చడం జరగనివ్వకూడదు. ట్రంప్ ప్రభుత్వ వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయనీ ప్రభుత్వం దానిపై పరిశీలన జరుపుతున్నదనీ విదేశాంగ మంత్రి ప్రకటించారు. అంతకు మించి అసలు ఈ చెబుతున్న వాటిలో ఏమైనా నిజముందా లేదా అనేదానిపై మంత్రి పూర్తి మౌనమే వహించారు. కొన్ని మీడియా సంస్థలైతే ఈ నిధులు ఇండియా కోసం కాదనీ బంగ్లాదేశ్ కోసం ఉద్దేశించినవనీ వార్తలు ఇచ్చాయి. ట్రంప్ ఢాకాను ఢిల్లీ అని పొరబడి వుండొచ్చని చెప్పాయి. ఈ రకమైన వివరణ ఆశ్చర్యకరంగా వుండొచ్చు. ఏమైనా భారత దేశ వ్యవహారాల్లో యు.ఎస్.ఎయిడ్ జోక్యందారీ కార్యకలాపాలేమిటన్న దానిపై స్పష్టమైన పారదర్శకమైన వివరాలు సమకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపైనే వుంటుంది. ట్రంప్ చెప్పిన విషయాలపై ఆర్థిక శాఖ కూడా మౌన ముద్ర దాల్చింది. 2023–24లో ఏడు ప్రాజెక్టులకు గాను యు.ఎస్.ఎయిడ్ ద్వారా 75 కోట్ల డాలర్లు (సుమారు 6,501 కోట్ల రూపాయలు) చేరినట్టు ఆ శాఖ వార్షిక నివేదిక పేర్కొంది. నీటి సరఫరా, పారిశుధ్యం వంటి పథకాలు వీటిలో వున్నాయి. అయితే ఈ 2.1 కోట్ల డాలర్ల గురించి మాత్రం ఆ నివేదిక ప్రస్తావించలేదు. ప్రభుత్వ నివేదికలు చెప్పే ప్రకారం యు.ఎస్.ఎయిడ్ ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకూ భారత దేశంలోని వివిధ రంగాలలో 555 ప్రాజెక్టులకు లక్షన్నర కోట్ల రూపాయల నిధులు సమకూర్చింది. వరసుగా వచ్చిన అన్ని ప్రభుత్వాలు ఏ పార్టీకి చెందినవనే దాంతో నిమిత్తం లేకుండా యు.ఎస్.ఎయిడ్ నిధులను ఉపయోగించుకున్నాయి. ఇదిలా వుంటే బిజెపి ప్రభుత్వం విదేశీ నిధుల (నియంత్రణ) చట్టాన్ని ఆయుధంగా మార్చుకుని వివిధ పరిశోధనా సంస్థలకూ, స్వచ్ఛంద సంస్థలు (ఎన్‌జివో)లకూ నిధులు రాకుండా అడ్డుకున్నది. అదే సమయంలో ఆర్‌ఎస్‌ఎస్ దాని భావజాలంతో ముడిపడిన ఇతర సంస్థలు మాత్రం నిరాటంకంగా నిధులు తెచ్చుకోవడానికి అనుమతినిచ్చింది. ఈ పచ్చి ద్వంద్వ ప్రమాణాలు బిజెపి బూటకత్వాన్ని బట్టబయలు చేశాయి. మెజారిటీ మతతత్వ భావజాల ఎజెండాను ముందకు తీసుకుపోవడానికగాను విదేశీ నిధులు వినియోగించే విషయంలో దానికి పెద్ద పట్టింపు లేదని కూడా తేటతెల్లం చేస్తున్నాయి.

## ముస్లింల పవిత్ర దాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంజాన్ మాసం ప్రారంభం

### - నిరుపేద ముస్లింల జీవితాల్లో వెలుగు నింపడమే -జమాతే ఇస్లామి హింద్ సంస్థ లక్ష్యం-సంస్థ పట్టణ అధ్యక్షులు షేక్ మజీద్




హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి మార్చి 02 (తెలంగాణ పత్రిక): ధనవంతుల సంపదలో పేదలకు కూడా హక్కు ఉందని దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ చెప్పారని ఆయన చూపించిన మార్గంలోనే జమాతే ఇస్లామి హింద్ సంస్థ కార్యక్రమాలు నిర్వహిస్తుందని సంస్థ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు షేక్ మజీద్ అన్నారు. ముస్లింల పవిత్ర ఆరాధనలకు, దాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ఉపవాస దీక్షలకు ఉపక్రమించిన నిరుపేద ముస్లిం కుటుంబాలకు జమాతే ఇస్లామి హింద్ సంస్థ సహకారంతో పట్టణ అధ్యక్షులు షేక్ మజీద్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక టీజేఏ ప్రెస్ క్లబ్ నందు హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన షేక్ రజియా బేగం,షేక్ రేష్మ ఫర్వీన్, షేక్ అమీనా, షేక్ అబ్బాస్ బీ, షేక్ మస్తాన్ బీ తదితర నిరుపేద ముస్లిం కుటుంబాలకు పవిత్ర రంజాన్ మాస కానుకగా 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు మరియు కొంత నగదు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ పట్టణ అధ్యక్షులు షేక్ మజీద్ మాట్లాడుతూ నిరుపేద ముస్లింలకు నిత్యావసర సరుకులు అందించడం పేద మహిళలు, వితంతువులకు ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక స్వావలంబన కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపా లనేదే జమాతే ఇస్లామి హింద్ సంస్థ లక్ష్యమని వెల్లడించారు. హుజూర్ నగర్ పట్టణంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ జమాతే ఇస్లామి హింద్ సంస్థ ఎల్లప్పుడూ సహాయక సహకారాలు అందిస్తూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ నవాబ్ జాని, షేక్ సైదా, నందిగామ నాగేందర్ పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందించిన ధ్యాప నిఖిల్ రెడ్డి

### -డిఎన్ఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన ముస్లిం సోదరులు



ఊరుకొండ మార్చి 02 (తెలంగాణ పత్రిక):నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా (కానుకగా) వాటర్ ఫిల్టర్ ను మాధారం మాజీ సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి (డిఎన్ఆర్) అందజేయడం జరిగింది. డిఎన్ఆర్ ముస్లింలకు వాటర్ ఫిల్టర్ ను అందజేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఊరుకొండ ముస్లిం మత పెద్దలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలో ఉండి సాయంత్రం దీక్ష విరమణ (ఇఫ్తార్) సమయంలో మస్జీదులో చల్లటి నీరు తీసుకునేందుకు వాటర్ ఫిల్టర్ ను అందజేయడం సంతోషం కలిగిందని అన్నారు. డబ్బులు ఉన్న ప్రతి ఒక్కరూ సాయం చేసే దయా గుణం అందరికీ ఉండదని ఊరుకొండ మండల ప్రజలకు అవసరాల నిమిత్తం తన వంతు సహాయంగా ప్రజలకు అండగా ఉంటున్న డిఎన్ఆర్ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ముస్లిం సోదరులు కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షబ్బీర్ , అరిఫ్ , జబ్బార్ , రఫీఖ్ , ఫక్రుద్దీన్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు ఆదినారాయణ, మాజీ వార్డు సభ్యులు రవి వాల్మీకి, నాయకులు దయాకర్, పోలె భాస్కర్, దారా రాజు, కంఠం రాములు, కృష్ణయ్య, రమేష్, ఇతర ముఖ్య నాయకులు, తదితరులుహాౌఉన్నారు.

## - చర్ల మండల గోదావరి పరివాహక ప్రాంతంలో కరకట్ట కడతారా....? కట్టరా....?

### - ప్రజలకు ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలి- కరకట్ట కడితే కోరేగడ్డ భూములకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి,- కట్టకపోతే కోరేగడ్డభూములకు హక్కుపత్రాలు ఇవ్వాలి..-బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజక వర్గ అధ్యక్షులు కొండా చరణ్ డిమాండ్...



చర్ల మార్చి 02 (తెలంగాణ పత్రిక):చర్ల మండల కేంద్రంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య నాయకుల సమావేశం మండల అధ్యక్షులు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేపట్టిన సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం కారణంగా సాగు చేసుకునే వందలాది ఎకరాల భూములు సీతమ్మ సాగర్ ప్రాజెక్టులో మునిగిపోతున్నాయని గతంలోనే రైతులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, రాస్తారోకోలు, స్థానిక అధికారులకు వినతి పత్రాలు, ఇచ్చారని అన్నారు. ఒకప్పుడు కూలీలుగా దొరల దగ్గర కొనసాగిన వీరు నేడు రైతులుగా మారారంటే దానికి ప్రధాన కారణం కోరగడ్డ భూములేనని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నష్టాన్ని ప్రస్తుతం కొనసుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం చెయ్యొదని అన్నారు. ప్రస్తుతం అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగిస్తారా, లేక నిలుపుదల చేస్తారా, అనే అంశం పై ఈ ప్రాంత ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కరకట్ట పనులు కొనసాగని యెడల దశాబ్దాలు గా సాగులో ఉన్న కోరేగడ్డ భూములకు ఈ ప్రభుత్వం హక్కు పాత్రలు ఇవ్వాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి విషయం పై రైతులకు స్పష్టత లేక పలు అనుమానాలతో భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వ మాదిరి కరకట్ట పనులు కొనసాగిస్తే ప్రతి రైతుకు తన కోల్పోతున్న భూమి నష్టపరిహారాన్ని చెల్లించాలని, తద్వారా జీవన ఉపాధిని రైతులకు, కూలీలకు, కల్పించాలని ఆయన ప్రభుత్వాని కోరారు. కోరేగడ్డ భూమిపై ఆధార పడి జీవిస్తున్న ప్రజలకు అన్యాయం జరిగితే బీఎస్పీ పార్టీ చూస్తూ ఊరుకోబోధని బాదిత ప్రజానీకాన్ని మొత్తాన్ని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలకు పునుకుంటామని అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, చర్ల మండల పార్టీ ఇంచార్జ్ సామల ప్రవీణ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఏకుల వెంకటేశ్వర్లు, పున్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి





తెలంగాణ పత్రిక మార్చి 2 మెదక్ జిల్లా స్టాపర్ పీ.హెచ్.సీ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నందున, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు. చిన్న శంకరంపేట ఆర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయా విభాగాలను సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. పీ హెచ్ సిలోని ఇన్ పేషంట్ వార్డ్, ల్యాబ్, టీకాలు ఇచ్చే గది, ఔషధాలను నిలువ ఉంచిన డ్రగ్ స్టోర్ తదితర విభాగాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. . వైద్య సేవల కోసం పీ హెచ్ సి కి వచ్చిన రోగులను పలుకరించి, వారికి అందుతున్న వైద్య సేవల తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా శ్రీపాదరావు జయంతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:–02 నిజామాబాద్ జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిజామాబాద్ కలెక్టరేట్ లో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై శ్రీపాదరావు చిత్రపటానికి నివాళులర్పించారు కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ముత్తెన్న, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఆలూరు మండలంలో కత్తిపోట్ల కలకలం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:–02 ఆలూరు మండలం దేగాం గ్రామంలో కత్తిపోట్లు కలకలం సృష్టించాయి. దీంతో క్షతగాత్రులను ఆర్మూర్ పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని వివరాలను సేకరిస్తున్నారు. మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సుధాకర్ రెడ్డి అస్తమయం తీరని లోటు.. ఎమ్మెల్యే మురళీనాయక్



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి మార్చి 2: సీనియర్ కాంగ్రెస్ నాయకులు బీరవెల్లి సుధాకర్ రెడ్డి రస్తమయం చెందడం పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి విచారణ వ్యక్తం చేశారు. మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి శనివారం కన్నుమూశారు.తెలుసుకున్న వారు ఆదివారం ఆయన పార్థివ దేహం పై పూలమాలు ఉంచి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్య వచనాలు చెప్పారు. పార్టీ అండగా ఉంటుందన్నారు.సుధాకర్ రెడ్డి ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. అనంతరం లక్ష్మీపురం గ్రామానికి చెందిన దాసరి లక్ష్మీనర్సు ప్రార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట అశోక్ గౌడ్,కట్టయ్య, కొట్టం రాము ప్రభాకర్ గౌడ్ స్థానిక నాయకులు ఉన్నారు.

## నేడు దుబ్బ రాజన్న ఏకాదశ రుద్రాభిషేకము,హుండీ లెక్కింపు



సారంగాపూర్ ( తెలంగాణ దినపత్రిక) మార్చ్ 2 జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం వెంబట్ల గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి దేవస్థానము నందు తేదీ 3-3-2025 సోమవారము రోజున ఉదయము గం'10:30 నిమిషాలకు స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకము మరియు ఉదయం 11 గంటలకు స్వామివారి ఆలయ ఆవరణలో హుండీ లెక్కింపు కలదు. కావున భక్తులు, గ్రామ పెద్దలు, అధికారులు అందరూ స్వామివారిని దర్శించుకొని, హుండీ లెక్కింపుకు హాజరు కావలసిందిగా కోరడమైనది.

## మాజీ స్పీకర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



తెలంగాణ పత్రిక మార్చి 2 మెదక్ జిల్లా ప్రతినిధి దుద్ధిల్ల శ్రీపాద రావు, మాజీ స్పీకర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా కలెక్టర్ ప్రధాన సమావేశ మందిరంలో యువజన మరియు క్రీడల అధికారి వై.దామోదర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది.. అనంతరం కలెక్టర్ శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రజల కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల నాయకులు, క్రీడాకారులు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాల పంపిణీ వెంటనే చేపట్టాలి



గుండాల, తెలంగాణ పత్రిక: జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీ ప్రక్రియ వెంటనే చేపట్టాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి షానుర్ బాబా డిమాండ్ చేశారు. ఆదివారం గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టాలు మాత్రమే ఇచ్చిందని నేటికీ పంపిణీకి నోచుకోకపోవడం బాధాకరమని, ఇందిరమ్మ గృహ పథకం కింద జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు సూరారపు నరేష్, ప్రధాన కార్యదర్శి సుదగాని హరికృష్ణ, సభ్యులు పగడాల అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆవోప నూతన కార్యాలయం ప్రారంభం



హుజురాబాద్ మార్చి 02 (తెలంగాణ పత్రిక):స్థానిక కరీంనగర్ వైశ్య భవన్ లో జిల్లా ఆవోప కార్యాలయాన్ని వైశ్య భవన్ అధ్యక్షులు చిదుర సురేష్ ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జిల్లా ఆవోప అధ్యక్షులు కొమరవెల్లి వెంకటేశం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చిదుర సురేష్ పాల్గొన్నారు. వీరితో పాటు ఆవోప రాష్ట్ర సలహా దారుడు గంజి స్వరాజ్ బాబు, ఉపాధ్యక్షులు సామా నారాయణ, జిల్లా మహ సభ అధ్యక్షులు కన్న కృష్ణ , తోట లక్ష్మణ్ రావు లకు జిల్లా ఆవోప పక్షాన శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు అతిథితులు మాట్లాడుతు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబడే ఆర్యవైశ్యులను రాజకీయాలకు అతీతంగా గెలిపించు కోవలసిన బాధ్యత మన అందరి పై ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆవోప ప్రధాన కార్యదర్శి అయిత ఈశ్వర్ ప్రసాద్, ఉపాధ్యక్షులు దశరథము, కొత్త ప్రకాశ్, వి రవీందర్, కార్యవర్గ సభ్యుల తోపాటు జిల్లా ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ యువ చైతన్య సమితి నూతన కమిటీ ఎన్నిక

కామారెడ్డి, మార్చ్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లారామారెడ్డి మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో స్థానిక కురుమ సంఘ భవనం వద్ద కురుమ చైతన్య సమితి నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు మామిడి సంజీవ్ కురుమ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. గొల్లపల్లి గ్రామ అధ్యక్షులుగా కందూరి నరేష్ కురుమ, ఉపాధ్యక్షులు గా జీర్ల మహేష్ కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ కందూరి సుమన్ కురుమ, ప్రధాన కార్యదర్శి రెడ్డి మల్లేష్ కురుమ, కోశాధికారి – కందూరి మహేష్ కురుమ, ప్రచార కార్యదర్శి – జీర్ల నాగరాజు కురుమ, కార్యదర్శి – కందూరి సుధాకర్ కురుమ, సలహాదారులు – కందూరి లింగం కురుమ, కందూరి నరసింహులు కురుమ, కార్యవర్గ సభ్యులు – జేపీ మహేష్ కురుమ, జీర్ల పాల బీరయ్య కురుమ, రెడ్డి బీరయ్య కురుమలను ఎన్నుకున్నారు. కురుమ యువ చైతన్య సమితి వ్యవస్థాపక సభ్యులు చెలిమేటి గంగాధర్ కురుమజిల్లా నాయకులు ఎంకంపల్లి దేవయ్య కురుమ, మండల నాయకులు పర్స మహేష్ కురుమ మరియు గొల్లపల్లి కురుమ కుల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు

### జిల్లా కలెక్టర్ హనుమంత రావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 02ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశం మందిరం లో మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్,రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, తో కలసి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోస%శీ% నిరంతరం పోరాడుతూ శాసనసభ్యులు గా,శాసనసభ స్పీకర్ గా ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ముఖ్యంగా 1964 నుంచి 1999 వరకు ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి

# క్రికెట్ పోటీలు ప్రారంభం

### క్రీడలతో ఉన్నత స్థాయికి ఎదగాలి-చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు





తెలంగాణ పత్రిక, వేములపల్లి మార్చి 2:సమాజంలో గుర్తింపుతో పాటు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అన్నారు. వేములపల్లి మండలంలోని ఆమనగల్లు గ్రామంలో ఆదివారం శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాల సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను చైర్మన్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడా పోటీలు యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి దోహదపడతాయని తెలిపారు. బహుమతుల వివరాలు ప్రథమ బహుమతి : 20,116/–దాత:కీ"శే "ఎలికట్టి లింగారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు ఎలికటి భరత్. ద్వితీయ బహుమతి :15 116/–దాత:కీ"శే "సబ్బు పెదరాంరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు సబ్బులింగారెడ్డి. తృతీయ బహుమతి :12,116/–దాత: ముదిరెడ్డి జానకిరాంరెడ్డి. చతుర్థబహుమతి:10,116/– దాత: పత్తిపాటి సైదులు సత్తమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు – కోడలుపత్తిపాటి వినయ్–స్వరాజ్యలక్ష్మి (కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు). ఈ సందర్భంగా దాతలకు చైర్మన్ ధన్యవాదాలు తెలియజేశారు. నేటి యువత భావితరాలకు పునాది ఆట పోటీలలో ప్రతిభను కనబరుస్తూ గ్రామానికి రాష్ట్రస్థాయిలో పేరు తీసుకురావాలన్నారు. గెలుపు, ఓటమి రెండిటిని సమానంగా స్వీకరించినప్పుడే మనం గెలిచినట్లు అని



అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు పెరుమాళ్ళ జోజి,వాకిటి బిక్షం లొండ సతీష్,ముత్యాల యుగంధర్, మాజీ ఎంపిటిసి వల్లంపట్ల అబ్రహం,మేక మాణిక్యం,ఐఎన్టిసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్,వల్లంపట్ల ప్రవీణ్, మాజీ ఉపసర్పంచ్ కోల సైదులు,దేవాలయ కమిటీ (మాజీ)చైర్మన్ బచ్చు వెంకన్న, మెరుగు జానీ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోల మల్లయ్య, క్రికెట్ ద్వితీయ బహుమతి దాత:సబ్బు లింగారెడ్డి,వల్లంపట్ల కోటయ్య,చిన్న ప్రవీణ్, బంటు సైదులు, రమేష్,అజయ్, ఆచారి,గంగయ్య, పేరపాక సతీష్, విజయ్,అమృతయ్య, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గురు దత్తాత్రేయ పంచమ వార్షికోత్సవ ఆహ్వాన కరపత్రికను పులి మామిడి రాజుకు అందించిన ఆలయ కమిటీ సభ్యులు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట మార్చి 02):సదాశివపేట పట్టణంలోని శ్రీ స్థానిక మాణిక్ ప్రభు మందిరం ఆలయ పాంగణంలో నెలకొల్పిన శ్రీ దత్తాత్రేయ పంచమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తేది: 03–03–2025 సోమవారం రోజున శ్రీ సద్గురు బాలమార్తాండ మహారాజ్ చయనయాజి ఆధ్వర్యంలో స్వామివారికి ఉ. 6 గం.లకు అభిషేకము, ఉ. 8 గం.లకు కళాశాల ఊరేగింపు, ఉ. 10 గ.లకు గీతా పారాయణం, మధ్యాహ్నం ఒంటిగంటకు మహా ప్రసాదం వినియోగము శ్రీమతి & శ్రీ. బల్లెం భారతమ్మ – లక్ష్మయ్య కుటుంబ సభ్యులచే నిర్వహించబడును. రాత్రి 7. 00 గ.లకు దత్తాత్రేయుని పల్లకి సేవ సదాశివపేట పట్టణంలోని పురవీధుల గుండా నిర్వహించబడును. తదుపరి ఆలయ ప్రాంగణంలో తెల్లవారుజామున భజన కార్యక్రమము వెంకటాపురం భజన మండలిచే నిర్వహించబడును. కావున భక్తులందరూ పెద్ద ఎత్తున ఇట్టి కార్యక్రమంలో పాల్గొని శ్రీ సద్గురు దత్తాత్రేయుని కృపకు పాత్రులు కాగలరని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పిలుపునివ్వడం జరిగింది. అధ్యక్షులు



ఎ. చిదానందం, యస్. మనోహర్, బల్లెం లక్ష్మయ్య, కార్యదర్శి ఎం. విజయ్ కుమార్ యాదవ్, వాదోని రాజు, రాచన్న, అశోక్, గడ్డం ప్రభు, ఎస్. కిరణ్, బాబు, పండాల జగదీశ్వర్ పంతులు, మున్నేమ్మ, కె. రఘు, వరలక్ష్మి, యస్. ఉషా, అనురాధ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఐవిఎఫ్ తెలంగాణ రక్తదాన కార్యక్రమాలు అభినందనీయం ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు ఐవిఎఫ్ కే గర్వ కారణం

### ఐవిఎఫ్ ఢిల్లీ అధ్యక్షులు అశోక్ అగర్వాల్

కామారెడ్డి, మార్చి 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి )ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషనల్ (ఐవిఎఫ్), కామారెడ్డి రక్తదాతల సమూహము ఆధ్వర్యంలో సంవత్సరకాలంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 22 మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి 2306 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఈ ఘనతను సాధించిన మొట్టమొదటి సంస్థగా భారతదేశంలో నిలపడం అభినందనీయమని హైదరాబాదులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐవిఎఫ్ ఢిల్లీ అధ్యక్షులు అశోక్ అగర్వాల్ అన్నారు. ఈ విజయానికి కారకులైన తెలంగాణ ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా మరియు సేవాదళ్ చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ ఎర్రం చంద్రశేఖర్ లను అభినందించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ అగర్వాల్ మాట్లాడుతూ దేశంలోనే ఇప్పటివరకు ఏ సంస్థ సాధించినటువంటి రికార్డును తలసేమియా చిన్నారుల కోసం రక్తాన్ని అందజేయడం ద్వారా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ మరియు



కామారెడ్డి రక్తదాతల సమూహం జరిగిందని,చిన్నారుల ప్రాణాలను కాపాడు కోసం ఇప్పటివరకు 4500 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి తల సేమియా సికిల్ సెల్ సొసైటీ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలకు అందజేయడం సాధారణ విషయం కాదని సకాలంలో రక్తాన్ని అందజేస్తూ చిన్నారుల ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలకు సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వేసవిలో వినియోగదారులకు

# నాణ్యమైన విద్యుత్తును అందించాలి

### చీఫ్ ఇంజనీర్ ఏ కామేష్



హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి, మార్చి 02, (తెలంగాణ పత్రిక) రానున్న వేసవిలో నాణ్యమైన విద్యుత్ అందించాలని ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగే విధంగా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా ప్రత్యేక అధికారి చీఫ్ ఇంజనీర్ ఏ కామేష్ హుజూర్ నగర్ డివిజన్ విద్యుత్ శాఖ సిబ్బందిని ఆదేశించడం జరిగింది. మండల పరిధిలోని అనుముల గూడెం సబ్ స్టేషన్ మరియు మద్దుమ్ నగర్ లోని సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ సందర్శించి అక్కడి వినియోగదారులతో సంభాషించడం జరిగింది. ముఖ్యంగా వారి ఆదేశానుసారం హుజూర్నగర్ డివిజన్లోని ప్రతి సిబ్బంది వారి సంబంధిత గ్రామాలలో ఉన్న వినియోగదారులతో ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేయించి 24 గంటలలో ఎప్పుడైనా ఎలాంటి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగిన వాట్సప్ గ్రూప్ ద్వారాతెలియచేసినట్లయితే సత్వరమేపరిష్కరించడానికి ఆస్కారం ఉంటుందని ఆదేశించడం జరిగినది. మఠంపల్లి మండలంలోని బక్కమంతులు గూడెం గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్నటువంటి సబ్ స్టేషన్ లో కొత్త బ్రేకర్ తో కస్తూర్బా స్కూల్ ఫీడర్ ని చార్జ్ చేసి రఘునాథపాలెం పీడర్ మీద ఉన్నటువంటి అధిక లోడు డైవర్ట్ చేయడం జరిగింది. దాని వల్ల బక్క మంతులగూడెం మరియు పరిసర గ్రామాల ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని అన్నారు. డి ఈ ఎన్ వెంకట కిష్టయ్య, ఏ డి ఈ సక్రు నాయక్,ఏ డి ఈ నాగిరెడ్డి, ఏఈ రాంప్రసాద్ ప్రసాద్,ఏ ఈ హరీష్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ వల్లభా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



కోరుట్ల తెలంగాణ పత్రిక, మార్చి 2 :కోరుట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో ఆదివారం శ్రీ వల్లభా చారిటబుల్ ట్రస్ట్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఆయుర్వేద శిబిరంలో ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ బదాం రాజేందర్, డాక్టర్ ఎం.ఎ రఫీ, కైరోప్రాక్టర్ గంప నరేష్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు , సీనియర్ అడ్వకేట్ చెరుకుపల్లి రాజేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు బోగ రవికుమార్, జిల్లా అధ్యక్షులు ముక్క దాము, జిల్లా ఉపాధ్యక్షులు సంపెట మల్లయ్య, జిల్లా కార్యదర్శి తుమ్మనపల్లి మహేష్, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ అడువాల ప్రభాకర్ , కోరుట్ల టౌన్ ఇంచార్జీ ఆడువాల స్వరూప, కటికె రాజ్ కిషన్,అడ్లగట్ల వెంకటేశం,చిద్రాల రాములు, సిహెచ్ నాగేందర్, రాజవరపు కృష్ణ , కటికె మోహన్ , అల్లె రవి , నల్ల శంకర్ , తోట రాజు , గొనె శ్రీహరి , కైరంకొండ రాజగంగాధర్ , గొనె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలమర్రి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని జగదీష్ రెడ్డికి ఆహ్వానం



సూర్యాపేట రూరల్ మార్చి 02(తెలంగాణ పత్రిక ): మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో ఈనెల 10 నుండి 15 వరకు జరిగే శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కమిటీ చైర్మన్ గూకంటి రాజబాబు రెడ్డి మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి కి ఆహ్వానం అందించారు. 13వ తారీఖు జరిగే స్వామివార్ల కళ్యాణ మహోత్సవానికి జగదీశ్ రెడ్డి – సునీత దంపతులు హాజరు కావాలని కోరారు. ఆయన వెంట రాపర్తి మహేష్ కుమార్, డైరెక్టర్లు మంగపండ్ల మల్లికార్జున్, చెరుకుపల్లి బంగారి పెద మల్లయ్య తదితరులు ఉన్నారు.

## తడగొండ అన్నపూర్ణ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షునిగా రేండ్ల గంగరాజు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,02)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో అన్నపూర్ణ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షునిగా రేండ్ల గంగరాజు, శనివారం ఎన్నికయ్యారు. నాపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు యూనియన్ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. ఉపాధ్యక్షుడిగా చేపూరి లచ్చయ్య, విలాసాగర్ వెంకటేష్, గోగురి తిరుపతిరెడ్డి, క్యాషియర్ చేపూరి మహేష్, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజు, సంయుక్త కార్యదర్శి గోదల మనోహర్, లను ఎన్నుకున్నారు.

## రత్నంపేట గ్రామంలో మడేల్లేశ్వర స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,మార్చి, 02)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామంలో మండల అధ్యక్షుడు ర్యాగల్ల అంజయ్య, ఆధ్వర్యంలో ఈ రోజు మడెల్లేశ్వర స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్, ఈ కార్యక్రమానికి వచ్చేసి విజయవంతం చేసినందుకు వాళ్లకు ధన్యవాదాలు తెలిపిన రజక సంఘం పెద్దలు ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కామారెడ్డిలో క్రికెట్ అకాడమీ ప్రారంభించిన ఎమ్మెల్యే



కామారెడ్డి, మార్చ్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి పట్టణం గ్రీన్ సిటి లో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ విపుల్ జైన్ నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రకాష్ చంద్ క్రికెట్ అకాడమి(%ూజజూ%)ని ఆదివారం కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల్లో సమయం ఎంతో విలువైనది



**విద్యా నిపుణులు,పాఠ్యపుస్తక రచయిత, సెర్ఫ్ సి.సి,కౌన్సిలింగ్ సైకాలజిస్ట్,మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు...బొజ్జ సురేశ్**

నర్సంపేట మార్చి 02 (తెలంగాణ పత్రిక): త్వరలో బోర్డు పరీక్షలు మొదలు కాబోతున్నాయి. రెండు రాష్ట్రాల్లో కలిపి ఈ సంవత్సరం సుమారు 10 లక్షల మంది పదో తరగతి, 12 లక్షల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. సమగ్రమైన ప్రణాళిక, సమయ నిర్వహణతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని విద్యా నిపుణులు,పాఠ్యపుస్తక రచయిత, సెర్ఫ్ సి.సి, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్,మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు...బొజ్జ సురేశ్ చెబుతున్నారు. బోర్డు పరీక్షల మార్కులు ఉన్నత విద్యా అవకాశాలను నిర్ణయిస్తాయి. ప్రిపరేషన్ బాగుంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. పరీక్షా హాల్లో సమయం సరిపోతుంది. అలాగే సరైన స్టడీ ప్లాన్, రివిజన్, మాక్ టెస్టులు రాయడం వల్ల బాగా గుర్తుంటాయి. టాపర్ల టిప్స్ అనుసరించడం, తప్పులు తగ్గించడం ఉత్తమ ఫలితాలకు దోహదం చేస్తాయి. పరీక్షలకు ఉన్న ఈ కొద్ది రోజుల్లో స్మార్ట్ వర్క్ ముఖ్యం అంటున్నారు.

ప్లానింగ్ ముఖ్యం

1. తప్పక చదవాల్సిన చాప్టర్లను గుర్తించండి. బోర్డు పరీక్షలలో ఎక్కువ స్కోరింగ్ టాపిక్స్ తెలుసు కోండి.
2. రోజువారీ టైమ్ టేబుల్ తయారు చేసుకోండి. ప్రతి రోజు చదవడానికి ఖచ్చితమైన సమయాన్ని కేటా యించండి.
3. చిన్న చిన్న లక్ష్యాలను నిర్ధారించుకోండి. కష్టమైన సబ్జెక్టులో ఒక్కో రోజు ఒక హార్డ్ ఛాప్టర్, ఈజీ చాప్టర్ లేదా ముఖ్యమైన టాపిక్స్ పూర్తిచేయండి.
4. సమయం వృధా చేయొద్దు. మొబైల్, టీవీ వంటి దృష్టి మళ్లించే విషయాలను తగ్గించాలి.
5. కనీసం 6-8 గంటలు నిద్ర ముఖ్యం.

మంచి మార్కుల చిట్కాలు

6. సొంత నోట్స్ ప్రిపేర్ చేసుకోండి. ముఖ్యమైన పాయింట్లు, ఫార్ములాలు, డయాగ్రామ్స్ ఒక దగ్గర రాసుకోండి.
7. రివిజన్ చేయండి. ఒకే విషయాన్ని పదే పదే చది వితే మరచిపోయే ప్రసక్త లేదు.
8. పాత ప్రశ్నపత్రాలను ప్రాక్టీస్ చేయండి. గత 5-10 ఏళ్ల ప్రశ్నపత్రాలను రాసి ప్రాక్టీస్ చేయండి. అకడ మిక్ పరీక్షల్లో ఇవే దాదాపుగా రిపీట్ అవుతుం టాయి.
9. పరీక్షల్లో టైమ్ మేనేజ్మెంట్ ముఖ్యం. మాక్ టెస్ట్ రాయడం ద్వారా లోటుపాట్లను అధిగమించవచ్చు.

సబ్జెక్టుకు ఒక వ్యూహం

10. మేథ్స్ రోజూ ప్రాక్టీస్ చేయాలి. రోజుకు కనీసం 10-15 ముఖ్యమైన లెక్కలు సాల్వ్ చేయండి.
11. సైన్స్ విషయంలో ఫార్ములాలు, డయాగ్రామ్స్,ఈక్వేషన్స్, రియాక్షన్స్ ఒక దగ్గర రాసుకుని ప్రాక్టీసు చేయండి.
12. సోషల్ స్టడీస్లో డేట్స్, ఈవెంట్స్ ముఖ్యం. కథల మాదిరిగా చదివి అర్థం చేసుకోవడం ఉత్తమం.
13. ఇంగ్లిష్, తెలుగు సబ్జెక్టుల్లో వ్యాకరణం ప్రాక్టీస్ చేయండి. ముఖ్యమైన వ్యాకరణ నియమాలను రాసి చదవండి.
14. స్మార్ట్ స్టడీ మెథడ్స్ ఉపయోగించండి.పరీక్ష రోజు....
15. తక్కువ ఒత్తిడితో చదవండి. కొండను ఎత్తు కుంటున్నట్లుగా కాకుండా ఆసక్తిగా చద వండి.
16. ఒత్తిడిని తగ్గించుకోవడానికి రోజుకు 10 నిమిషాలు ధ్యానం,యోగా, ప్రార్థన, వంటివి చేయండి.
17. ఆకుకూరలు,పండ్లు, డ్రైఫ్రూట్స్ వంటి పోషకాహారాన్ని పెంచండి. ఆరోగ్యకరమైన ఆహారంతీసుకోవడం ద్వారా మెదడు చురుకుగా ఉంటుంది.
18. పరీక్ష ముందు రోజు కొత్త విషయాలు చదవొద్దు. రివిజన్ మాత్రమే చేయాలి.
19. పరీక్ష రోజు ప్రశాంతంగా ఉండండి. సమయం కంటే ముందే పరీక్షహాల్ కు చేరుకోండి. ఇతరులు ఎలా చదివారు, ఎంత చదివారు అనే విషయాలపై చర్చ వద్దు. ప్రశాంతంగా ప్రశ్నపత్రం చదివి సమాధానాలు రాయండి.

సమాధానాలు రాసేప్పుడు...

1. ప్రశ్నను పూర్తిగా చదవండి. తొందరలో తప్పుగా అర్థం చేసుకోవద్దు. ముఖ్యంగా 'ఎక్స్ ప్లేయిన్, కంపేర్, డిస్క్రైబ్' వంటి పదాలు గమనించండి.
2. టైమ్ ప్లానింగ్ ముందే చేసు కోండి. చిన్న ప్రశ్నలకు తక్కువ సమయం, దీర్ఘ సమాధానాలకు ఎక్కువ సమయం పక్కాగా పాటించండి. బాగా వచ్చు కదా అని చిన్న ప్రశ్నకు ఎక్కువ సమయం తీసుకుని చివర్లో ఇబ్బంది పడొద్దు.
3. స్పష్టమైన, క్రమబద్ధమైన రాత ముఖ్యం. సమాధానాన్ని పాయింట్స్ గా రాయండి. ఎక్కువ పేరాలు అన్నట్లు కాకుండా లాజికల్ ఫ్లోలో ఉండేలా చూసుకోండి.
4. ముఖ్యమైన పాయింట్లకు అండర్ లైన్ చేయండి. ఆయా పదాలను హైలైట్ చేయడం వల్ల పరిశీలకుడు సమాధానం స్పష్టంగా చూడగలుగుతాడు.
5. తగిన డయాగ్రామ్స్, చార్ట్ లు వాడండి. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, జాగ్రఫీ వంటి సబ్జెక్టులకు సరైన పటాలు, డయాగ్రామ్స్ గీయండి.
6. తప్పులు తగ్గించేందుకు స్పష్టమైన భాష వాడండి. అపరిపక్వమైన పదజాలం, క్లిష్టమైన వ్యాకరణాన్ని ఉపయోగించవద్దు. 7. లెక్కలు, సైన్స్ లో స్టెప్ బై స్టెప్ ఆన్సర్ రాయండి. నేరుగా సమాధానం రాయకుండా, ప్రతి స్టెప్ చూపించి రాయడం వల్ల పూర్తి మార్కులు వస్తాయి. 8. మినిమమ్, మాగ్జిమమ్ లిమిట్స్ లో రాయండి. రెండు మార్కుల ప్రశ్నకు 10 లైన్లు రాయడం, 5 మార్కుల ప్రశ్నకు 3 లైన్లు రాయడం తప్పు. సరిపడే సమాచారం అందించండి. 9. చివర్లో సమాధానాలు చెక్ చేసుకోండి. తప్పులు సవ రించుకునేందుకు చివరి 5-10 నిమిషాలు కేటాయించండి. 10. పేపర్ ను క్లీన్ గా ఉంచండి. అర్థం కాని రాత, ఎక్కువ సార్లు కొట్టివేతలు, స్క్రిబ్లింగ్ ఉండకుండా చూసుకోవాలి.

## విదేశాల్లో రెవెన్యూ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి మార్చి 02 ( తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ అన్ని గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల అమెరికా పర్యటనలో భాగంగా కాలిఫోర్నియాలో ఉన్నారు. ఈ సందర్భంగా, పాలకుర్తి శాసనసభ్యులు శ్రీమతి యశస్విని రెడ్డి ఆహ్వానం మేరకు, మంత్రి వారి నివాసానికి విచ్చేశారు. అక్కడ, ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని రాజరామ్మోహన్ రెడ్డి దంపతులు మంత్రికి ఆతిథ్యం ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసేవా, ఆరోగ్య రంగంలో ఉన్న అవకాశాలు వంటి అంశాలపై చర్చించారు. ఇలాంటి సమావేశాలు రాష్ట్రం ప్రవాస భారతీయుల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని భావిస్తున్నారు.




## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి...

పాలకుర్తి మార్చి 02 (తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండలంలోని గుడికుంట తండాకు చెందిన తాజా మాజీ సర్పంచ్ బానోత్ క్రాంతి మామ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ యాకుబ్ నాయక్ తండ్రి బానోత్ బాలు నాయక్ స్వర్గస్తులైన విషయం, తెలుసుకొని,వచ్చి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు .వారి వెంట ధరావత్ అభిమాని గాంధీ నాయక్ టీఎస్ జిసిసి మాజీ చైర్మన్ పసునూరి నవీన్ , బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, మాచర్ల ఎల్లయ్య,బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల వేణు ఎఫ్ఎస్సిఎస్ వైస్ చైర్మన్ పాలకుర్తి ప్రభాకర్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# పేట ప్రధాన రహదారిలో డ్రిల్లింగ్ పనులు!

## ఆర్ అండ్ బి శాఖ నిబంధనలను బెకాతర్ చేస్తున్న వైనం ?

**- ఒకరికి ఒక న్యాయం వేరొకరికి మరొక న్యాయమా !- రోడ్డు విస్తరణ పనుల్లో పేదోడు గుడిసెలు పీకిన ఘనత ఆర్ అండ్ బి దే !- వ్యాపారస్తులు రోడ్లపై డ్రిల్లింగ్ తో బోర్లు వేస్తున్న చోద్యం చూస్తున్న వైనం- నిద్ర వ్యవస్థలో ఆర్ అండ్ బి అధికార యంత్రాంగం- ఇది ఎక్కడ న్యాయమేము చెప్పాలంటున్న సామాన్య ప్రజలు**




అశ్వరావుపేట మార్చి 2.(తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని రింగ్ రోడ్డు అభివృద్ధి పనుల లో భాగంగా డ్రైనేజీ నిర్మాణాలు మరియు సెంట్రల్ లైటింగ్ పనులు కొనసాగించిన సంగతి అందరికీ తెలిసిందే. కోట్ల రూపాయలను వినియోగించి రోడ్డు అభివృద్ధిలో భాగంగా ప్రధాన రహదారి వెడల్పును పెంచేందుకు ప్రతి పధనలతో పాటు డ్రైనేజీ నిర్మాణాన్ని కూడా పూర్తి చేయాలని సంకల్పంతో కోట్ల రూపాయలు వినియోగించడం జరిగింది. ఇటువంటి ప్రదేశాలలో ఎవరైనా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన చట్ట ప్రకారం నేరం అని ప్రధాన రహదారి ఇరువైపులా చిరు వ్యాపారస్తులందరినీ తమ ప్రదేశాలను ఖాళీ చేయించే విధంగా ఆర్ అండ్ బి శాఖ పోలీస్ శాఖ సహాయంతో కటికి నిరుపేద చిరు వ్యాపారస్తులు వారు ఏర్పాట్లు చేసుకున్న గుడిసెలను సైతం ఖాళీ చేయించిన ఘటన అందరికీ తెలిసిందే. అశ్వరావుపేట పట్టణంలోని రింగ్ రోడ్డు నుండి భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారి సుమారు కిలోమీటర్ దూరం అలాగే రింగ్ రోడ్డు నుండి జంగారెడ్డిగూడెం వెళ్లే ప్రధాన రహదారి సుమారు కిలోమీటర్ల దూరం రింగ్ రోడ్డు నుండి ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారి సుమారు కిలోమీటర్ మేరకు ఇరువైపులా ఆర్ అండ్ బి శాఖ నిర్మించిన డ్రైనేజీ పనులపై ఎలాంటి వ్యాపారాలు కానీ నిర్మాణాలు కానీ చేపట్ట రాదని ఎటువంటి నిర్మాణాలను జరిగిన వ్యాపారాల సముదాయాలు జరిగిన ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినప్పటికీ అటువంటి నిబంధనలను కొందరు వ్యాపారస్తులు బేకాతర్ చేసి తాగునీటి కోసం డ్రిల్లింగ్ బోరు ను ఏర్పాట్లు చేయటం పట్టణం లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. పట్టణంలోని భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఏకంగా ఒక వ్యాపారస్తుడు తాగునీటి కోసం నడిరోడ్డుపై డ్రిల్లింగ్ మిషన్ తో బోర్ వెల్ వేయటం దీని వెనక రాజకీయ నాయకులు ఉండటం పేదవాళ్లకు ఒక న్యాయం బడాబాబులకు మరో న్యాయంగా ఉందంటూ అశ్వరావుపేట పట్టణంలో చిరు వ్యాపారస్తులందరూ అధికారులు తీరును పై మండిపడుతున్నారు నిజానికి రోడ్డు విస్తరణలో భాగంగా ఎలాంటి పనులు చేపట్టరాదని తెలిసినప్పటికీ అశ్వరావుపేట పట్టణానికి చెందిన కొందరు వ్యాపారస్తులు తమ అవసరాలు కోసం బోరు బావులు నిర్మించడం ఎలా సాధ్యమనని అశ్వరావుపేటలో రాజకీయం ఉంటే ఏదైనా సాధ్యమేనని ఇటువంటి రాజకీయవాదులకు సామాన్య ప్రజలు ఎదురు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో మౌనంగా ఉంటున్నామని సాక్షాత్తు కొందరు నిరుపేద కుటుంబాలే మీడియా ముఖంగా తెలపడం జరిగింది.

**- గాడ నిద్ర వ్యవస్థలో ఆర్ అండ్ బి శాఖ**

ప్రధాన రహదారిపై డ్రిల్లింగ్ మిషన్ తో బోర్ వెల్ నిర్మించటం అందరికీ కనిపించినప్పటికీ అధికార యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదో



**ఇట్టి విషయంపై ఆర్ అండ్ బి శాఖ డి ఈ శ్రీనివాసరావుని చరవాణి ద్వారా వివరణ కోరగా స్పందన కరువైంది**

తెలియని ప్రశ్నని నిజానికి ఎవరైనా ప్రభుత్వ స్థలంలో చిన్నపాటి పనులు జరిపితే తక్షణమే అధికారి యంత్రాంగం స్పందించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది కానీ పట్టణానికి చెందిన కొందరు బడా బాబులు ప్రధాన రహదారి మధ్యలో బోర్ వెల్ వేయటం అందరికీ కనిపించినప్పటికీ అధికార యంత్రాంగానికి సమాచారం ఇచ్చిన ఎందుకు స్పందించడం




లేదు వారి పనులు అడ్డగిస్తే ఉద్యోగాలు పీకిస్తారని భయంతో బోర్ వెల్ పై చర్యలు తీసుకోవడం లేదని సామాన్య ప్రజలు పైన వీరు ప్రతాపం తప్ప బడా బాబులపై ఉండదని పట్టణం ప్రజలు విమర్శలను చేస్తున్నారు.

**రోడ్డుపై బోర్ వెల్ డ్రిల్లింగ్ అనుమతులు ఆర్ అండ్ బి శాఖ ఇచ్చినట్లు**

పట్టణంలోని ప్రధాన రహదారిపై బడాబాబులు కొన్ని నిర్మాణాలు కానీ వ్యాపారాలు కానీ బోర్ వెల్ వంటి సముదాయాలను ఏర్పాటు చేసుకున్నటకు ప్రత్యేకంగా ఆర్అండ్ బి శాఖ అధికారులే అనుమతులు ఇస్తున్నారని దీనివల్ల బడా బాబులు ఏదైనా సాధ్యమేనని నడిరోడ్డుపై బోర్ వెల్ నిర్మించడం జరుగుతుందని అంతేకాకుండా జంగారెడ్డిగూడెం రూట్ లోని లక్ష్మీ ఐరన్ షోరూం యాజమాన్యం నీకు కూడా వ్యాపారం సముదాయానికి జరిపించేందుకు ఆర్ అండ్ బి శాఖ ప్రత్యేక అనుమతులను మంజూరు చేసిందని పట్టణంలో జోరుగా ప్రచారాలు కొనసాగుతున్నాయి ప్రభుత్వాన్ని తో సంబంధం లేకుండానే స్థానిక అధికార యంత్రాంగం అనుమతులు ఇవ్వటం గల కారణం భారీ స్థాయిలో ముడుపులు చెల్లించటమేనని ఇటువంటి బోర్ వెల్ వేయుటకు మరియు వ్యాపారం సముదాయం చేసుకొనుటకు లక్షల రూపాయలు చేతులు మారినట్లు భారీ స్థాయిలో గుసగుసలు వినిపిస్తున్నాయి ఇటువంటి అనుమతులు కటిక నిరుపేదలు కూడా అమలు చేస్తే రోడ్డును పడ్డ చిరు వ్యాపారస్తులు మరల వారి వ్యాపార సముదాయాలను కొనసాగించుకుంటారని పట్టణం వాసులు కోరుకుంటున్నారు.

## ఎండిన పంట పొలాలను పరిశీలించిన సిపిఎం బృందం

### -ఎన్యుమారేషన్ చేయించి ఎకరానికి 50వేల నష్టపరిహారం అందించాలి-సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

పాలకుర్తి మార్చి 02 (తెలంగాణ పత్రిక):ఎండిన పంట పొలాలను సర్వే చేయించి ఎంత మంది రైతులు నష్టపోయారని గుర్తించి ఎకరానికి 50వేల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారులి.ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో శేవ్వ సోమయ్య ఎండిన పంట పొలాలను సిపిఎం బృందం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సోమయ్య ఎకరం పొలం పండించడానికి సుమారు ఆరు బోర్లు వేసి నాలుగు లక్షల రూపాయలు అప్పు చేశానని చెప్పారని. రైతు పంట పండించడానికి ఎంతో తపన పడుతున్నారని ఈ విషయాన్ని బట్టి అర్థం అవుతుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు.దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బాగా సేవ చేస్తున్నామని కల్లబొల్లి మాటలతో కాలం వెలదీస్తుందన్నారు. పాలకుర్తి లో ఉన్న రిజర్వాయర్ గత ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు ప్రారంభించిన నేడున్న ప్రభుత్వం పూర్తి చేయకపోవడంతో చెరువులు కుంటలు నింపకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వాలు రైతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపెడుతుందని. రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. చెరువులు కుంటలు నింపుతూ రైతుల పంటలు ఎండిపోయేవి కాదన్నారు. రైతులు కోట్లాది రూపాయలు అప్పులు తెచ్చి అధిక వడ్డీలు కడుతున్నారని. జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా 40 శాతం పంట పొలాలు ఎండిపోయిన పరిస్థితి ఏర్పడిందని. మార్చి 15 నాటికి భూగర్భ జలాలు మరింత



అడుగంటి పోయే ప్రమాదం ఉందని. దేవాదుల సామర్థ్యం పూర్తిస్థాయిలో వినియోగించుకోకపోవడం వల్ల రైతులకు శాపంగా మారింది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దేవాదుల నీరు అందించి రైతుల పంట పొలాలు ఎండిపోకుండా చూడాలని లేనియెడల రైతులను ఏకం చేసి సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్,కనుకా చారి తదితరులు పాల్గొన్నారు.

## లంబాడిపల్లె గ్రామ కళాకారుల కమిటీ ఎన్నిక

చిగురుమామిడి,మార్చి02 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రంగస్థల సంస్కృతిక కళాకారుల అసోసియేషన్ చిగురుమామిడి మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆదేశాల మేరకు చందబోయిన పరశురాములు జిల్లా సహాయక కార్యదర్శి ఆధ్వర్యంలో లంబడిపల్లె గ్రామ కళాకారుల కమిటీ వేయడం జరిగింది.ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా జిల్లెల్ల పోచయ్య,అధ్యక్షులుగా మందకిష్టయ్య ,ఉప అధ్యక్షులుగా బొట్ల కొమురయ్య,మందమల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా బొట్ల సాగర్,సహాయ కార్యదర్శిలుగా గొట్ల చిన్న రమేషు,జిల్లెల్ల సంపత్, కోశాధికారిగా మంద సందీప్ కార్యవర్గ సభ్యులుగా జిల్లెల్ల విట్టలయ్య,జిల్లెల్ల సత్తయ్య,జిల్లెల్ల రాజు,మంద లక్ష్మణ్,బొట్ల చిన్న నరసయ్య, బుట్ల సంపత్,మంద కుమారస్వామి,బొట్ల కిరణ్, బొట్ల శివ,బొట్ల మొండయ్య, సభ్యులు వడ్ల రమేష్,మంద బాబు,మంద అరవిందు,బోట్ల శ్రీకాంత్,బోట్ల మొగిలయ్య,మంద మొగిలయ్య ,బొట్ల స్వామి,బొట్ల రాజేషు,మందశేఖర్లతో పాటు మండల సహాయ కార్యదర్శి మల్లం బాలయ్య, చందబోయిన మల్లయ్య, నిలిగొండ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## కథలాపూర్ మండల కేంద్రంలో

# ఉచితంగా వైద్య శిబిరం





కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 2 జగిత్యాల జిల్లా కథలా పూర్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఎన్.రావు ఫౌండేషన్ మరియు కథలాపూర్ మండల మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్యఆధ్వర్యంలో కథలా పూర్ మండల కేంద్రంలో లిఅపోలో రిచ్ హాస్పిటల్ కరీంనగర్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి,డాక్టర్ బి.ఎన్ రావు కథలా పూర్ మండల మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్యలోక బాపు రెడ్డి మాట్లాడుతు అపోలో రిచ్ హాస్పిటల్ కరీంనగర్ గారి డాక్టర్ బి.ఎన్.రావు ఫౌండేషన్ మరియు నాగం భూమయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రజలకు షుగర్ బీపీ ఈసీజీ 2%ఎ% ఈకో మరియు డాక్టర్ల సలహా మేరకు ఉచిత మందులు పంపిణీ ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా గుండె వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణ చైతన్య యాం మరియు డాక్టర్ ఎం హరి కృష్ణ నరాల వైద్య నిపుణులు మరియు సురేష్ గౌడ్ మూత్రపిండ సంబంధ వ్యాధులకు సంబంధించి, వివిధ రకాల వైద్యం కి సంబంధించి 300 మందికి పైగా పరీక్షలు చేసి దానికి అనుకూలంగా మందులు ఉచితంగా పంపిణీ చేయుచున్నారు ఇలాంటి మంచి అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్స్ వర్ధినేని నాగేశ్వర్ రావు,గుండారపు సౌజన్య గంగాధర్,మాజీ వైస్ ఎంపీపీ నాంపల్లి లింబాద్రి,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎం.డీ. రఫీ,బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షులు కల్లెడ శంకర్,బొంగు నారాయణ గౌడ్,రిక్కల సంజీవ్ రెడ్డి,వంగరి రాజ్ కుమార్, కల్వ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## హైదారాబాద్ లో నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ సందర్శించిన జగిత్యాల శ్రీనిధి స్కూల్ విద్యార్థులు

### భారతదేశాన్ని శక్తివంతమైన విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దేది సైన్స్‌పాఠశాల కరస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్







రాయికల్ మార్చి 02 తెలంగాణ పత్రికభారతదేశాన్ని శక్తివంతమైన విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దేది సైన్స్ అని జగిత్యాల శ్రీనిధి పాఠశాల కరస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్ అన్నారు.జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదారాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతున్న నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ డీఆర్డీవో, డిఫెన్స్, ఏరోస్పేస్ ఉత్పత్తులకు చెందిన సుమారు 200 స్టాల్స్ ప్రదర్శన. స్టాల్స్ ను సందర్శించిన జగిత్యాల శ్రీనిధి ఒలంపియాడ్ హై స్కూల్ కి చెందిన విద్యార్థిని విద్యార్థులు. భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ 1928 లో చేసిన రామన్ ఎఫెక్ట్ అనే కీలక శాస్త్రీయ కనుగొన్నందుకు గౌరవార్థంగా సైన్స్ డే నిర్వహిస్తారని. సివి రామన్ చేసిన పరిశోధన వల్ల1930 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారని,ఇది భారతీయ శాస్త్రానికి ఓ గొప్ప గౌరవమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఒలంపియాడ్ స్కూల్ కరెస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్ , ప్రిన్సిపాల్ మేఘమాల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిణయం పవిత్ర బంధం..ఎమ్మెల్యే

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 2: జీవితంలో పరిణయం అనేది భార్యాభర్తల పవిత్రమైన బంధమంటూ ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ పధూవరులు మనోజ్ కుమార్ ప్రియాంకలను ఆశీర్వదించారు. మండ మండలంలోని శ్రీరామగిరికి చెందిన డొనికెన మల్లయ్య ఉప్పలమ్మ దంపతుల కుమారుని కళ్యాణం ఆదివారం స్థానిక అమూల్య గార్డెన్ లో జరిగింది. దీనికి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు యాదవ రెడ్డి,ప్రభాకర్ గౌడ్,లక్ష్మారెడ్డి,బాలాజీ నాయక్,వెంకటేష్,మాజీ సర్పంచ్ దంపతులు శ్రీనివాస్,జ్యోతి,కూరపాటి వెంకటేశ్వర్లు,నరేందర్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి నిర్వహణ వేడుకలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-02 నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ, ఐ.పీ.ఎస్ ఆదేశాను సారంగా ఉదయం 11:00 గంటల సమయంలో నిజామాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో నిజామాబాద్ అదనపు డి.సీ.పీ (అడ్మిన్) జి. బస్వరెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 90వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు ఫోటోకు పూలమాలలు వేసి అనంతరం అదనపు డి.సి.పి (అడ్మిన్) మాట్లాడుతూ ఈయన 1935, మార్చి02 న కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన మౌళి పటేల్ రాధా కిష్టయ్య, కమ లాబాయి దంపతులకు జన్మించాడు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్ లో పుట్టిన ఆయన ప్రాథమిక విద్య ధన్వాడ గ్రామంలో చదివినారు. ఈయన మూడుసార్లు శాసనసభ సభ్యులుగా ఎన్నికై, శాసనసభ స్పీకర్ గా పని చేయడం జరిగింది. ఈయన ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులను పట్టించుకునే వారు. 1999 ఏప్రిల్ 13 సంవత్సరంలో మహాదేవపూర్ మండలం అన్నారంకు తన అనుచర వర్గంతో వెళ్ళి వస్తున్న సమయంలో మార్గమధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సలైట్లు ఆపి ఆయనతో మాట్లాడాలని చెప్పి, లోపలికి తీసుకెళ్లి తుపాకీ తూటాలతో విగత జీవున్ని చేశారు . ఈ సంఘటన రాష్ట్రాన్ని కుదిపివేసింది. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకుడిని నిష్కారణంగా హతమార్చిన మావోయిస్టులపై విమర్శలు గుప్పుమన్నాయి. రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నెలకొంది. ప్రజల కోసం తుపాకులు పట్టినట్లు చెప్పుకునే నక్సలైట్స్ లు ఇలాంటి దుశ్చర్య కు పాల్పడడం ప్రతి ఒక్కరూ ప్రత్యక్షంగా విమర్శించారు. ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఈ జయంతి సందర్భంగా అదనపు డి.సి.పీ (ఏ.ఆర్) రాంచందర్ రావు, ఆఫీసు సూపరింటెండెంట్ శంకర్ ,మరియు ఆర్ ఐ (వెల్ఫేర్)శ్రీనివాస్, పోలీస్ కార్యాలయం సిబ్బంది, సి.సి. ఆర్.బి సి.ఐ శ్రీ సతీష్, మరియు సిబ్బంది, సి.ఎస్బి , ఆర్.ఎస్.ఐ నిషిత్, ఐటి కోర్, పోలీస్ కంట్రోల్ రూమ్, సెంట్రల్ కంప్లెంట్ సెల్, స్పెషల్ పార్టీ సిబ్బంది హాజరు కావడం జరిగింది.

## పక్షుల ప్రాముఖ్యతపై అవగాహన ఉండాలి



మంచిర్యాల : : ప్రతి ఒక్కరూ పర్యావరణానికి మేలు చేసే పక్షుల ప్రాముఖ్యతపై పూర్తి అవగాహన పెంచుకోవాలని ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (పీసీసీఎఫ్) డాక్టర్ సువర్ణ అన్నారు. మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లో అటవీ శాఖ, వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్), నేచర్ కన్జర్వేషన్ ఫౌండేషన్ (ఎన్‌సీఎఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కవ్వాల్ బర్డ్స్ ఫెస్టివల్ (పక్షి మహోత్సవం) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పక్షులు ఎంతో జీవవైవిధ్యంతో పర్యావరణాన్ని పరిరక్షిస్తూ మానవాళికి మేలు చేస్తున్నాయన్నా రు. పక్షుల సంరక్షణకు, వాటిపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు ఇలాంటిబర్డ్స్ ఫెస్టివల్ వర్ షాప్‌లు ఎంతగానో దోహదపడుతాయని పేర్కొన్నారు. పక్షుల సంరక్షణ ఒక హాబీగా చేసుకోవాలని, ఇందుకోసం కార్పొరేట్ కంపెనీలు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో కాకులు చాలా వరకు అంతరించిపోయాయని, కాకి కనపడితే ఒక ఆశ్చర్యంగా చూసే రోజులు వచ్చాయని పేరొన్నారు. రాష్ట్రపక్షి అయిన పాలపిట్టను దసరా పర్వదినాల్లో బంధించి చూడడం నేరమన్నారు. పతంగుల కోసం వాడే మాంజా దారంతో ఎన్నో పక్షులు చనిపోతున్నాయని తెఎలిపారు. కొన్ని రకాల పక్షులు వేటగాళ్ల బారిన పడి అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ లో సంచరించే వివిధ రకాల పక్షులతో కూడిన బ్రోచర్ ను విడుదల చేశారు.

## శ్రీపాద రావు తో కలిసి పని చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను

### - సభాపతిగా శ్రీపాద రావు అధికార విపక్ష సభ్యులకు ఒకే రకమైన అవకాశాలు ఇచ్చేవారు- తండ్రికి తగ్గ తనయునిగా శ్రీపాద రావు ఆలోచనలను ఆచరణలోకి తీసుకు వస్తున్న శ్రీధర్ బాబు కరీంనగర్ జిల్లాకు గుర్తింపు తీసుకువస్తున్నారు. - ఎమ్మెల్సీ, టి జీవన్ రెడ్డి

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 2:మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మొదట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, డిసిసి మైనారిటీ సెల్ అధ్యక్షులు యం. డి.తాజ్ హాజరై శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నగరంలోని బస్ స్టాండ్ వద్ద నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నేతలతో కలిసి శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ..1983 మరియు 89 లో శాసనసభ్యునిగా నాకు శ్రీపాద రావు తో కలిసి పనిచేసే అవకాశం వచ్చింది నేదురుమల్లి జనార్దనరెడ్డి అనంతరం తెలంగాణ ప్రాంతం నుండి శ్రీపాద రావు ముఖ్యమంత్రి అవుతారని భావించాము శ్రీపాద రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతిగా పనిచేసిన సమయంలో అధికార పక్షం వారికి ప్రతిపక్షం వారికి ఒకే రకంగా అవకాశం ఇచ్చేవారు. వారిని చూస్తే ఒక రకమైన భయము, ఆప్యాయత కనిపించేవి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1985లో ఒకే ఒక్క శాసనసభ్యులుగా గెలిచినవారు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేసి 89 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్యపాత్ర పోషించారు, వెనుకబడిన తరగతుల వారికి అండగా నిలబడిన గొప్ప నాయకులు, గోదావరి నది తీర ప్రాంతం పారిశ్రామిక ప్రాంతానికి అనుబంధంగా ఉన్న అటవీ ప్రాంతమైన మంథని ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించడం మామూలు విషయం కాదు, వారి సేవలను భావాలను నేటికీ రాష్ట్రస్థాయిలో గుర్తుంచుకుంటున్నారు, తీవ్రవాదుల దాడిలో వారు బలికవడం దురదృష్టకరం, వారి తదుపరి తండ్రి కి తగ్గ తనయుడిగా



శ్రీధర్ బాబు వారి ఆశయాలను కొనసాగిస్తూ వారి కలలను నెరవేరుస్తూ శ్రీపాద రావు ఆలోచనలను ఆచరణ రూపకంగా అమలుపరుస్తూ శ్రీధర్ బాబు ఐటి శాఖ మంత్రిగా రాష్ట్రానికి పెట్టుబడులు సోమకూర్చడంలో ముఖ్యమంత్రి కి సహచరుడిగా అండగా నిలబడుతూ తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ జిల్లాకు ఒక గుర్తింపును తీసుకువస్తుండడం గొప్ప విషయంగా భావిస్తూ నేడు శ్రీపాద రావు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగింది అని అన్నారు. దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి సందర్భంగా నగరంలోని తీగలగుట్టపల్లె రంగినేని గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన శ్రీపాదరావు మెమోరియల్ రాష్ట్రస్థాయి ఇన్నోవేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు వసంత్ కుమార్ సురభి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. పై కార్యక్రమాలలో నాయకులు వైద్యుల అంజన్ కుమార్ ,ఎం డి తాజ్ ,మునిగంటి అనిల్ ,అర్ష మల్లేశం ,గంట కళ్యాణి శ్రీనివాస్, కర్ర రాజశేఖర్ ,పడి శెట్టి భూమయ్య ,వంగల విద్యాసాగర్, దన్నసింగ్ ,బషీరుద్దీన్ ,సిరికొండ శివప్రసాద్ ,పెద్ది గారి తిరుపతి, మాదాసు శ్రీనివాస్, మూల జయపాల్, దండి రవీందర్ ,చింతల కిషన్ ,రామిడి తిరుపతి ,అబ్దుల్ భారీ ,బత్తుల రాజకుమార్ ,కొట్టే ప్రభాకర్ ,కుంభాల రాజకుమార్, యనమల మంజుల ,పర్వత మల్లేశం ,జొన్నల రమేష్ ,జ్యోతి రెడ్డి, ముల్కల కవిత యోనా, హస్త పురం తిరుమల ,కరీం, శిల్పా, ఊరడి లత, స్వప్న శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎనగందుల అనిల్ - ఉపాధ్యక్షుడిగా జేరిపోతుల అనిల్..

చిగురుమామిడి,మార్చి02 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షునిగా సుందరగిరి గ్రామానికి చెందిన ఏనగందుల అనిల్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేష్ తెలిపారు. ఆదివారం మండలంలోని సుందరగిరి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షుడిగా ముదిమాణిక్యం గ్రామానికి చెందిన జేరిపోతుల అనిల్ ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శులుగా బోయిని శ్రీకాంత్, జిల్లెల్ల సురేష్, కార్యదర్శులుగా జేరిపోతుల వెంకటస్వామి,జిల్లెల నవీన్, కార్యదర్శిగా ఎనగందుల తిరుపతిలను నియమించారు. కార్యవర్గ సభ్యులుగా పైసా రాజ్ కుమార్,గణేష్, కొంకట రమేష్, అందే సాగర్,కోల శ్రీనివాస్, బొట్ల సతీష్ ,గాదెపాక ప్రశాంత్, వంతడుపుల హరీష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఏనగందుల అనిల్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి మండల బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షుడు, జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే,సాహు మహారాజ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,కాన్షిరాముల



పోరాటాన్ని కొనసాగిస్తానని తెలిపారు. మండలంలో పార్టీని క్షేత్రస్థాయిలో నిర్మించడానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో ధర్మసమాజ్ పార్టీ పేదల రాజ్యాన్ని స్థాపించ బోతుందని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తాల్ల నరేష్, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ

# ఎల్లప్పుడు అండగా ఉంటుంది



ఆసిఫాబాద్, మార్చ్ 02 : కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ ఐపీఎస్ గారు ఈరోజు తిర్యాని మండలంలోని మారుమూల ప్రాంతాలైన గోవెన , కుర్సిగూడ,లింగగూడా, నాయకపు గూడ గ్రామాలను సందర్శించారు. గిరిజన ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లపుడూ అండగా ఉంటుందని, వారి సంక్షేమమే పోలీసుల ప్రధాన లక్ష్యం అని ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఎఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్అన్నారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా యువతకు వాలీబాల్ కిట్లు , టీ షర్ట్ లు పంపిణీ చేశారు. అనారో గ్యంతో బాధపడుతున్న శంభురావు అనే బాలుని పరామర్శించి త్వరలో ట్రీట్మెంట్ అయ్యేవిధంగా పోలీస్ శాఖ తరపున చూస్తామని పేర్కొన్నారు. అక్కడ ఉన్న చిన్న పిల్లలతో కాసేపు ముచ్చటించి బిస్కెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎఎస్పీ గారు మాట్లాడుతూ..యువత మరియు ప్రజలు మావోయిస్ట్ ల ప్రలోభాలకు లోనూ కావద్దని, వారికి సహకరించవద్దని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల మాయమాటలు నమ్మవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి, సహకరిస్తారని తెలియజేశారు. ప్రజలకు ఏ సమస్యలు ఉన్న ప్రభుత్వం, పోలీసుల ద్వారా పరిష్కరించుకోవాలని, పేర్కొన్నారు. యువత మావోయిస్ట్ లకు ఆకర్షితులు కావద్దని, ఉన్నత చదువులు చదవాలని పేర్కొన్నారు. యువత ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు , చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్య తోనే అభివృద్ధి సాధ్యం అని, పిల్లలు , యువత ను వారి తల్లితండ్రులు ఉన్నత చదువులు చదివించాలి అని తెలిపారు. విద్య, వైద్యం గురించి సహకారం కోసం పోలీసులను ఎల్లప్పుడు ఆశ్రయించవచ్చని, తమకు పోలీస్ శాఖ తరపున సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. గ్రామం లో నిషేధిత గంజాయి సాగు ను పండించవద్దని అన్నారు. అపరిచిత వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని కోరారు. రెబ్బెన సిఐ బుద్దె స్వామి, తిర్యాని ఎస్ఐ శ్రీకాంత్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే




రాయికోడ్ తెలంగాణ పత్రిక మార్చ్02 రాయికోడ్ మండల పరిధిలోని శంషోద్దీన్ పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నర్సింలు కూతురు వివాహానికి, అల్లాపూర్ లక్ష్మయ్య కుమారుడు హల్గెర గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులకు వివాహానికి ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విట్టల్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మల్లేశం, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ సర్పంచులు శంకర్, నాయకులు తుకారం, రాములు, నారాయణ, . మాజీ సర్పంచ్ శంకర్ అల్లాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు శివకుమార్ యువ నాయకులు రాజు సల్మాన్ , తదితరులు పాల్గొన్నారు

# అమాయక ప్రజలే లక్ష్యంగా గిరిగిరి వడ్డీ వ్యాపారుల దందా...

- వడ్డీ పై వడ్డీతో నడ్డి విరగొడుతున్న గిరి గిరి వ్యాపారులు.
- అధికారులు చర్యలు తీసుకోవాలి అని కోరుతున్న బాధితులు.
- 10 సంవత్సరాల అనుభవం మా సొంతం... ఏ అధికారి ఏమీ చేయలేదు అంటున్న వైనం...?








పినపాక,, మర్చి 2(తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని అమాయకులైన గిరిజనులు, హరిజనులే లక్ష్యంగా విచ్చల విడిగా లైసెన్సు లేకుండా వడ్డీ వ్యాపారస్తులు గిరి గిరి,వడ్డీ పేరున అక్రమ మార్గంలో సొమ్ము చేసుకుంటున్నారు. ప్రజల అమాయకత్వం, వారి ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకున్న వ్యాపారస్తులు వడ్డీలకు వడ్డీలు దండుకొని జేబులు నింపుకుంటున్నారు. నిరుపేద కుటుంబాలు మాత్రం ప్రతి రోజు కష్టపడి తిని తినక ఉదయం ఆరు గంటలకు గిరి గిరి వ్యాపారాస్తుడు ఇంటి ముందుకు రాగానే కడుతుంటారు. గ్రామాలలో అక్రమ వడ్డీ దందాలకు బలవుతున్నారు. ఎక్కడ చూసినా పట్టణాలతోపాటు గ్రామాలలో ప్రధానంగా గిరిజన గ్రామాలలో... అక్రమ వడ్డీ వ్యాపారులు జలగల్లా పిక్కుతింటూ.. వడ్డీలకు అక్రమ వడ్డీలు జత కలిపి దండుకొని సొమ్ము చేసుకుని అక్రమ మార్గంలో కోట్లకు కోట్లు వెనకేసుకుంటున్నారు. సంపాదించిందంతా తెలంగాణలో అయితే దాచుకునేదంతా అంధ్రాలో అన్నట్టుగా... అక్రమ గిరి గిరి వ్యాపారాస్తుల దందాలు పెద్ద ఎత్తున సాగుతున్నాయి.

## మండల అధికారులు కన్నెత్తి చూడకపోవడం పెద్దవరం...

మండలంలో వడ్డీ వ్యాపారస్తుల దెబ్బకి బాధితుల సంఖ్య నానాటికి పెరుగుతున్న కూడా ప్రచురిస్తున్నప్పటికీ అధికారులు మాకు ఏమీ కనబడడం లేదు. మాకు ఏమీ.. వినబడడం లేదు. వారు ఎవరో మాకు తెలియదు అన్నట్టుగా వ్యవహరిస్తున్న.. తీరు సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రధానంగా పినపాక మండలంలోని గిరిజన గ్రామాలైన బొమ్మరాజు పల్లి, పెంటన్నగూడెం, రావిశెట్టి గూడెం, భూపాలపట్నం,, ఐలాపురం, మడతనకుంట, బంధగిరినగరం,, బోటిగూడెం, మారేడుగూడెం, గడ్డంపల్లి, తోగ్గుడెం, గోపాలరావు పేట, గోవిందాపురం, మద్దుల గూడెం, జానంపేట, అమరారం, మల్లారం, జగ్గారం,తో పాటు అనేక గిరిజన గ్రామాలలో వడ్డీ బకాసురులు.. అక్రమ మార్గంలో నిరుపేద గిరిజనుల అవసరాలను ఆసరా చేసుకొని వారికి డబ్బులు ఇచ్చి వార%శీ%...వారం... కట్టించు కుంటూ వడ్డీలకు వడ్డీలు దండుకొని అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. కనీసం సంబంధిత శాఖ అధికారులు ఎక్కడ కానరాకపోవడం విచారకరం. కనీసం చర్యలు తీసుకోకపోవడం, స్పందించకపోవడం బాధాకరమని పలువురు గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అక్రమ గిరి గిరి వ్యాపారుస్తులపై అధికారులు చర్యలు తీసుకోవాలి....

ప్రభుత్వం అనుమతులు లేకుండా పినపాక వ్యాప్తంగా అనేక గ్రామాలలో నిరుపేద కుటుంబాలను మోసం చేయడమే ధ్యేయంగా పెట్టుకొని గిరి గిరి వడ్డీ వ్యాపారం కొనసాగిస్తున్న వీరిపై ఉన్నతాధికారులు జర దృష్టి పెట్టి చర్యలు చేపడితే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. గిరి గిరి పేరు తో అక్రమ మార్గంలో వడ్డీల దందా కొనసాగిస్తున్నటువంటి అక్రమ వడ్డీ వ్యాపారస్తులను పట్టుకొని ప్రభుత్వాన్ని మండల ప్రజలను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని పలువురు బాధితులు వేడుకుంటున్నారు.

## రాష్ట్రంలోని బీసీలను ఏకం చేయడమే లక్ష్యంగా సాధికారత సంఘం పనిచేస్తుంది



వేములవాడ టౌన్, తెలంగాణ పత్రిక, మార్చ్,2. వేములవాడ సమన్వయ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య. రాబోయేటటువంటి స్థానిక సంస్థలలో బీసీల గేలుపే లక్ష్యంగా పనిచేయాలని. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పోలాస నరేందర్. త్వరలోనే బీసీ సాధికార సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య ప్రకటించారు. వేములవాడ పట్టణంలోని ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారత సంఘం కార్యాలయంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ పొలాస నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని బీసీలను ఏకం చేయడమే లక్ష్యంగా బీసీ సాధికారత సంఘం పనిచేస్తుందని తెలిపారు. మరి కొద్ది రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటాలని వారు పిలుపునిచ్చారు. ఏర్పాటు చేసినటువంటి బీసీ సాధికారిక కమిటీలు కృత నిశ్చయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాలోని బీసీ సాధికారత సంఘం నాయకులు కార్యకర్తలు కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట మార్చి 02 (తెలంగాణ పత్రిక) ఖానాపురం మండలం మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు - సావిత్రి దంపతుల కుమార్తె సాయి రసజ్ఞ - అఖిల్ దంపతుల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ ,మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు లక్ష్మణరావు .ఈ కార్యక్రమంలో ఒడిసి ఎంఎస్ ఛైర్మెన్ గుగులోతు రామస్వామి నాయక్,మండల పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు,నియోజకవర్గ నాయకులు,సర్పంచులు ఎంపీటీసీలు,మండల నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి నిర్వహణ వేడుకలు







నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-02నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ, ఐ.పీ.ఎస్ ఆదేశానుసారంగా ఉదయం 11:00 గంటల సమయంలో నిజామాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో నిజామాబాద్ అదనపు డి.సీ.పీ (అడ్మిన్) జి. బస్వరెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 90వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు ఫోటోకు పూలమాలలు వేసి అనంతరం అదనపు డి.సి.పి (అడ్మిన్) మాట్లాడుతూ ఈయన 1935, మార్చ్02 న కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన మౌళి పటేల్ రాధా కిష్టయ్య, కమలాబాయి దంపతులకు జన్మించాడు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్ లో పుట్టిన ఆయన ప్రాథమిక విద్య ధన్వాడ గ్రామంలో చదివినారు. ఈయన మూడుసార్లు శాసనసభ సభ్యులుగా ఎన్నికై, శాసనసభ స్పీకర్ గా పని చేయడం జరిగింది. ఈయన ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులను పట్టించుకునే వారు. 1999 ఏప్రిల్ 13 సంవత్సరంలో మహాదేవపూర్ మండలం అన్నారం కు తన అనుచర వర్గంతో వెళ్ళి వస్తున్న సమయంలో మార్గమధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సలైట్లు ఆపి ఆయనతో మాట్లాడాలని చెప్పి, లోపలికి తీసుకెళ్లి తుపాకీ తూటాలతో విగత జీవున్ని చేశారు .ఈ సంఘటన రాష్ట్రాన్ని కుదిపివేసింది. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకుడిని నిష్కారణంగా హతమార్చిన మావోయిస్టులపై విమర్శలు గుప్పుమన్నాయి. రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నెలకొంది. ప్రజల కోసం తుపాకులు పట్టినట్లు చెప్పుకునే నక్సలైట్స్ లు ఇలాంటి దుశ్చర్య కు పాల్పడడం ప్రతి ఒక్కరూ ప్రత్యక్షంగా విమర్శించారు. ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఈ జయంతి సందర్భంగా అదనపు డి.సి.పీ (ఏ.ఆర్) రాంచందర్ రావు, ఆఫీసు సూపరింటెండెంట్ శంకర్ ,మరియు ఆర్ ఐ (వెల్ఫేర్)శ్రీనివాస్, పోలీస్ కార్యాలయం సిబ్బంది, సి.సి. ఆర్.బి సి.ఐ శ్రీ సతీష్, మరియు సిబ్బంది, సి.ఎస్బి , ఆర్.ఎస్.ఐ నిషిత్, ఐటి కోర్, పోలీస్ కంట్రోల్ రూమ్, సెంట్రల్ కంప్లైంట్ సెల్, స్పెషల్ పార్టీ సిబ్బంది హాజరు కావడం జరిగింది.

## చిన్నారి కృతిక చికిత్సకోసం రూ.20వేల ఆర్థిక సాయం



- హనుమాన్ జిమ్, బ్లడ్ ఫౌండేషన్ సేవల అభినందనీయం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

కొత్తగూడెం టౌన్ మార్చి 2 ( తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం పట్టణంలోని రామవరం ఏరియా హనుమాన్ జిమ్, బ్లడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న నాలుగేళ్ళ చిన్నారి పాసికృతిక చికిత్స నిమిత్తం రూ.20వేల నగదును ఆదివారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా చేతులమీదుగా చిన్నారి తండ్రి, ఆటో డ్రైవర్ కళ్యాణ్ పసికి అందింపచేశారు. ఈ సందర్భంగా ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు దాతలు ముందుకురావడం అభినందనీయమన్నారు. పూర్తిస్థాయి చికిత్సకోసం దాతలు ముందుకు రావాలని, ప్రభుత్వం స్పందించి చిన్నారి చికిత్సకోసం, మెరుగైన వైద్యంకోసం సహకరించాలని కోరారు. చిన్నారి పాసి కృతిక త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హనుమాన్ జిమ్ బ్లడ్ ఫౌండేషన్ సభ్యులు దాసు, సుధాకర్, లడ్డు, రాజేష్, సురేష్, దిలీప్ సంపత్, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాసాని ఐలయ్య సంస్మరణ సభకు హాజరుకానున్న సిపిఎం అగ్రనేతలు

- మార్చ్ 9 సుజాత నగర్ లో వేలాదిమంది సభ
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు లి
- కాసాని సంస్మరణ సభ పోస్టర్ ఆవిష్కరణ



కొత్తగూడెం టౌన్ మార్చి 2 ( తెలంగాణ పత్రిక)సిపిఎం రాష్ట్ర నేత కాసాని ఐలయ్య సంస్కరణ సభకు సిపిఎం జాతీయ రాష్ట్ర నాయకత్వం సుజాతనగర్ రానున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. మార్చి 9న జరగనున్న కాసాని సంస్కరణ సభ పోస్టర్ను స్థానిక మంచి కంటి భవన్లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా మచ్చ మాట్లాడుతూ కాసాని సంస్మరణ సభకు జిల్లావ్యాప్తంగా సన్నాహాలు చేస్తున్నట్లు గ్రామ గ్రామాన జనరల్ బాడీ సమావేశాలు ఏర్పాటు చేసి మార్చి 9 సుజాతనగర్ సభకు వేలాదిగా ప్రజలను సమీకరించి సభ నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కాసాని పోరాటం స్మృతులను ఆయన స్ఫూర్తిని నేటి తరానికి అందించడానికి కాసానిస్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం అవ్వడానికి ఈ సభను ఉపయోగించనున్నట్లు ఆయన తెలియజేశారు అందుకని కాసాని తోపాటు ఉద్యమంలో పనిచేసిన నాయకులను ఇతర రాజకీయ పార్టీల నాయకులను కూడా ఆహ్వానించి ఘనంగా కాసాని ఐలయ్యకు నివాళులు అర్పించనున్నట్లు తెలియజేశారు ఈ సభకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం బి వెంకట్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మరియు ఇతర రాష్ట్ర నాయకత్వం ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకత్వం పార్టీ శ్రేణులు ఈ సభలో పాల్గొననున్నట్లు తెలియజేశారు. కాసాని స్ఫూర్తితో పేదల సమస్యలపై భవిష్యత్ పోరాటాలను నిర్వహిస్తామని అందుకు ప్రజలను సన్నద్ధం చేస్తామని కాసాని పోరాటాలు చిరస్థాయిగా నిలిచే విధంగా ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. కాసాని స్ఫూర్తితో ప్రజా పోరాటాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించి కాసాని స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు. మార్చి 9నజాతనగర్ లో జరిగే సంస్మరణ సభకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ దొడ్డ రవి జి పద్మ భూక్య రమేష్ యాస నరేష్ తులసిరా%శీ% సందకూరు లక్ష్మి సత్య ఉపేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ శ్రీమతి వనచర్ల విమల, కొండ స్వామి కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరైనా



**- టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు.**

కొత్తగూడెం ఆర్ సి పి మార్చి 2 (తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవ వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్. ఆయన వెంట గౌస్, పోస్ట్ ఆఫీస్ వాసు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలుగు అశోక్, బొమ్మిడి రమాకాంత్, బో%శీ%ధుగుల శ్రీధర్, ఏనుగుల శీను, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ ( సి )కాలనీలో ఎం ఈ ఎఫ్, ఆఫీసు నందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల జిల్లా సమీక్ష సమావేశం

**- ఈ సమావేశానికి భద్రాద్రి జిల్లా కో కన్వీనర్ వంగూరి రామ్మూర్తి మాదిగ అధ్యక్షత వహించారు.**

కొత్తగూడెం ఆర్ సి మార్చి 2 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని ఎం ఈ ఎఫ్. కార్యకర్తల సమావేశానికి. ముఖ్య అతిథిగా సీనియర్ ఎంఆర్పిఎస్ నాయకులు దాసరి యాకయ్య మాదిగ, హాజరైనారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఎంఎస్పి నాయకులు దేపంగి రమణయ్య మాదిగ,మాట్లాడుతూ. అన్న మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు ఈనెల4 వ తారీకు నుండి 10 వ తారీకు వరకు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ మాట్లాడుతూ ఈనెల 5వ తారీకున కొత్తగూడెంలో తలపెట్టిన వేల డప్పులు కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలి అని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సోమయ్య



మాదిగ. కో కన్వీనర్ వంగూరి రామ్మూర్తి మాదిగ. పాల్వంచ మండల నాయకులు గంగపురి శ్రీను మాదిగ. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ మాదిగ.జూలూరుపాడు ఇన్చార్జ్ చంగల గురునాథం మాదిగ. పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ మల్లె పోగు వెంకటేశ్వర్లు మాదిగ. మణుగూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మణుగూరు నియోజకవర్గ ఇన్చార్ కొమ్ము హుస్సేన్ మాదిగ. సీనియర్



నాయకులు రావులపల్లి ఈశ్వరయ్య మాదిగ.బొక్క రాంబాబు మాదిగ.కనుకు శ్రీను మాదిగ. భద్రాచలం మండల అధ్యక్షులు బొక్క వినేష్ మాదిగ. ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క. ఎమ్మార్పీఎస్ వేల్పుల సూర్యవాని మాదిగ. మాదిగ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు మేకల లత.రజిత. మరియు సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# పాల్వంచ పట్టణంలో ఘనంగా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుని, జన్మదిన వేడుకలు

**- పాల్వంచ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి దుర్గామహేష్.**

కొత్తగూడెం ఆర్ సి మార్చి 2 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని,ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, జన్మదిన వేడుకలు పట్టణ యువజన కాంగ్రెస్ కార్యాలయంలో,ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా అసెంబ్లి కోఆర్డినేటర్ షేఖ్ షఫీ, అసెంబ్లీ ఓబీసీ అధ్యక్షులు షేఖ్ అమీర్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్ , పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు జగన్నాధం అజిత్, చింతలచెర్వు వేణు, పరిమి శివ, కందగట్ల నరేష్,



సన్నీ, చందు,ముక్కపాటి శ్రీకాంత్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన కార్మికుడికి న్యాయం చేయాలి .తెలంగాణ జన సమితి కార్మిక సమైక్య( టీజేఎస్కేఎస్ ) డిమాండ్

కొత్తగూడెం ఆర్ సి మార్చి 2 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. మణుగూరు సింగరేణిలో పనిచేస్తున్న దుర్గా ఓబి కాంట్రాక్టు కంపెనీకి చెందిన మెకానికల్ హెల్పర్ కార్మికుడు ముని ప్రసాద్ విశ్వకర్మ మరణం ప్రమాదమా? హత్యనా? అనే దానిపై అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ఆ మరణంతో సంబంధం లేకుంటే దుర్గా కంపెనీ మేనేజర్ గదిలోకి పోలీసు డాగ్ దేనికి వెళ్ళింది,మధ్యప్రదేశ్ రాష్ట్రం సిద్ధి జిల్లా గోహారి గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించిన కార్మికుడు, ముని ప్రసాద్ విశ్వకర్మ మృతి మైనింగ్లో జరిగిందా,మైనింగ్ లో



ప్రమాదం జరిగితే భారీ స్థాయిలో ఆ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని, జరిగిన సంఘటనను మర్డర్గా చిత్రీకరించారా,ఇలా అనేక కోణంలో అనుమానించవలసిన పరిస్థితి ఏర్పడింది, .ఏది ఏమైనా సింగరేణి సంస్థ చనిపోయిన కార్మికుల కుటుంబానికి న్యాయం చేయాలని, కుటుంబాన్ని ఆదుకోవాలని చేసుకున్న ఒప్పందం ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు మరణిస్తే ఇచ్చే బెన్ఫిట్స్లు మరియు దుర్గా కంపెనీ నుంచి వచ్చే అన్ని రకాల బెనిఫిట్స్ ను సింగరేణి యాజమాన్యం ఇప్పించాలని, (తెలంగాణ జన సమితి కార్మిక సమైక్య రాష్ట్ర కన్వీనర్ మల్లెల రామనాథం కో కన్వీనర్ వి.బాబు)ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లేనియెడల ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం గారి నాయకత్వంలో ఆందోళన నిర్వహిస్తాం అని హెచ్చరించారు కంపెనీలో కార్మికులకు ఇవ్వాల్సిన వసతులు ఇవ్వకపోవడం వల్లనే కార్మికులు యాజమాన్యాలను ప్రశ్నిస్తున్నారు వీటిని తట్టుకోలేని యాజమాన్యం హత్యలు చేయిస్తుంది లేని పక్షాన ఈ హత్యలు ఎందుకు జరుగుతున్నాయి, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులతో ఎట్టి చాకిరి చేయించుకుంటూ చాలీచాలని జీతాలు ఇస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారు, లోకల్ గా ఉన్న కార్మికుల ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా, బ్రతుకుతెరువు లేకుండా మానసిక వేధనకు గురి చేస్తున్నారు కార్మికులను చైతన్య కాకుండా చేయడానికి కొంతమందికి ఏజెంట్లుగా పెట్టుకొని ఉచితంగా జీతాలు ఇస్తూ పోషించుకుంటున్నారు. దీనివల్ల కార్మికులు చైతన్యం కాకుండా నాయకత్వాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. ఇప్పటికైనా ఓబి కంపెనీల నియంతృత్వ విధానాలను సింగరేణి యాజమాన్యం అడ్డుకోవలని తెలంగాణ జన సమితి కార్మిక సమాఖ్య డిమాండ్ చేస్తున్నది.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల





కొత్తగూడెం మార్చి మార్చి 2 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల, పట్టణ ప్రాంతాల్లో ఆదివారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, అభినందనలు తెలిపారు. కేటీపీఎస్,కార్మిక నాయకులు, స్థానిక గట్టాయిగూడెం నివాసి ముత్తమల్ల శ్రీధర్ - రాఘవి, లు నూతనంగా నిర్మించిన గృహానికి గృహప్రవేశం, సందర్భంగా కొత్వాల,పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలిపారు. పాల్వంచ మండల పరిధిలోనికేశవపురం నివాసి బానోత్ రాజు నాయక్ కుమార్తె వివాహం,సందర్భంగా,కొత్వాల, పాల్గొని, వదూవరులను ఆశీర్వదించారు. పాల్వంచ మండల పరిధిలోని,కారేగట్టు నివాసి శెట్టిపల్లి వెంకన్న తమ్ముడి కుమార్తె పుష్పాలంకరణ,వేడుకల్లోకొత్వాల,పాల్గొని, చిరంజీవిని ఆశీర్వదించారు. స్థానిక కాంటాక్టర్స్ కాలనీలో,మేదరమెట్ల సత్యనారాయణ కుమారుని వివాహం,జరిగిన తర్వాత 16 రోజుల పండగలో,కొత్వాల, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో,మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి మధుసూధనరావు, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులు ఎంఏ రజాక్ తల్లి హాజీరా బేగం అనారోగ్యంతో మృతి



**- నివాళులర్పించిన. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు**



కొత్తగూడెం ఆర్ సి మార్చి 2 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. ఎంఏ రజాక్ వారి స్వగృహానికి వెళ్లి ,పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలవేసి ఘన నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, గుండె ధైర్యాన్ని ఇచ్చి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్. ఆయన వెంట కాసుల వెంకట్, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాదా శ్రీరాములు, పరంజ్యోతి రావు, కరాటే శ్రీనివాస్, సమ్మయ్య, తలుగు అశోక్, బొమ్మిడి రమాకాంత్, బో%శీ%ధుగుల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

# విలేకరి యాకుబ్ జ్యూస్ స్టాల్ ప్రారంభించిన లక్ష్మీదేవి పల్లి,ఎస్సై రమణా రెడ్డి

కొత్తగూడెం ఆర్ సి మార్చి 2 (తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి కొరకు నూతన వ్యాపారాలు ప్రారంభించడం శుభ పరిణామమని లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సంజయ్ నగర్ పరిధిలో గల జాతీయ రహదారిపై విలేకరి యాకుబ్ పాషా(బడే)స్వశక్తితో ఏర్పాటు చేసుకున్న జ్యూస్ స్టాల్ ను ప్రారంభించి,వ్యాపారం దిన దినాభివృద్ధి సాధించి మంచి లాభాలు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ జాలరపు ఈశ్వర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కపల్లి ప్రసాద్, బిల్లా, తాహెర్, సజ్జు, ఇమ్రాన్, విజయ్, మతిన్, ఆదాబ్ హైదరాబాద్ విలేఖరి శ్రీను, మెట్రో రాందాస్, డీసీఎం రమేష్,



బొమ్మసాని సర్వేశ్వరరావు, దిల్లు, తదితరులు పాల్గొన్నారు.

# చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జక్కిడి శివచరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

కొత్తగూడెం ఆర్ సి మార్చి 2 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలతో పాటు, పలు చోట్ల కేక్ కటింగ్, సామాజిక సేవా కార్యక్రమాలు చేశారు. జిల్లా కేంద్రం కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్న చీకటి కార్తీక్ యూత్ నాయకులు, చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ మాట్లాడుతు జక్కిడి ఛారిటబుల్ ట్రస్ట్ స్థాపన ద్వారా విద్య, ఆరోగ్య సంరక్షణ, సమాజ అభివృద్ధి అంటూ పలు సామాజిక సేవలు చేస్తు ఎన్ ఎస్ యు ఐ, లో తన ప్రయాణం మొదలుపెట్టి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎదిగే క్రమంలో తన తండ్రి జక్కిడి ప్రభాకర్ రెడ్డి వారసుడిగా ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలి, నమ్ముకున్న వారికి అండగా ఉండాలన్న సిద్ధాంతంతో నేడు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నిలిచిన తీరు యువతకు ఆదర్శమన్నారు. రాబోయే రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరాలని, జిల్లాలో పార్టీ పటిష్టత కోసం యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి



చేస్తామన్నారు. ఈ వేడుకల్లో పాల సత్యనారాయణ రెడ్డి, గులాం మతిన్, కల్లూరి సంపత్, తాటి పవన్, జల్లారపు ఈశ్వర్, రామ్మూర్తి, వీణ రెడ్డి, శ్రీకాంత్, మాలోత్ శివ, ప్రణయ్, సాయి, జీడి సందీప్, సాగర్, మౌనిష్, టిల్లు, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాల గుణసుందరి కి ఘనంగా నివాళులర్పించిన అల్లాడి నరసింహారావు

కొత్తగూడెం ఆర్ సి మార్చి 2 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జూలూరుపాడు మండల పరిధిలో కాకర్ల గ్రామంలో మిరియాల వెంకన్న తల్లిగారైన మిరియాల గుణసుందరి.అనారోగ్య కారణం చేత స్వర్గస్తులైనారు విషయం తెలుసుకున్న అక్కడికి వెళ్లి పరామర్శించిన జూలూరుపాడు మండల నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, దొండపాటి శ్రీనివాసరావు,, చీమలపాటి బిక్షం, చావా వెంకట రామారావు,ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, మెంతుల కృష్ణ, పోతురాజు నాగరాజు, మోదుగ రామకృష్ణ, కోట కుమార్ బాబు, బెజవాడ సీతయ్య, మిరియాల కిరణ్ కుమార్ ,వేల్పుల ముఖేష్, చంగల నాగయ్య,



గురునాథం, ఫ్రాన్సిస్, మిర్యాల ముత్తయ్య, కిన్నెర దేవయ్య, మిర్యాల రమేష్, మిర్యాల వెంకన్న, మంద గోపయ్య, వేల్పుల నవీన్, తానంగి నాగరాజు, గ్రామస్తులు ,పెద్దలు ,తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన కర్మ లో పాల్గొన్న ఐక్యవేదిక సుజాతనగర్ మండల అధ్యక్షులు, వేల్పుల భాస్కర్

కొత్తగూడెం ఆర్ సి మార్చి 2 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని, ఎదురుగడ్డ గ్రామపంచాయతీ నందు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ఐలపోగు సురేష్ మాదిగ, వారి తండ్రిగారైన, అమరజీవి, ఐలపోగు జయరాం, దశదినకర్మ ఈరోజు, జరుపుకోవడం జరిగింది, వారి ఆత్మకి, నా యొక్క ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి అకాల మరణాన్ని చింతిస్తూ, వారి కుటుంబానికి ఆ దేవాది దేవుడు, మెండుగా దీవించాలని, ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి, మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్, దళిత సంఘం నాయకులు, బొట్టు శీను, సుధాకర్,,



రాజు, సింగ్, ప్రభాకర్, హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు వృధా కావు...

**- అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన.**

**- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, దాసరి శ్రీనివాస్ మాదిగ.**

కొత్తగూడెం ఆర్ సి మార్చి 2 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని, బస్టాండ్ ఏరియాలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయం నందు, ఈరోజు అమరవీరుల, దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, దాసరి శ్రీనివాస్ మాదిగ, వారు మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ 30ఏళ్ల పోరాటంలో అసువులు బాసిన, అమరవీరులకు నా యొక్క పాదాభివందనాలు, వారి త్యాగాలు, మరువలేనివి, వారిని స్మరించుకుంటూ, వారి కుటుంబాలకు ప్రగాడ సానుభూతి తెలియజేస్తూ, ఈరోజు ఏబిసిడిలు సాధించుకున్న దశలో, వారి త్యాగాల ఫలితమే మనం ఈరోజు ఏ బీసీలు సాధించుకున్నాము, వారి కుటుంబాలకి ప్రభుత్వం తరపున, తగు న్యాయం జరిగిందని మేము ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము, ఈ యొక్క కార్యక్రమంలో, గుండా శీను మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా ఇన్చార్జ్, దాసరి సారథి మాదిగ, పుల్లూరు కుమారు మాదిగ, ఎండి



యాకూబ్, లక్ష్మి, కిరణ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మార్చి ఒకటో తారీకు రోజున వస్తే అది అమరవీల దినోత్సవం పరిగణిస్తున్నాం ఈరోజు కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ నందు మాదిగ అమరవీరులకి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఎందరో తాగాల ఫలితం వల్ల ఎస్సీ వర్గీకరణ రావడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ మాదిగ గుండా శీను మాదిగ దాసరి సారథి మాదిగ %మీాఖీ%జిల్లా ఇంచార్జ్ పూలు కుమార్ మాదిగ జిల్లా సీనియర్ నాయకులు ఎండి యాకూబ్ నాయక్ లక్ష్మి కిరణ్ శత్రువు యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించి ఆదుకోవాలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-02భీంగల్ మండలంలో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించి ఆదుకోవాలి.పట్టణంలో ఇసుక సరఫరా నిలిచిపోవడంతో భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయి ఇబ్బంది పడుతున్నారని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. ఆదివారం సంఘ సభ్యులతో కలిసి సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవికి వినతిపత్రం అందజేశారు. పట్టణంలో సుమారు వెయ్యి మంది భవన నిర్మాణ రంగ కార్మికులు ఉంటారని, ఇసుక సరఫరా లేక నిర్మాణ పనులు నిలిచాయన్నారు. దీంతో కార్మికులు ఉపాధి కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిబంధనల మేరకు ఇసుక సరఫరా చేసి కార్మికులకు ఉపాధి కల్పించాలని



కోరారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం ..

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-02ప్రజా సమస్యల సత్వరపరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లాకార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలోనిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 03వ తేదీనుండియధావిధిగానిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీహనుమంతు ఆదివారం ఒక ప్రకటనలోతెలిపారు.శాసన మండలి ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పోలింగ్ ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.



# రైతు భరోసాను వెంటనే అందించాలి

**- బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి**



నంగునూరు, మార్చి 2 (తెలంగాణ పత్రిక):పెట్టుబడి సాయం కింద రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు రెండు విడతల్లో ఇస్తామని గత ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ అమలు చేయకపోవడం దారుణమని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేటలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి విరుద్ధంగా ఎకరానికి రూ.12 వేలు మాత్రమే రెండు విడతల్లో ఇస్తామని అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత ప్రకటించిందని అన్నారు. ఈ మేరకు రైతు భరోసాను గత జనవరి 26 తేదీన మొదటి విడత డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పిందన్నారు. జనవరి 26వ తేదీ దాటి మార్చి మూడో తేదీ వచ్చినా.. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో రైతు భరోసా డబ్బులు జమ చేయలేదని ఆరోపించారు. పెట్టుబడి సహాయం కింద అందించే ఈ డబ్బులు అందక ఎంతో మంది నిరుపేద రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రైతుల పక్షాన ఆందోళన చేపడతామని చెప్పారు. మూడు, నాలుగు రోజులలో సిద్దిపేట జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో ధర్నాలు, ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోతే సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. రైతు భరోసాను పూర్తి స్థాయిలో అమలు చేసేవరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బిజెపి కిసాన్ మోర్చా కృషి చేస్తుందని వివరించారు.

# అరకొరగా... యూరియా సరఫరా.!?

**- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు**

దుబ్బాక ప్రతినిధి, మార్చి02(తెలంగాణ పత్రిక):దుబ్బాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద నిత్యం రైతులు, యూరియా కోసం బారులు తీరుతున్నారు. యూరియా లారీలో సుమారు 500 బ్యాగులు రావడంతో రైతులకు సరిపోవటం లేదు. డిమాండ్ కు తగినంతగా యూరియాను ప్రభుత్వం సరఫరా చేయటంలో విఫలమైందని రైతులు ఆరోపిస్తున్నారు. యూరియా కోసం రైతులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. అరకొర యూరియా సరఫరా చేస్తున్నందున ఇటీవల రైతులకు మధ్య గొడవ జరిగింది. యూరియా అయిపోవడంతో దాదాపు పలువురు మంది రైతులు



అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు అన్నారు.

# గిరిజనుల పట్ల ఉన్న మమకారానికి మంత్రి ఉత్తమ్ కు కృష్ణానాయకు కృతజ్ఞతలు

మఠంపల్లి, మార్చి 2(తెలంగాణ పత్రిక ) గిరిజనుల పట్ల రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖమంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఉన్న మమకారం మరువలేనిదని హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ భూక్య కృష్ణ నాయక్ అన్నారు ఆదివారం మంత్రి ఉత్తమ్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణ నాయక్ మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలతోపాటు గిరిజనులు ఎల్లప్పుడూ ఆయన వెంటే



ఉంటారని గిరిజన తండాలు అభివృద్ధి పరచటంలో మంత్రులు ఉత్తమ్ కృషి మరువలేనిది అన్నారు హుజూర్ నగర్ కోదాడ నియోజకవర్గాలు ఆయనకు ఎల్లప్పుడు కంటికి రెప్పలా ఉంటాయని కృష్ణ నాయక్ అన్నారు. మంచి భవిష్యత్తు ఉంది మరిన్ని పదవులు చేపట్టాలని కృష్ణనాయకుని మంత్రి ఉత్తమ్ అభినందించారు. ఈ సందర్భంగా మరోసారి కృష్ణానాయకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నిశ్చితార్థ జంటను ఆశీర్వదించిన ఉద్యమ నేత

నర్సంపేట మార్చి 02 (తెలంగాణ పత్రిక) అమీనాబాద్ నివాసి నార్లపురం ఐలయ్య, సరోజన కుమారుడైన భరత్ ..సుష్మ స్వరాజ్ తాంబూల నిశ్చితార్థ జంటను నర్సంపేట కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి , సామాజిక జాతీయ భావం గల ఉద్యమనేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ ఆశీర్వదిస్తూ బంధం బలగం కలుపుతూ తల్లిదండ్రుల ఆశీర్వాదం పొందుతూ బంధం బలగం మన్ననలు పొందాలని శ్రీనివాస్ నాయక్ ఆచరించాలి కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సుభాష్, సరిత రాణి, ఇంటికన్నె రాజు, నార్లపురం మహేందర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు



# విద్యుత్ సమస్య పరిష్కారం...





**- రామయంపేట్ విద్యుత్ ఏ డి ఆదాయ్య**

వెల్దుర్తి మండల ప్రతినిధి మార్చ్02 తెలంగాణ దినపత్రికమెదక్ జిల్లా చేగుంట మండలం విద్యుత్ మోటర్లు,వాటర్ హీటర్ లు పెట్టడం వల్ల కరెంటు లోడు ఎక్కువ కావడంతో ట్రిప్ అవడంతో కరెంటు రాక పోవడం జరుగుతుంది అన్ని రామయంపేట్ విద్యుత్ ఎడి ఆదాయ్య అన్నారు.చేగుంట మండలం కెర్నల్ పల్లి గ్రామంలో గత 15 రోజులు గా ఉదయం కరెంట్ సక్రమంగా రావడం లేదని గ్రామస్తులు ఆందోళన చేశారు. గ్రామంలో ఇప్పటి కె రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు బిగించడం జరిగింది.అదనంగా మరో ట్రాన్స్ఫార్మర్ బిగించేందుకు ఏర్పాట్లు చేశామని యం ఎల్ఎల్సీ ఎన్నికలు రావడంతో జాప్యం జరిగిందని గ్రామస్తుల కు వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఎ ఈ భారత్. గ్రామస్తులు ప్రవీణ్ గౌడ్,శంకర్, పుల్లయ్య,శ్రీశైలం, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

మునగాల - ప్రతినిధి, మార్చి 2, (తెలంగాణ పత్రిక) మునగాల మండలం జడ్పీహెచ్ఎస్ 1998-99 సంవత్సర పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణంలో నిర్వహించారు. 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ అలరించుకున్నారు. ఆనాడు స్కూల్ లో జరిగిన అల్లరులు, సంఘటనలు, ఆనందాన్ని గుర్తుచేసుకున్నారు. కొందరు మిత్రులను కోల్పోవడం పై విచారం వ్యక్తం చేశారు. ఎవరికి కష్టం వచ్చిన అందరం కలిసి ముందుకు సాగాలని, ఒక్కరికీ ఒకరు తోడుగా ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు. మధురమైన జ్ఞాపకాలు పంచుకొని ఆట పాట లతో



అలరించుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులతో ఫోన్ లో మాట్లాడి యోగ క్షేమాలు తెలుసుకున్నారు.

# రోడ్డు ప్రమాదంలో గోపాలమిత్ర మృతి..

చిన్నకోడూరు, మార్చి 02, (తెలంగాణ పత్రిక): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రామునిపట్ల గ్రామ శివారులో రాజీవ్ రహదారుపై ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట అర్బన్ మండల పరిధి మందపల్లి గ్రామానికి చెందిన మార్గాడి వెంకట్ రెడ్డి (40) గోపాలమిత్రగా పనిచేస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా పశువులకు వైద్యం నిమిత్తం వెళ్తుండగా కరీంనగర్ రాజీవ్ రహదారిపై గోదావరిఖని డిపోకు చెందిన బస్సు వెంకట్ రెడ్డిని ఢీకొని తలపై నుండి పోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెంకట్ రెడ్డికి భార్య లక్ష్మి, కూతురు నిర్చిత, కుమారుడు అఖిల్ రెడ్డి ఉన్నారు. మృతుడి భార్య లక్ష్మి



ఫిర్యాదు మేరకు చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మూడవ స్థానం కైవసం చేసుకున్న పప్పు,నారాయణ




మందమర్రి టౌన్ మార్చి02 (తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణానికి చెందిన, పప్పు నారాయణ ఈ రోజున కామారెడ్డిలో జరిగిన హాఫ్ మారథాన్, (21 కిలోమీటర్ల ) రన్నింగ్ పోటీలో, పప్పు నారాయణ, 55 ఏజ్ విభాగంలో మూడవ స్థానం కైలాసం చేసుకుని 10,000, రూపాయల ప్రైజ్ మనీ బహుమతిగా పొందడం జరిగింది

# సంక్షేమ చట్టాన్ని నీరుగార్చే చర్యలను నిర్మాణ కార్మికులు తిప్పికొట్టాలి

**- రూ.1500 కోట్లు కార్మికుల సంక్షేమానికి కేటాయించాలి సిపిఐ**
**- జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**
**- ఉత్సహంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభ**




కొత్తగూడెం టౌన్ మార్చి 2( తెలంగాణ పత్రికనిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి గాదె లక్ష్మీనారాయణ అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని శ్రీ రామ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం నాలుగో మహాసభకు వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని 40 లక్షల మంది, దేశంలో ఎనిమిది కోట్ల మంది నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమాన్ని పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. మూడు దశాబ్దాలపాటు కార్మికులు, కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న నిర్మాణ రంగ సంక్షేమ చట్టంను ప్రభుత్వాలు నిరుగారుస్తున్నాయన్నారు. కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకొని ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తున్న కోట్లాది రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజును కార్మికుల సంక్షేమం కోసం కాకుండా ఉన్నత వర్గాల సేవలకు దారిమళ్లించడం దారుణమన్నారు. కార్మికులకు అందించే కనీస సహాయమైన వివాహం, ప్రసూతి, మరణానంతరం నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని అన్నారు. సంక్షేమ చట్టం ప్రకారం సహాయానికి కార్మికుల నుంచి అందుతున్న దరఖాస్తులను బుట్టదాఖలు చేస్తున్నారన్నారు. వేలాది మంది కార్మికులు చట్టప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకుంటే గుర్తింపు కార్డులు జారీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. సంక్షేమ చట్టం అమలులో, నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కార్మిక శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అప్పుడప్పుడు ప్రభుత్వం అరకొర విడుదల చేస్తున్న నిధులను సైతం కార్మికులకు అందించకుండా ఖాజేస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు. గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ కార్మిక సంఘాలను సంక్షే మబోర్డులు సభ్యులుగా తీసుకోవాలన్న నిబంధనను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. సంక్షేమ బోర్డు కొనసాగింపు, ధరలకు అనుగుణంగా వేతనాలు, కూలికోసం, అడ్డాలవద్ద సౌకర్యాలకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్లో రూ.1500కోట్లు సంక్షేమ బోర్డుకు కేటాయించాలని, ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో భవన నిర్మాణ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సురేందర్ రెడ్డి, కోరే కృష్ణ, గుంటి మల్లేష్ అధ్యక్షతన జరిగిన మహాసభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, నాయకులు వాసిరెడ్డి మురళి, వేల్పుల మల్లికార్జున్, పోగుల కోటేశ్వర్ రావు, సర్వ కృష్ణ, సిల్వేరు నర్సింహా రావు, గడ్డం భాస్కర్, వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఆర్యవైశ్య నాయకులు

తెలంగాణ పత్రిక,/ రంగారెడ్డి జిల్లా బ్యూరో తెలంగాణ ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, త్వరలోనే ఆర్యవైశ్యులను తెలంగాణ రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల ఎన్నికల నిర్వహించి, వారికి తగిన రాజకీయ ప్రాధాన్యత ఇస్తానని ప్రకటించారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సమాజం యొక్క అభివృద్ధి మరియు సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గణేష్ గుప్తా కూడా హాజరై, ఆర్యవైశ్య సమాజం యొక్క డిమాండ్లను ముఖ్యమంత్రికి ముందుకు తీసుకువచ్చారు. ఆర్యవైశ్య సమాజం యొక్క అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి హామీ ఇచ్చారు.

## రికార్డుల మోత.. రివార్డుల బాట..





**- ఏడాదిలో రూ. 11 కోట్ల మేర గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు**
**- ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి బి కమలాసన్ రెడ్డి చేతుల మీదుగా అందుకోనున్న క్యాష్ రివార్డులు ప్రశంసాపత్రాలు..**
**- నేడు హైదరాబాద్ ఆప్కారి భవన్ లో ప్రధానం చేయనున్న డైరెక్టర్.**

కొత్తగూడెం ఆర్ సి మార్చి 2 (తెలంగాణ పత్రిక)అవకాశాలు అందరికీ రావు. వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవడమే ఖమ్మం కొత్తగూడెం ఎక్సైజ్ యంత్రాంగం పనితీరుకు అద్దం పట్టినట్లు గా ఉంది. తెలంగాణలో మొత్తం ఎక్సైజ్ శాఖలు 2024 సంవత్సరంలో 6000 కేజీల గంజాయిని పట్టుకుంటే ఒక ఖమ్మం ఖమ్మం జిల్లాలో 2225 కేజీల గంజాయిని పట్టు పట్టుకుని తమ సత్తా చాటారు.. ఖమ్మం జిల్లాలో 2225 కేజీల గంజాయిని పట్టుకోవడంలో టాప్ గా నిలిచారు .గంజాయితోపాటు 16,435 కేజీల బెల్లం 500 కేజీల ఆలయం కూడా పట్టుకుని తమ రికార్డులను వారి బ్రేక్ చేసుకున్నారు. పనితీరు లో నైపుణ్యం కనపరచినటువంటి ఎక్సైజ్ యంత్రాంగానికి హైదరాబాదులోని ఎక్సైజ్ భవన్ లో సోమవారం ప్రతిభ కనబరిచిన వారికి కాష్ రివార్డులు ప్రశంసాపత్రాలను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి చేతుల మీదుగా అందించనున్నారు. 2024 సంవత్సరం నుంచి ఫిబ్రవరి 25 వరకు 35 కేసుల్లో ఈ రికార్డులను ఖమ్మం జిల్లా ఎక్సైజ్ పోలీసులు సాధించారుఖమ్మం జిల్లాలో భద్రాచలం పాల్వంచ అశ్వరావుపేట కొత్తగూడెం ఎక్సైజ్ పోలీసుల మొత్తం 35 కేసుల్లో భారీగా గంజాయిని బెల్లాన్ని పట్టుకోవడం పట్ల పట్టుకోవడంతోపాటు 35 వాహనాల్లో 11 కార్లను స్వాధీనం చేసుకున్న ఘనత కూడా భద్రాచలం ఎక్సైజ్ పోలీసులకే దక్కింది. ఈ ఎక్సైజ్ పోలీసుల సేవలను గుర్తించినటువంటి డైరెక్టర్ నేడు వారందరికీ ప్రశంసాపత్రాలను అందించనున్నారు. కానిస్టేబుల్ నుంచి అన్ని స్థాయిలో యంత్రాంగానికి ఈ క్యాష్ అవార్డులు ప్రశంస పత్రాలు అందించనున్నారు.

## టీవీ,సినీ ఆర్టిస్ట్ గా జీవితం సంతోషంగా కొనసాగుతోంది :: ప్రియ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) మార్చి 02టీవీ,సినీ ఆర్టిస్టుగా జీవితం ఎంతో సంతోషంగా కొనసాగుతోందని మున్ముందు మరిన్ని గుర్తింపు తెచ్చే పాత్రలను నటించనున్నట్లు బుల్లితెర,వెండితెర సినీ ఆర్టిస్ట్ ప్రియా తెలిపారు.ఆదివారం రాజాపేట మండలం జాల గ్రామంలో ఠాగూర్ రమాదేవి వినోద్ సింగ్ ల కూతురు వైశాలి ఠాగూర్ ఠాగూర్ సుశీల్ సింగ్ నూతన దంపతుల ప్రత్యేక విందు కార్యక్రమానికి హాజరై గ్రామస్తులతో కలిసి సరదాగా గడిపారు.అనంతరం మీడియాతో మాట్లాడారు. తాను ప్రస్తుతం "జీ తెలుగు"లో కళ్యాణం కమనీయం, "మా" టీవీలో పల్లకిలో పెళ్లికూతురు, "ఈటీవీ"లో రంగులరాట్నం అనే సీరియల్ లలో నటిస్తున్నట్లు,తాను నటించిన వదిలా రైల్వే స్టేషన్ సినిమా ఈనెల 26వ, తేదీన విడుదల కానుందని,"హరికథ" వెబ్ సిరీస్ లో నటిస్తున్నట్లు మరో మూడు సినిమాల్లో ఆర్టిస్టుగా నటిస్తున్నట్లు వివరించారు.తనకు ప్రత్యేక గుర్తింపునిచ్చిన పాత్రల గురించి ప్రియా వివరించారు. సంతోషం వ్యక్తం చేశారు. బుల్లితెర



వెండితెర సినీ ఆర్టిస్ట్ ప్రియతో గ్రామస్తులు సరదాగా గడుపుతూ సెల్ఫీలు దిగారు. ఆటోగ్రాఫ్ తీసుకున్నారు. ముచ్చటించారు. జాల గ్రామం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని ప్రజలు ప్రాంతం తనకు ఎంతో నచ్చిందని ప్రియ ఆనందంగా చెప్పారు.

## పోలీసు ఉద్యోగం బాధ్యతాయుతమైన హొదా





**- ఉప్పల్ ఎస్సై ఎడ్ల నరేందర్ ను సన్మానించిన పోలీసు అధికారులు,**
**- విశిష్ట అతిథిగా అడిషనల్ డీసీపీ వెంకటరమణ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చి 2 ( తెలంగాణ పత్రిక )పోలీసు ఉద్యోగం భావోద్వేగం తో కూడిన బాధ్యతా యుతమైన హొదా అని మల్కాజ్గిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ అన్నారు. పదవి విరమణ అభినందన సభలో మాట్లాడుతూ, ఉప్పల్ ఎస్సైగా పదవి విరమణ అవుతున్న ఎడ్ల నరేందర్ దంపతులను పుష్పగుచ్చం ఇచ్చి పూలమాలలతో శాలువాతో సన్మానం చేశారు, 30వ సంవత్సరాలుగా సుదీర్ఘ సేవలు అందించి అధికారుల తోటి ఉద్యోగుల మన్నలను పొందిన ఎడ్ల నరేందర్ చేసిన సేవలు మరిచిపోలేనివని ఎలాంటి సమస్యలైనా అతనికి చెప్తే ఆ సమస్యను తీర్చేవాడని అన్నారు, మల్కాజ్గిరి ఏసీపీ మాట్లాడుతూ పదవికి విరామం పొందిన తర్వాత కుటుంబంతో సంతోషంగా తీర్థ, పర్యటక యాత్రలు చేయడంతో పాటు సేవకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. తన సర్వీస్ లో చేసిన సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ మల్కాజ్గిరి ఏసిపి చక్రపాణి ఉప్పల్ ఎస్ హెచ్ ఓ ఎలక్షన్ రెడ్డి, క్రైమ్ సిఐ రామలింగారెడ్డి, ఇంటెలిజెన్స్ సీఐ రవి ఎస్ బి సి ఐ రవికుమార్,ఎస్సైలు కోటేశ్వరరావు చిరంజీవి మాధవరెడ్డి మధు ఉప్పల్ పోలీసు సిబ్బంది, మహిళా పోలీసు సిబ్బంది బంధుమిత్రులు సన్నిహితులు పాల్గొన్నారు

## ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్యం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చి 2 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శ్రీ కృతి కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు లలిత దేవి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది . బ్రహ్మాంజలి, దశావతార శబ్దం, కొలువైతివారంగా సాయి, దేవా దేవా భజే, తీరు తీరు జవరాల, చంద్ర చూడ, జాలరులు కురియగా, వక్రతుండ మహాకాయ, జంజాత శబ్దం, అయిగిరి నందిని, గణేష్ స్తుతి, ఒకపరి కొకపరి, స్వరం, మొదలైన అంశాలను విద్య, కౌశిక, నీలిమ, రుత్విక, ప్రణీత, యశ్విత , చైత్ర, నిహారిక, తనుశ్రీ, తన్వి శ్రీ, రేష్మ, జశ్విత, అక్షయ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



## గ్రంథాలయమే-దేవాలయము గ్రంథాలయం ప్రారంభోత్సవానికి ఆహ్వానం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 2 ( తెలంగాణ పత్రిక )సోమవారం ఉదయం 10 గంటలకు హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ప్రత్యేక కృషితో హబ్సిగూడ వీధి నెంబర్ 8 గాంధీ గిరిజన బస్తి కమ్యూనిటీ హాల్ లో



గ్రంథాలయం ప్రారంభోత్సవం నకు ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చైతన్య హరీష్ పాల్గొంటారు, కావున అందరు పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా కానావత్ రాజు తెలియజేశారు,

# మాతృశ్రీ నగర్ 5కె రన్ అండ్ ఫన్ కార్యక్రమంలో పాల్గొన్న, మాజీ పార్లమెంట్ సభ్యులు

**- శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చ్ 02, (తెలంగాణ పత్రిక)శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ , మాతృశ్రీ నగర్ లో నిర్వహించిన 5కె రన్ అండ్ ఫన్ కార్యక్రమంలో జె.కే ఇన్ఫ్రా ఎలైట్ ఛైర్మెన్ పట్టాభిరాం గారి ఆహ్వానం మేరకు మాజీ పార్లమెంట్ సభ్యులు గరికపాటి రామ్మోహనరావు గారితో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి, అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని , రోజు మనం ఒక గంట రన్నింగ్ లేదా వ్యాయామం చేయడానికి కేటాయించాలని కోరారు, మనం ఎంత ఆరోగ్యం గా ఉంటే అంత చురుకుగా పని చేయగలమని , ఈ కార్యక్రమం గత 4 నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న కాలనీ వాసులకు అభినందనలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మాదాపూర్ కంటేస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్ , డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్



నాయకులు ప్రభాకర్ రావు, కోటేశ్వర రావు, గణేష్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీను, విజయేందర్, కిరణ్, ప్రసాద్,కాలనీ వాసులు వేల సంఖ్యలో పాల్గొన్నారు..

# అవోపా నూతన అధ్యక్షునిగా అకినపల్లి శ్రీనివాస్ ఎన్నిక

హుజురాబాద్ మార్చి 02 (తెలంగాణ పత్రిక) కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఆదివారం రోజున అవొపా సర్వసభ్య సమావేశం అధ్యక్షులు కే. ఆర్. వి నర్సన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అవొపా రాష్ట్ర,జిల్లా ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే రెండు సంవత్సరాల గాను నూతన అధ్యక్షున్ని కి ఎన్నికలు నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో అకినపల్లి శ్రీనివాస్ ని స్థానిక అవొపా నాయకుల, సభ్యుల అభిప్రాయం మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అకినపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రెండు సంవత్సరాలకు అధ్యక్షులుగా ఎందుకున్న అవొపా నాయకులకు, సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో అవొపా సంఘ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర



సలహాదారు గంజిస్వరాజ్ బాబు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ నారాయణ, జోనల్ ట్రెజరర్ బచ్చు రమేష్, కరీంనగర్ జిల్లా అవొపా ఆధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత ఈశ్వర్ ప్రసాద్,జమ్మికుంట అవొపా సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఉప్పల్ డివిజన్‌కు భారీగా నిధులు..





**- రూ.99లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**
**- కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 2 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.ఉప్పల్ డివిజన్ లోని రామంతాపూర్ టీవీ కాలనీ, శ్రీరమణపురం కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.శ్రీరమణపురం ,టీవీకాలనీలలో సీసీ రోడ్ల మరామ్మతులకు రూ.99లక్షలనిధులు మంజూరు చేయించి రెండు కాలనీ ల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి ఆయా కాలనీవాసులకు అంద చేశారు.కార్యక్రమంలో టీవీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సత్తి రెడ్డి, శ్రీరమణపురం అధ్యక్షులు యాదగిరి లూకాస్ ,రాఘవేందర్,భవాని రఘువీర్ ఇందుమతి ,కవిత ,కె న్ చారి ,ఉమా మహేశ్వర్ రావు ,సంతోష్ ,లుద్ రెడ్డి పాండు ,అదంకి యాదగిరి ,పూస శ్రీనివాస్ రాజు ,సాయి బాబా ,ఏ శ్రీనివాస్ ,లింగ స్వామి యాదవ్ పాల్గొన్నారు

# ఐస్ క్రీమ్ పార్లర్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చి 2 ( తెలంగాణ పత్రిక ) డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని కమలా నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐస్ క్రీమ్ పార్లర్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ సందర్భగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి గారు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, మాజీ డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట మార్చి 02 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలం జి ఆర్ బి ఏసి ఫంక్షన్ హాల్ జర్నీబావి లో ఖానాపురం మండలం మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు - సావిత్రి దంపతుల కుమార్తె సాయి రసజ్ఞ - అఖిల్ దంపతుల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి .ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,టిపిసిసి సభ్యులు డివిజన్ నాయకులు మండల లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

**- వలిగొండ మండలం బిజెపి పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 2. అభిమానుల శు భాకాంక్షలు వెల్లువ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఏకే ప్యాలస్ లో ఫ్లెక్సీలు కట్ అవుట్ లు కట్టి వారి అభిమానాన్ని చాటుకున్నారు ఆదివారం భారతీయ జనతా పార్టీ శ్రేణులు అభిమానులు మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ను శాలువాతో సన్మానించి వారి సమక్షంలో కేక్ తినిపించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు పార్టీ శ్రేణులు అభిమానులు వలిగొండ మండలం బిజెపి పార్టీ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బూర మాట్లాడుతూ ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు, తన పుట్టినరోజున అన్నదానం పండ్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షు లు ఊట్కూరు అశోక్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బిజెపి పార్టీ ఎక్స్ పార్లమెంటు మెంబర్ బందారపు లింగస్వామి గౌడ్, మాజీ నేషనల్ కౌన్సిల్ నెంబర్ దంతూరి సత్తయ్య గౌడ్, జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్,మండల నాయకులు కొత్త రామచంద్రు మైసొల్ల నరసింహ, బచ్చు శ్రీనివాస్, వివిధ మండలాల మండల అధ్యక్షులకు పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు,



# జనం సమస్యలే కాదు సంక్షేమంలోనూ ముందుంటారు





**- కాప్రా ప్రెస్ క్లబ్ ను అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 2 ( తెలంగాణ పత్రిక )ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకొస్తూ పరిష్కారం మార్గం చూస్పిస్తున్న కాప్రా ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు వారి కుటుంబాల సంక్షేమంలోనూ ముందున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిభిరాన్ని ఆయన స్థానిక ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, సింగిరెడ్డి దన్ పాల్ రెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. జన చైతన్య కార్యక్రమాలతో పాటు జర్నలిస్టుల కుటుంబాలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం గ్రేటర్ హైదరాబాద్ లోనే ఆదర్శంగా ఉందని పేర్కొన్నారు. తన వంతుగా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ సబ్ ఇన్స్పెక్టర్ రాములు, చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎం పల్లి పద్మారెడ్డి, నాయకులు కాసం మైపాల్ రెడ్డి, బొజ్జ రాఘవరెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ కుమారస్వామి,రహీం కొండూరి మురళి పంతులు ఏనుగు సీతారాంరెడ్డి,గగన్, గంప కృష్ణ, మొగిలి రాఘవరెడ్డి కాప్రా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టి 10 క్రికెట్ లో రాష్ట్రస్థాయి ప్రథమ స్థానం పొందినపెబ్బేరు మోడల్ స్కూల్ జట్టు

పెబ్బేరు మార్చి 02( తెలంగాణ పత్రిక)మూడు రోజులపాటు మేడ్చల్ జిల్లా ఇ.సి.ఐ.ఎల్ లో జరిగినటువంటి టీ 10 అండర్ 16 క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ మ్యాచ్ కామారెడ్డి పై మొదట బ్యాటింగ్ ఎంచుకున్న వనపర్తి జట్టు 10 ఓవర్లలో 108 రన్స్ చేయగా రెండవ ఇన్నింగ్స్ లో కామారెడ్డి 50 రన్స్ కి అల్ అవుట్ కావడం వల్ల 58 పరుగుల తేడాతో వనపర్తి జిల్లా జట్టు ఘన విజయం సాధించింది . తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మామిడి శ్రీధర్ , కోశాధికారి సందీప్, చేతులమీదుగా ట్రోఫీ నగదు బహుమతి 30000 రూపాయలు అందుకోవడం జరిగింది.మోడల్ స్కూల్ ఫిజికల్ డెట్కరెక్టర్ కమలాకర్ , కోచ్ లు మనోహర్ ,శంకర్, క్రికెట్ జట్టులోని విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి



నరేశ్ కుమార్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర ఏర్పాట్లు పరిశీలన చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు

తెలంగాణ పత్రిక, వేములపల్లి మార్చి 2:ఆమనగల్లు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాలు మార్చి 12 నుండి 14 వరకు జాతర నిర్వహిస్తున్నట్లు చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లను ఆదివారం నాడు చైర్మన్ దేవాలయ ప్రాంగణాన్ని పరిశీలించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు.వారి వెంట మాజీ ఉపసర్పంచ్ కోల సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బంటు చొక్కయ్య గౌడ్,మెరుగు జానీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోల మల్లయ్య విజయ్,దేవాలయ ధర్మకర్త వాకిటి బిక్షం, కొండ సాయి, గోపి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీజీఎస్సీ సిడిసి మాజీ చెర్మెన్ వై నరోత్తం

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(మార్చ్ 2)జహీరాబాద్ పట్టణంలోని పాండురంగ వీధిలో ఈ రోజు జరిగిన ఉమామహేశ్వర పాండురంగ కళ్యాణమహోత్సవం ఆర్యవైశ్య భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీజీఎస్సి సిడిసి మాజీ చెర్మెన్ వై.నరోత్తం గారు



## ప్రతి స్వేరో కుటుంబానికి
# అండగా ఉంటా

**- కడుపు చల్ల కార్యక్రమం రేపటి తరానికి దిక్సూచి**
**- స్వేరో ఆత్మీయ పలకరింపులో పాల్గొన్న డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్**



పెన్ పహాడ్ మార్చి 02,తెలంగాణ పత్రిక :నాతో అడుగులు అడుగై పేద విద్యార్థుల ఉన్నతమైన చదువుల కోసం పోరాడుతున్న ప్రతి ఒక్కరు స్వేరో నెట్వర్క్ లో భాగమైన గురుకుల తల్లిదండ్రుల కుటుంబాలకు అండగా ఉంటానని స్వేరో నెట్వర్క్ వ్యవస్థాపకులు సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ (రిటైర్డ్ ఐపీఎస్) అన్నారు. ఆదివారం పెన్ పహాడ్ మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన గురుకుల తల్లిదండ్రుల కమిటీ రాష్ట్ర నాయకురాలు పల్లె పంగు రాణి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా స్వేరో అనుబంధ సంఘమైన గురుకుల తల్లిదండ్రుల సూర్యాపేట జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడు బొల్లికొండ వీరస్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాణి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... రాణి గురుకుల తల్లిదండ్రుల కమిటీలో కొనసాగుతూ గురుకులాల అభివృద్ధికి అనేక ఉద్యమాలు చేశారని పేర్కొన్నారు. ఈ స్వేరో నెట్వర్క్ లోకి ఎంతోమందిని భాగస్వాములు చేయడానికి అహర్నిశలు కృషి చేశారని ఆమె సేవలను గుర్తు చేశారు. అలాంటిది ఈరోజు ఆమె మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆమె ఇద్దరు బిడ్డలకు స్వేరో నెట్వర్క్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. స్వేరో చరిత్రలో గొప్ప నియమం ఈ కడుపు చల్ల కార్యక్రమమని కల్లు సీసా లతో,, మందు బాటిల్లతో కాదు పాలు,పండ్ల రసాలతో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేయడం రేపటి తరానికి చక్కటిదిక్సూచి అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా ఏర్పాటు చేసిన సూర్యాపేట జిల్లా కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆధ్వర్యంలో సేకరించిన సుప్రీం స్వేరో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్సమక్షంలో రాణి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వేరో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మామిడాల ప్రవీణ్ కుమార్, చీఫ్ కన్వీనర్బల్గూరి దుర్గయ్య, స్వేరోరాష్ట్ర అధ్యక్షుడు చిలక బత్తిని వీరన్న, తల్లిదండ్రుల కమిటీ జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నరసయ్య, రాష్ట్ర నాయకులు దాసరి శ్రీను, మాతంగి రాములు, జాన్ కుమార్, కొండగడుపుల ఎల్లయ్య, ఆకారపు భాస్కర్, చెరుకుపల్లి లక్ష్మణ్,మర్రి శోభ, ఎలిజబెత్, నకిరేకంటి వెంకట్, దారమల్ల ప్రకాష్, చెడుపంగు నాగార్జున, మంద సుజాత,రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి అధిక సంఖ్యలో కమిటీ సభ్యులు పాల్గొని రాణి కి నివాళులర్పించారు.



## పదవి విరమణ పొందిన
# జవాన్ కు ఘన స్వాగతం
## శాలువాతో సన్మానించిన ఇంటర్ బ్యాచ్

**తెలంగాణ పత్రిక జగిత్యాల జిల్లా మార్చ్ 02:**
జై జవాన్ జై కిసాన్ అంటూ అన్నం పెట్టే రైతును దేశానికి రక్షణగా నిలిచిన జవానును గౌరవిస్తారు. కుటుంబాన్ని విడిచి దేశ రక్షణ కోసం చలి వాన ఎండ ఇవేమి లెక్క చేయకుండా ఎలాంటి ప్రతికూల వాతావరణం లోనైనా దేశం కోసం పనిచేసే త్యాగశీలలు జవాన్లు కుటుంబానికి దూరంగా ఉంటూ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకోసం పనిచేసే సైనికులు అంటే ఎవరికైనా అంతులేని గౌరవమే అలాంటి ఓ సైనికుడికి గ్రామస్తులు, తోటి మిత్రులు ఊహించని విధంగా స్వాగతం పలికారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతిక పెల్లి గ్రామానికి చెందిన బూరుగు జలపతి 20 ఏళ్ల పాటు దేశ రక్షణకోసంపనిచేసి ఉద్యోగ విరమణ తర్వాత గ్రామంలో అడుగు పెట్టిన జలపతికి డప్పు వాయిద్యాలు మధ్య ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జలపతి మాట్లాడుతూ దేశ సేవ చేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి



ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బతిక పెల్లి గ్రామస్తులు కుటుంబ సభ్యులు స్నేహితులు ప్రజలు పాల్గొన్నారు.

## 2005-2006 - పూర్వ విద్యార్థుల
# ఆత్మీయుల సమ్మేళనం


గొల్లపల్లి మార్చ్2: (తెలంగాణా పత్రిక):
గొల్లపల్లి మండల కేంద్రంలో 2005-2006 సంవత్సరంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పట్టణంలోని రెడ్డి సంఘ భవనంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని వారు పాఠశాలలో చదువుకున్న చిన్ననాటి జ్ఞాపకాలని గుర్తుచేసుకుని ఒకరికి ఒకరే ఆ లింగనం చేసుకొని ప్రస్తుత పరిస్థితులని అడిగి తెలుసుకు న్నారు.అనంతరం వారి తోటి మిత్రుడు మారం రఘుపతి ఇటీవల మృతి చెందగా తన కుటుంబానికి వారి వంతుగా31,000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారుఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు శ్రీనివాస్ ప్రశాంత్, నాగరాజు, ఉమాదేవి, విద్యార్థులు, సజ్జనపు రవి, నేరెళ్ల మునిందర్,గాలిపెల్లి చోలేశ్వర్ అంకం



మహేష్,పసులేటి సంపత్ ,జక్కుల శ్రీనివాస్ , వేల్పుల రాము, నేరెళ్ల మహేష్,ముద్దం తిరుపతి,గుండా గంగదర్,పాల్గొన్నారు.

## ఏడాది ముందే నుంచి
# ఎన్నికల హడావిడి


చెన్నై, ఫిబ్రవరి 28: తమిళనాట ఎన్నికలకు ఏడాది సమయం ఉంది.. అయితే అక్కడ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్ గా మారాయి.. ముగ్గురు బడా సినీ హీరోల వైఖరి ఇందుకు ప్రధాన కారణం.. సూపర్ స్టార్ రజనీకాంత్, విభిన్న కథానాయకుడు కమల్ హసన్, మాస్ హీరో విజయ్? ఈ ముగ్గురు ఒక్కో దారిలో ఉండడం ఇప్పుడు అక్కడ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్ గా మారడానికి కారణం అయ్యాయన్న టాక్ వినిపిస్తోంది. తమిళనాట రాజకీయాలను సినీ పరిశ్రమను వేరు చేసి చూడలేం. దశాబ్దాలుగా అక్కడ రుజువైన అనుభవాలెన్నో? డీఎంకేని దశాబ్దాలుగా బలమైన పార్టీగా నడిపిన శక్తిగా చెప్పబడే దివంగత కరుణానిధి మొదలు.. అంతటి కరుణానిధి తో విభేదించి సొంత పార్టీని స్థాపించి సక్సెస్ కొట్టిన అప్పటి సంచలన హీరో ఎం.జి.రామచంద్రన్.. కీలక బాధ్యతలు చేపట్టిన జయలలిత ఎంజీఆర్ మరణానంతరం పార్టీని లీడ్ చేసి దశాబ్దాన్నరకి పైగా పార్టీని సక్సెస్ చేయగలిగారు.. ఆ తర్వాత నటుడు విజయ్ కాంత్ కూడా పార్టీని స్థాపించి కొంతమేర తన ప్రభావం చూపగలిగారు.. అయితే దశాబ్దాలుగా సూపర్ స్టార్ రజినీకాంత్ కూడా నేరుగా రాజకీయాల్లోకి వస్తారని బలమైన చర్చ జరిగిన ఆయన మాత్రం రాజకీయాల్లోకి రాలేదు. 90వ దశకంలో డీఎంకేకి రజనీకాంత్ మద్దతు ఇచ్చిన సమయంలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది.. 2011లో రజనీకాంత్ ఏడీఎంకేకి ఓటు వేస్తూ ఉన్న దృశ్యాలు నిమిషాల్లో వైరల్ గా మారాయి.. ఆ ఎన్నికల్లో తన మద్దతు జయలలిత నేతృత్వంలోని ఏడీఎంకేకు ఇచ్చారన్న సంకేతాలు వెళ్లాయి.. అయితే రాజకీయంగా జయలలితతో నేరుగా రజనీకాంత్ కు ఎప్పుడూ విభేదాలు మాత్రమే చూసిన సందర్భాలు అనేకం ఉన్నాయి.. ఇద్దరి మధ్య చెప్పలేనంత వైరం అనేది ఎప్పుడు ఉండనే ఉండేది.. అవి తమిళనాడు మొత్తం



తెలిసిన విషయమే.. 2017లో రజనీకాంత్ పొలిటికల్ ఎంట్రీ దాదాపు ఖాయమని వార్తలు వచ్చాయి అభిమానులతో వరుస సమావేశాలు కూడా జరిగాయి.. కానీ ఉన్నటువంటి రాజకీయాల్లోకి రావడం లేదని ఆయన ప్రకటించిన పరిస్థితిని కూడా చూశాం..రజనీకాంత్ రాజకీయాల్లోకి రావడం లేదన్న ప్రకటన తర్వాత విజయ్ రాజకీయాల్లోకి వస్తారని చర్చ జరిగింది.. ఆ తర్వాత ఆయన రాజకీయాల్లోకి రావడమూ జరిగింది. నటుడు విజయ్ ఏర్పాటు చేసిన టీవీకె సొంతంగా కూటమిని ఏర్పాటు చేస్తుందా లేదా ఉన్న బలమైన పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తుందా అన్నది ప్రస్తుతానికి క్లారిటీ లేదు.. కానీ మొత్తానికైతే మాత్రం రాజకీయాల్లో తానేంటో చూపించాలన్న కసితో మాత్రం విజయ్ రాజకీయం చేస్తున్నట్టు తాజా పరిస్థితులు చెబుతున్నాయి.ఇక విజయ్ కంటే ముందే పార్టీని స్థాపించిన నటుడు కమలహాసన్ 2021లో పోటీ చేసి సత్తా చాటలేదు..


## రోజులో నీళ్లను అసలు ఏ సమయంలో
# తాగితే మంచిదో తెలుసా..?

మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వేళకు భోజనం చేయడంతోపాటు ఆహారంలో అన్ని పోషకాలు ఉండేలా చూసుకోవాలి. అలాగే రోజూ వ్యాయామం చేయాలి. కచ్చితంగా తగినన్ని గంటలపాటు నిద్రించాలి. అలాగే రోజుకు తగినన్ని నీళ్లను కూడా తాగాల్సి ఉంటుంది. సాధారణంగా మనం చలికాలంలో తక్కువ నీళ్లను తాగుతాం. ఎండకాలంలో శరీరం వేడిగా మారుతుంది కనుక నీళ్లను ఎక్కువగా తాగుతాం.
అయితే వాస్తవానికి రోజులో ఏ సమయంలో నీళ్లను ఎక్కువగా తాగాలి, ఎప్పుడు తక్కువగా తాగాలి.. అసలు ఏ సమయంలో నీళ్లను తాగితే మంచిది.. అన్న వివరాలను ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆ వివరాలను తెలుసుకుందాం.
%ఉదయం పరగడుపునే..: రాత్రి నుంచి ఉదయం వరకు శరీరానికి నీరు లభించదు. ఎందుకంటే మనం నిద్రిస్తూ ఉంటాం. కనుక శరీరానికి పెద్ద మొత్తంలో నీరు ఉదయం అవసరం అవుతుంది. కాబట్టి నిద్రలేచిన వెంటనే 1 లీటర్ నీళ్లను తాగాలని చెబుతున్నారు. 1 లీటర్ నీళ్లను ఒకేసారి తాగలేకపోతే కాస్త విరామం ఇచ్చి తాగవచ్చు. దీంతో మనకు రోజుకు కావల్సిన నీటిలో దాదాపుగా 30 శాతం నీరు ఉదయమే లభిస్తుంది. అయితే ఉదయం గోరు వెచ్చని నీళ్లను తాగితే ఇంకా మంచిది. దీంతో శరీరంలో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. ముఖ్యంగా మలబద్ధకం సమస్యతో బాధపడుతున్న వారు ఉదయం పరగడుపునే గోరు వెచ్చని నీటిని తాగితే ఆ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. జీర్ణాశయం, పేగులు శుభ్రంగా మారుతాయి.
గోరు వెచ్చని నీరు మేలు..: ఉదయం పరగడుపునే గోరు వెచ్చని నీళ్లను తాగడం వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది.



జీవక్రియలు సరిగ్గా నిర్వహించబడతాయి. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరిగిపోతుంది. అధిక బరువు తగ్గుతారు. ఉదయం నీళ్లను తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది.

## విశ్వంభర రిలీజ్ మీద
# వీడని సస్పెన్స్..?




సినిమా ఇండస్ట్రీలో రాణించడం అంటేఅంత ఆషామాషీ వ్యవహారమైతే కాదు. అహర్నిశలు కష్టపడుతూ వచ్చిన అవకాశాన్ని వాడుకుంటూ ముందుకు దూసుకెళ్లిన వాళ్ళు మాత్రమే ఇక్కడ మెగాస్టార్లుగా వెలుగొందుతారు. అలా కాకుండా ఏదో టైమ్ పాస్ కోసం ఇండస్ట్రీకి వచ్చినవాళ్లు ఎంత తొందరగా అయితే వస్తారో అంతే తొందరగా ఇండస్ట్రీ నుంచి ఫేడ్ అవుట్ అయిపోతూ ఉంటారని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు తెలుగు సినిమా ఇండస్ట్రీలో మెగాస్టార్ చిరంజీవి కి చాలా మంచి గుర్తింపైతే ఉంది. ఆయన చేసిన సినిమాలన్నీ భారీ విజయాలను సాధించడమే కాకుండా ఇప్పటివరకు ఆయన సాధించిన విజయాలు ఒకెత్తయితే ఇకమీదట చేయబోయే సినిమాలు మరోకెత్తుగా మారబోతున్నాయి. ఇక ఇప్పటికే ఆయన వశిష్ట డైరెక్షన్ లో చేసిన విశ్వంభర భారీ విజయాన్ని సాధిస్తుందంటూ ఫాన్స్ అందరు పండగ చేసుకుంటున్నారు. మరి ఇలాంటి సందర్భంలోనే ఇండియన్ సినిమా ఇండస్ట్రీ మొత్తం ఇప్పుడు విశ్వంభర సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పాన్ ఇండియా సినిమాగా రాబోతున్న ఈ సినిమా దాదాపు 150 కోట్ల బడ్జెట్తో తెరకెక్కింది. మరి ఇలాంటి సందర్భంలో ఈసినిమా దాదాపు 500 కోట్ల వరకు కలెక్షన్స్ ను కొల్లగొడుతుందనే అంచనాలైతే ఉన్నాయి. మరి దానికి తగ్గట్టుగానే మెగాస్టార్ చిరంజీవి చేస్తున్న ఈ సినిమా ఏ మేరకు రాణిస్తుంది. తద్వారా ఆయన ఈసినిమాతో ఎలాంటి క్రేజ్ని మూట గట్టుకోబోతున్నాడనేది కూడా తెలియాల్సి ఉంది.అయితే ఈ సినిమాని మొదట మే తొమ్మిదోవ తేదీన రిలీజ్ చేస్తున్నాం అంటూ మేకర్స్ అనౌన్స్ చేసినప్పటికీ, ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా అనుకున్న డేట్ కి తీసుకు వచ్చే విధంగా కనిపించడం లేదట...!

# తల్లికాబోతున్న కియారా




హీరోయిన్ కియారా అద్వానీ, నటుడు సిద్ధార్థ్ మల్హోత్రా దంపతులు గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు పరోక్షంగా వెల్లడించారు. బేబీ సాక్స్‌ను చేతుల్లో పట్టుకున్న ఫొటోను ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. "మా జీవితానికి సంబంధించిన అద్భుతమైన బహుమతి త్వరలో రానుంది" అని ఇన్‌స్టాగ్రామ్ వేదిక పోస్ట్ చేశారు. దీనికి బేబీ ఎమోజీని జత చేశారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందిస్తూ స్టార్ కపుల్‌కు అభినందనలు తెలుపుతున్నారు. రకుల్, కరీనా కపూర్, నేహా ధూపియా, ఏక్తా కపూర్ కియారా దంపతులకి శుభాకాంక్షలు తెలిపారు. 'షేర్షా' సినిమా కోసం తొలిసారి వీరిద్దరూ కలిసి నటించారు. ఆ సినిమా చిత్రీకరణ సమయంలోనే స్నేహం ఏర్పడింది. కొంతకాలానికే అది ప్రేమగా మారడంతో కుటుంబ సభ్యుల సమక్షంలో 2023 ఫిబ్రవరి 7న పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత కూడా వీరిద్దరూ సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. కియారా అద్వానీ నటించిన 'గేమ్ ఛేంజర్' సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## ఘనంగా ప్రముఖ సంగీత దర్శకుడు మల్లిక్ పుట్టిన రోజు వేడుకలు



ధర్మసాగర్ మార్చి2 (తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఆదివారం ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ సంగీత దర్శకుడు మల్లిక్ ఎం వీ కే పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మల్లిక్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని పుట్టిన రోజు శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ మల్లిక్ ఎంవికే వీరాభిమాని బేరే మధుకర్ సెక్రటరీ మధు పెండం వస్ ప్రసిడెంట్ మొగిలి శ్రీరమేష్ బీసా సంపత్ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఉన్న లోపాలను సవరించి అన్ని కులాలకు న్యాయం చేయాలి

**- ఈ నెల 14 న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక**

**- సూర్యాపేట జిల్లా కేంద్రంలో డప్పుల తో మహా ప్రదర్శన**



సూర్యాపేట జిల్లా బ్యూరో, మార్చి 02 (తెలంగాణ పత్రిక ):సూర్యాపేట జిల్లా బాబు జగ్జీవన్ రావు భవన్ లో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల సూర్యాపేట జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఎంఎస్పి పి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న మాదిగ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కో-ఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ ఎం ఎస్ పి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ గార్లు హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఎస్సీలలో ఉండే 59 ఉపకులాలకు సామాజిక న్యాయం జరగలేదు అట్టి నివేదికలో ఉన్న లోపాలను సవరణ చేసి అన్ని కులాలకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని వారి వారి జనాభా తామాషా ప్రకారం వాటా కేటాయించాలని విజ్ఞప్తి చేస్తూ అదే విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పర్యటనలో భాగంగా ఈనెల 14 న సూర్యాపేట జిల్లా కేంద్రంలో డప్పుల తో నిర్వహించబోయే మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కొరకై సూర్యాపేట జిల్లాలోనీ ప్రతి గ్రామం నుండి మాదిగ బిడ్డలు ప్రతి ఒక్కరు డప్పును చంకన వేసుకొని రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, సూర్యాపేట నియోజకవర్గం కోఆర్డినేటర్స్ ఎర్ర వీరస్వామి మాదిగ, ఎం జె ఎఫ్ జిల్లా నాయకుల ఒగ్గు విశాఖ, కొండపల్లి ఆంజనేయులు మాదిగ, గంట బిక్షపతి మాదిగ, మాదాసు గోపి మాదిగ, వినోద్ మాదిగ,బొడ్డు విజయ్ మాదిగ, బచ్చలకూరి ప్రసాద్ మాదిగ, మొలుగురి రాజు మాదిగ, హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు బయ్యారపు రవీంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట టౌన్ అధ్యక్షులు బొజ్జ వెంకన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ, సూర్యాపేట రూరల్ మండల అధ్యక్షులు తాటిపాముల నవీన్ మాదిగ, చివ్వేంల మండల అధ్యక్షులు కొంగల సతీష్ మాదిగ, తదిరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి రమణ

కామారెడ్డి, మార్చి 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి పట్టణంలోని గాంధీ నగర్లో గల ఆర్యవైశ్య అభివృద్ధి సంఘం లో ఆదివారంఎన్నికల అధికారులు మోటూరి పురుషోత్తం, చాట్ల లింగం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య అభివృద్ధి సంఘం అధ్యక్షులుగా సిద్ధంశెట్టి రమణ, ప్రధాన కార్యదర్శి నంగులూరి వెంకటేశం, కోశాధికారి శిల వెంకట రాజయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య అభివృద్ధి సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి రమణ, ప్రధాన కార్యదర్శి నంగునూరి వెంకటేశం, కోశాధికారి వెంకట రాజయ్య మాట్లాడారు రెండు సంవత్సరాలుగా ఆర్యవైశ్య అభివృద్ధి సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆర్యవైశ్య అభివృద్ధి సంఘ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. మా మీద నమ్మకముతో మమ్ములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మా వంతుగా సహాయ సహకారం చేస్తామని తెలిపారు. నిరుపేద ఆర్యవైశ్య సంఘం కుటుంబ సభ్యులకు తోడ్పాటు అందిస్తామని, పైన అంతస్తు కూడా సంఘ సభ్యుల సహకారంతో కట్టిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సునీల్ కుబ్బ, వెంకట రాజం, తృప్తి అనిల్, కాముని సందీప్, కస్వా శ్రీనివాస్, పప్పుల సోమశేఖర్, ఆర్యవైశ్య అభివృద్ధి సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## మల్కపేట రిజర్వాయర్ నుండి నీటి విడుదలకు ఒప్పుకున్న ప్రభుత్వం

ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక/మార్చి 2 మలకపేట రిజర్వాయర్ నుండి 9వ ప్యాకేజీ కింద నీటి విడుదలకు ప్రభుత్వం అంగీకరించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య ఆదివారం తెలిపారు ఈమేరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 9వ ప్యాకేజీ కెనాల్ ద్వారా వచ్చే నీటికి ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్పూర్ రాజన్నపేట దేవుని గుట్ట రాచర్ల గొల్లపల్లి తిమ్మాపూర్ బాక్రుపల్లె గ్రామాలలో వరి పంటకు ఈ నీటి వలన పంట పండుతుంది ఈ గ్రామాలలో వరి పంట వేసి బోర్ల లో నీటి శాతం తగ్గి ఎత్తి పోవటంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు దిగులు చెందటం జరిగిందన్నారు ఇప్పటికే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి రెండుసార్లు నీటిని విడుదల చేయించారు కానీ మనకు మలకపేట రిజర్వాయర్ లో నీరు డెడ్ స్టోరేజ్ కి చేరడంతో నీరు నిలిచిపోయిందన్నారు కానీ మధ్య మానేరు నుండి 0.5 టీఎంసీల నీటిని మల్కపేట రిజర్వాయర్కు ఎత్తిపోతల ద్వారా తరలించి రైతులను ఆదుకోవాలని ప్రయత్నంలో సోమవారం నుండి నీటి విడుదలకు భారీ నీటిపారుదల శాఖ అధికారులు ఆదివారం నుండి పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు గత మూడు రోజుల నుండి ప్రభుత్వ విప్ శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో చర్చించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడంతో నీటి విడుదలకు అధికారులకు ఆదివారం ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు ఈ నీటిని వినియోగించుకొని రైతులు ఎండిపోతున్న వరి పొలాలను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి రైతుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ డైరెక్టర్ మిండేటి శ్రీనివాస్ యాదవ్ నాయకులు ఎడ్ల రాజ్ కుమార్ ఎండి హైమద్ పాల్గొన్నారు

## కీర్తిశేషులు నూకల వీర రాఘవమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టు మురళి నాయక్.

కొత్తగూడెం ఆర్ సి మార్చి 2 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం లో కాంట్రాక్టర్ కాలనీలో నివాసముంటున్న, పాల్వంచ పట్టణ అధ్యక్షులు, నూకల రంగారావు మాతృమూర్తి అయిన నూకల రాఘవమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ నాయకులు, బట్టు మురళి నాయక్, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి అడుగుజాడల్లో వారి కుటుంబంతో పాటు మేము కూడా నడవాలని, ఆ దేవాది దేవుని వేడుకొనుచున్నాను, ఈ యొక్క కార్యక్రమంలో, కొమ్మవరపు ఆదాము, మిల్లేటి గణేష్, తదితరులు పాల్గొన్నారు. రేపు జరగబోయే దశదినకర్మలో పార్టీలకు అతీతంగా పాల్గొని, మా తల్లి గారైన నూకల రాఘవమ్మను వీడ్కోలు చెప్పాలని, ఆమె ఆశలకు అనగా పనిచేయాలని, ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాము, ఈ యొక్క కార్యక్రమానికి, రాజకీయ ప్రముఖులు నాయకులు, కార్యకర్తలు, బంధువులు, కర్షకులు అందరు కూడా, ఆహ్వానిస్తున్నాము, ఇదే మా ఆహ్వానము,



## మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడుకు జన్మదిన శుభాకాంక్షలు

**- బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ సంగెం గ్రామం**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 2. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఏకే ప్యాలస్ లో ఫ్లెక్సీలు కట్ అవుట్ లు కట్టి వారి అభిమానాన్ని చాటుకున్నారు ఆదివారం భారతీయ జనతా పార్టీ శ్రేణులు అభిమానులు మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ను శాలువాతో సన్మానించి వారి సమక్షంలో కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు పార్టీ శ్రేణులు అభిమానులు వలిగొండ మండలం బిజెపి పార్టీ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బూర మాట్లాడుతూ ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు, తన పుట్టినరోజున అన్నదానం పండ్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షు లు ఊట్కూరు అశోక్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బిజెపి పార్టీ పార్లమెంటు మెంబర్ బందారపు లింగస్వామి జిల్లా నాయకులు దంతూరి సత్తయ్య గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల తానేష్ గౌడ్,మండల నాయకులు కొత్త రామచంద్రు మైసొల్ల నరసింహ, బచ్చు శ్రీనివాస్, వివిధ మండలాల మండల అధ్యక్షులకు పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు,



## జక్రాన్ పల్లి విమానాశ్రయం ఏర్పాటు చేయాలి


**- ఆర్మూర్ ఎమ్మెల్యే**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-02 హైదరబాద్ లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి మరియు కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ను ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మర్యాదపూర్వకంగాకలవడం జరిగింది.నిజామాబాద్ జిల్లాలోని జక్రాన్ పల్లి లో నూతన విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయాలని గతంలో పంపిన ప్రతిపాదనలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని విమానాశ్రయ ఏర్పాటు వల్ల చుట్టూ పక్కల ప్రాంతాలు అభివృద్ధి తో పాటు తెలంగాణ విశ్వ విద్యాలయం,బాసర ట్రిపుల్ ఐటి కి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని కోరడం జరిగింది.ఈ విమానాశ్రయ ఏర్పాటు వల్ల ఉత్తర తెలంగాణ లో పారిశ్రామిక రంగం , ఉద్యోగ రంగం మరియు వ్యవసాయ రంగం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతుందని వివరించడం జరిగింది.



## చిలుకానగర్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం ప్రతిష్ఠత కోసం పూర్తిస్థాయి కార్యవర్గం నియామకం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 2 ( తెలంగాణ పత్రిక ) చిలుకానగర్ క్రిష్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్య సలహాదారులైన రెవ. కే. జేమ్స్ రాజ్ సమక్షంలో కార్యవర్గం పటిష్టపరిచేందుకు సమావేశం నిర్వహించారు. చిలుకానగర్ క్రైస్తవ సమాధుల స్థలం విషయంలో విస్తృతంగా చర్చించారు. ఈ సమాధుల స్థలం దాదాపుగా నిండిపోయినది. సమాధుల స్థల పరిరక్షణకై అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానించారు. ఈ సందర్భంగా పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. కార్యవర్గంలో ముఖ్య సలహాదారులుగా రె. కెవ. జేమ్స్, రెవ. కె. కిరణ్ కుమార్, రెవ. పీటర్పాల్ మేళ్ళ, రెవ. జి. సురేష్ , చైర్మన్ వి.ఆర్. స్వర్ణలత , వైస్ చైర్మన్ పల్లాటి ఇస్సాక్ , ప్రెసిడెంట్ వి.బి. నర్సింహ్మా , వైస్ ప్రెసిడెంట్ యం. సాయిలు, జి. గణేష్, వీ.ఆర్. నవీన్ , ప్రధాన కార్యదర్శి మారపాక పాల్ నాగయ్య , జాయింట్ సెక్రట్రీలు యం. సంపత్ కుమార్, సి. హెచ్. రాజు, డి. సుందర్ రాజ్ , కోశాధికార్లు పల్లాటి డేవిడ్, సురపంగ శ్యామ్ , కార్యనిర్వాహకులు వడ్డేపల్లి వెంకటేష్, కె. ఫ్రాన్సిస్, ఆర్. ప్రేమ్ కుమార్, జి. భరత్, వీ.ఆర్. పృధ్వీ, కార్యవర్గ సభ్యులు పల్లాటి ఆదాం, సుక్క హరిబాబు, యం. అశోక్, కె. దయాకర్, జి. సామేల్, డి. ఎహెజ్కేల్ తదితరులు కొనసాగుతారని తీర్మానించారు.



## కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎంపీ సురేష్ షెట్కర్ మాజీ మంత్రి డాక్టర్ ఎ చంద్రశేఖర్

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(మార్చ్ 2)జహిరాబాద్ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం వారు నిర్వహించిన ఉమామహేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవంలో ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ ఛార్జ్ డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారుఅనంతరం ఆర్యవైశ్య భవనం ప్రారంభించారు ఈ సందర్భంగా నిర్వాహకులు వారికి జ్ఞాపికను అందచేసి సన్మానించారు టీజీఐడీసీ మాజీ ఛైర్మన్ తన్వీర్ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు



## మనోవేదనతో అనారోగ్యానికి గురై వ్యక్తి మృతి

చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 02. పట్టణానికి చెందిన కట్ల రమేష్ డబ్బులు చెల్లించి కొనుగోలు చేసిన ఆస్తి అతనికి చెందదేమోనని మనోవేదనకు గురై అనారోగ్య బారిన పడి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కట్ల రమేష్ తండ్రిపేరు వెంకటేశం, 45 సంవత్సరాలు, పద్మశాలి,అను వ్యక్తి 2017 సంవత్సరంలో గౌడ లచ్చయ్య మరియు గౌడ రమేష్ ల వద్ద చొప్పదండిలోని మూడు షటర్ల కొనుగోలు గురించి భయాన చేసుకుని సుమారు రూ.48 లక్షలు చెల్లించాడు.ఏడు సంవత్సరాలైన కూడా అట్టి ప్రాపర్టీని కట్ల రమేష్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేశారని ఇదే విషయం మనసులో పెట్టుకొని బాధపడుతూ,క్యాన్సర్ బారిన పడి ఆదివారం సుమారు 11 గంటల సమయంలో కట్ల రమేష్ మరణించాడు. తన చావుకు కారణం గౌడ రమేష్ అతని తండ్రి గౌడ లక్ష్మయ్య అని రాసి ఉన్న కాగితాన్ని కుటుంబ సభ్యులు గుర్తించి ఇట్టి మరణం పై మృతుని భార్య కట్ల శ్రీలత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా గౌడ రమేష్, లచ్చయ్యలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ అనూష తెలిపారు.

# వివిధ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు పరామర్శ

### -ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ రాజునాయక్



యాచారం మార్చ్ 02 (తెలంగాణ పత్రిక):-యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన మూలి కర్ణాకర్,కందికంటి ప్రవీణ్,యంజాల ఈశ్వరయ్య,ముచర్ల లక్మి గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ రాజునాయక్ క్షతగాత్రులను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రతి బాధితునికి 5,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యంజాల చంద్రకాంత్,యాచారం మండల ప్రధాన కార్యదర్శి వర్త్యావత్ గణేష్,సీనియర్ నాయకులు యంజాల వెంకటేష్,మూలి శివ,మూలి సూర్య తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ లింగ బలిజ సంఘం అధ్యక్షుడిగా బాకం ఆంజనేయులు ఎన్నిక

### - ఉపాధ్యక్షులుగా బొజ్జ మల్లేశం,ప్రధాన కార్యదర్శిగా బాకం సంతోష్..
### - కోశాధికారిగా కేంశెట్టి శంకరయ్య,ప్రచార కార్యదర్శిగా బాకం ఆదర్శ్ కుమార్..



చిగురుమామిడి,మార్చ్ 02(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ వీరశైవ లింగ బలిజ సంఘం అధ్యక్షుడిగా బాకం ఆంజనేయులు ఎన్నికయ్యారు.ఆదివారం సాయంత్రం కుల సంఘం సభ్యులందరి సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా బాకం ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా బొజ్జ మల్లేశం,ప్రధాన కార్యదర్శిగా బాకం సంతోష్,కోశాధికారిగా కేంశెట్టి శంకరయ్య,ప్రచార కార్యదర్శిగా బాకం ఆదర్శ్ కుమార్,సహాయ కార్యదర్శిగా కాపాటి రాజయ్య,కార్యవర్గ సభ్యులుగా కెమ్మెట్టి అజయ్, బేడిగం రమేష్,బాకం సదానందంలను ఎన్నుకున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న కుల సంఘం సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.సంఘంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా ముందుంటామని,సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు ఉంటుందని పేర్కొన్నారు.సంఘం సమక్షంలో భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రతి సభ్యుడు కృషి చేయాలని కోరారు.ఎన్నికైన నూతన కమిటీకి సంఘం సభ్యులు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాకం సంపత్,కేమిశెట్టి సమ్మయ్య,బాకం వీరేశం,పత్రి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 2( తెలంగాణ పత్రిక )ఆదివారం రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు కామాక్షి పురం లోని శ్రీ సంజీవ ఆంజనేయ కాశీ విశ్వనాథ్ దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన, నంది, దత్తాత్రేయ, సుబ్రహ్మణ్యస్వామి, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్న రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు , కార్పొరేటర్ ను ఘన స్వాగతం పలికి దేవాలయ కమిటీ సభ్యులు శాల్వాతో ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తిండేరు హనుమంతరావు, దేవాలయ అధ్యక్షులు గాదె నాగరాజు ప్రధాన కార్యదర్శి బాలాచారి, కోశాధికారి కృష్ణారావు, కార్యనిర్వహణ కార్యదర్శి పలుగుల అంజయ్య పటేల్, అశోక్ రాజా, శంకర్ గౌడ్, మరియు బిజెపి నాయకులు తమ్మలి రవి, కల్మ కల్లలింగం, సుధాకర్ రెడ్డి, దర్శనాల సుధాకర్, అరుణ,కాలనీ వాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది,

# నీలం,వెల్నెస్ హాస్పిటల్స్ కు నోటీసులు జారిచేసిన డీఎంఅండ్‌హెచ్‌ఓ

తెలంగాణ పత్రిక మార్చ్ 02 జహీరాబాద్ బాలింత మృతి సంఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన జహీరాబాద్ లోని నీలం హాస్పిటల్, సంగారెడ్డి లోని వెల్నెస్ హాస్పిటల్ కు డి ఎం అండ్ హెచ్ ఓ నోటీసులు జారీ చేశారు. ఆదివారం డి ఎం అండ్ హెచ్ ఓ గాయత్రీ దేవి ఆయా ఆస్పత్రులను సందర్శించి బాలింత మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాల మేరకు ఆసుపత్రులకు నోటీసులు జారీ చేసి బాలింత మృతికి కారణాలను తెలపాలని ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం మదిరి గ్రామానికి చెందిన మహానంద (22 ) మొదట జహీరాబాదులోని నీలం ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకున్నారు



# ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద 9వ రోజు కొనసాగుతున్న సహాయక చర్యలు...

ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ఫిబ్రవరి 22న జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది గల్లంతవడం తెలిసిందే. వారు బతికుండే అవకాశాలు పూర్తిగా అడుగంటిపోయాయి. మృతదేహాల వెలికితీతకు సహాయక చర్యలు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇవాళ 9వ రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీ, నేవీ, ర్యాట్ హోల్ మైనర్స్, పోలీసులు, హైడ్రా టీమ్, సింగరేణి బృందం, పలు ప్రైవేటు కన్ స్ట్రక్షన్ కంపెనీల బృందాలు తవ్వకాలు ముమ్మరం చేశాయి. కాగా, ఇవాళ నాలుగు మృతదేహాలు వెలికితీసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నిరంతరంగా నీటి ఊట వస్తుండడంతో తవ్వకాలకు అడ్డంకిగా మారుతోంది. పూడికను, కత్తిరించిన టన్నెల్ బోరింగ్ మెషీన్ భాగాలను బయటికి తరలించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కన్వేయర్ బెల్ట్ ఇప్పటికీ అందుబాటులోకి రాకపోవడంతో సహాయక చర్యల్లో ఆశించిన వేగం కనిపించడంలేదు! కాగా, సహాయక బృందాలు షిఫ్టుకు 120 మంది చొప్పున 3 షిఫ్టుల్లో పనిచేస్తున్నాయి.

# ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం, రేవంతన్న భరోసా ప్రారంభించిన ముఖ్యమంత్రి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 02 ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం,రేవంతన్న భరోసా పథకాన్ని వనపర్తి జిల్లాలో ఆదివారం ప్రారంభించారు.వనపర్తి జిల్లా కేంద్రంలో వివిధ శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనే నిమిత్తం వచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించారు. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 50 మంది క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీ వర్గాల మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేసారుఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం,రేవంతన్న భరోసా. పథకాలను వనపర్తి జిల్లా నుండి లాంఛనంగా ప్రారంభించారు. ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో మొదటగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తారు. ఈ పథకం కింద రాష్ట్రంలో రూ. 36.64 కోట్ల నిధులతో 42,230 మంది మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి కొరకు కుట్టు మిషన్లు ఇవ్వనున్నారు. మొదటి విడతగా 10,490 మంది మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేయనున్నారుజాబ్ మేళా లో ఎంపికైన వారికి ఉద్యోగ నియామక ఉత్తర్వుల పంపిణీ.మార్చి 1 వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా ఉపాధి కల్పన శిక్షణా శాఖ ద్వారా నాగర్ కర్నూలు ఎం.పి మల్లు రవి, వనపర్తి ఎం.ఎల్. ఏ.తూ డి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు.జాబ్ మేళాలో ఎంపికైన కొంతమంది యువతీ, యువకులకు లాంఛనంగా ఉద్యోగ నియామక ఉత్తర్వులు ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి అంద చేశారు.మార్చి ఒకటిన నిర్వహించిన జాబ్ మేళా లో 39 కంపెనీ లు పాల్గొన గా 572 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. ఇందులో 154 మందిని షార్ట్ లిస్ట్ చేయగా 95 మంది వివిధ కంపెనీలకు ఎంపిక అయ్యారు.ఎస్.హెచ్.జి లకు బ్యాంక్ లింకేజి కింద 1001 కోట్ల రూపాయల చెక్కు పంపిణీఎస్.హెచ్.జి.బ్యాంక్ లింకేజీ కింద జిల్లా గ్రామీణాభివృద్ధి, మెప్మా నాగర్ కర్నూలు, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల మహిళా సంఘాలకు బ్యాంకు రుణాల చెక్కును అందించారఎస్.సి., ఎస్టీ కార్పొరేషన్, బి.సి.కార్పొరేషన్ ద్వారా ఆర్థిక తోడ్పాటు కింద స్వయం ఉపాధి యూనిట్ ఏర్పాటుకు సబ్సిడీ తో చెక్కులు ఒక్కొక్క కార్పొరేషన్ ద్వారా 5 మందికి మొత్తం 15 మంది లబ్ధి దారులకు ముఖ్య మంత్రి చెక్కులు పంపిణీ చేశారుయూనియన్ బ్యాంక్ రెండు కొత్త బ్రాంచీలు ప్రారంభించిన సి.ఎం. ముఖ్యమంత్రి స్వగ్రామము అచ్చంపేట నియోజకవర్గం లోని కొండా రెడ్డి పల్లి, వనపర్తి జిల్లా కలెక్టరేట్(ఐ డి ఓ సి)లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బ్రాంచ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వర్చు వల్ గా ప్రారంభించారు ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ద్వారా పిఎమ్ఈజీపి ముద్ర,సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు,ఎస్.హెచ్.జి.లకు 210 కోట్ల చెక్కు పంపిణీ చేశారు.ఎస్.బి. ఐ బ్యాంక్ ద్వారా వ్యవసాయం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గృహ నిర్మాణం వాహన, వ్యక్తిగత రుణ వితరణ రుణాలు వనపర్తి , జోగులాంబగద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలకు డిసెంబర్ 1, 2024 నుండి ఫిబ్రవరి 22 వరకు 275 కోట్ల 52 లక్షల రూ. ల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు.డి.సి.సి.బి ద్వారా వ్యవసాయ, గొర్రెలు, డైరీ యూనిట్ లకు 202 కోట్ల రూ. ల చెక్కు, %ఎణభీజ% ద్వారా 35 కోట్ల రూ.లు చెక్కు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా హర్వెస్టర్ లు, రైస్ మిల్లు లు, బెకరీ, డైరీ యూనిట్ ల లబ్దిదారులకు 150 కోట్ల 80 లక్షల చెక్కు పంపిణీ చేశారు.ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ద్వారా ఎన్ఎస్ఎంఈ, స్వయం సహాయక మహిళా బృందాలకు రూ. 80 కోట్ల రూపాయల చెక్కును అందజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క), నాగర్ కర్నూల్ ఎం.పి.మల్లు రవి,రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబె దుల్లా కొత్వాల్,వనపర్తి ఎం.ఎల్. ఏ తూడి మేఘా రెడ్డి,దేవరకద్ర ఎం.ఎల్. ఏ జి.మధు సూదన్ రెడ్డి, షాద్ నగర్ ఎం.ఎల్. ఏ వీర్లపల్లి శంకర్,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి,రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాషా,రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ వి.సి.అండ్ ఎం.డి.కాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# స్మగర్లు, దేశద్రోహులను సినిమాల్లో హీరోలుగా చూపిస్తున్నారు: వెంకయ్యనాయుడు

### - హైదరాబాదులో నటి, నిర్మాత కృష్ణవేణి సంస్మరణ సభ
### - హాజరైన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు
### - హీరోల పాత్రలపై దర్శకులు తీరు మార్చుకోవాలని హితవు
### - చెడ్డ పనులను ఎప్పుడూ గొప్పగా చూపించకూడదని సూచన



- దేశంలో సినీ రంగం పోకడలపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. సినిమాల్లో హీరో పాత్రల తీరుపై దర్శకులు పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ఒకప్పుడు సినిమాల ద్వారా ప్రజలకు మంచి సందేశం వెళ్లేదని... ఇప్పుడు స్మగ్లర్లు, దేశ ద్రోహులు, సమాజంలో తప్పుడు విధానాలు పాటించేవాళ్లతో హీరో పాత్రలకు రూపకల్పన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని, దీనివల్ల ఎలాంటి సందేశం వెళుతుందో దర్శకులు ఒకసారి ఆలోచించాలని అన్నారు. చెడ్డ పనులను ఎప్పుడూ గొప్పగా చూపించకూడదని, దీని ప్రభావం పిల్లలపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సినిమా రంగం బాధ్యతాయుతమైన మాధ్యమంగా ఉండాలని వెంకయ్యనాయుడు అభిలషించారు. ఇటీవల కన్నుమూసిన తెలుగు చిత్ర పరిశ్రమ తొలి తరం నటి, నిర్మాత కృష్ణవేణి సంస్మరణ సభ నేడు హైదరాబాదులో ఫిలింనగర్ కల్చరల్ క్లబ్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా వెంకయ్యనాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు.

# నేను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారు

### - హైదరాబాద్ కవాడిగూడలో కిషన్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రెస్ మీట్
### - రెండు తెలుగు రాష్ట్రాల కోసం పనిచేయాలని చంద్రబాబు సూచించారని వెల్లడి
### - వరంగల్ ఎయిర్ పోర్టు క్లియరెన్స్ తన హయాంలో జరగడం సంతోషదాయకమని వివరణ
### - ఒకప్పుడు వరంగల్ ఎయిర్ పోర్టు ఆసియాలోనే అతి పెద్దదని స్పష్టీకరణ

- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నేడు హైదరాబాద్ లోని కవాడిగూడలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... తాను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారని... నువ్వు కేవలం ఆంధ్రప్రదేశ్ కోసం మాత్రమే పనిచేయకుండా, రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం పనిచేయాలి అని గైడెన్స్ ఇచ్చారని వెల్లడించారు. ఏపీ విమానయాన రంగం అభివృద్ధికి ఎంత కృషి చేస్తావో, తెలంగాణ విమానయాన రంగం అభివృద్ధి కోసం కూడా అంతే పాటుపడాలి అని చెప్పారు అని వివరించారు.కేంద్రమంత్రిగా ఎంతో అనుభవం ఉన్న కిషన్ రెడ్డి కూడా తనకు మార్గదర్శిగా నిలిచారని, పెద్దల అనుభవాన్ని ఆసరాగా చేసుకుని తాను ముందుకు పోతున్నానని రామ్మోహన్ నాయుడు తెలిపారు. తాజాగా, వరంగల్ ఎయిర్ పోర్టుకు తన హయాంలోనే క్లియరెన్స్ రావడం సంతోషదాయకం అని పేర్కొన్నారు. వరంగల్ ఎయిర్ పోర్టు గతంలో ఆసియాలోనే అతి పెద్ద విమానాశ్రయంగా ఉండేదని అన్నారు. 1981 వరకు వరంగల్ ఎయిర్ పోర్టులో ఏదో ఒక కార్యకలాపం జరుగుతూనే ఉండేదని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యాక దేశ విమానయాన రంగంలో ఓ విప్లవం మొదలైందని అన్నారు. గత పదేళ్లలో దేశంలో విమానాశ్రయాల సంఖ్య 79 నుంచి 150కి పెరిగిందని చెప్పారు.

# 48 గంటల్లో నీళ్లు విడుదల చేయకపోతే మంత్రి ఛాంబర్ ముందు ధర్నా

## - సిరిసిల్ల పర్యటనలో కేటీఆర్ హెచ్చరిక

- మేడిగడ్డ ప్రమాదం కుట్రపూరితం
- కేసీఆర్ మీద కోపంతో మేడిగడ్డ పర్రెను రిపేర్ చేయకుండా రైతులను గోస పెడుతున్నారు
- కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎర్రటి ఎండల్లో కూడా చెరువులు మత్తడి దుంకినయి
- ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు



ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక / మార్చి 2 కేసీఆర్ అంటే కాళేశ్వరం, కాంగ్రెస్ అంటే శనీశ్వరం అని అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మేడిగడ్డలో జరిగిన కుట్రపూరిత ప్రమాదాన్ని సాకుగా చూపించి కేసీఆర్‌పై ఉన్న కోపం, ద్వేషంతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోయేలా రేవంత్ సర్కార్ చేస్తోందని ఆరోపించారు. సిరిసిల్ల, తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో సాగునీరు లేక వ్యవసాయం సంక్షోభంలో పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువు అని విమర్శించారు. సిరిసిల్లలో పర్యటిస్తున్న కేటీఆర్, ఇవాళ దేవునిగుట్ట తండాలో రైతులను కలిసి వారి సమస్యలను విన్నారు. సాగునీరు లేక తాము పడుతున్న ఇబ్బందులను కేటీఆర్‌కు రైతులు వివరించారు. ఎండిన పంట పొలాలను కేటీఆర్ కు చూపించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు."కేసీఆర్ గారు కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకొచ్చి మల్కపేట రిజర్వాయర్‌లో పోస్తే, దేవునిగుట్ట తండాలో రైతులు సాగు చేసేవారు. మేడిగడ్డ పర్రెను రిపేర్ చేసి నీళు ,, ఇవ్వొచ్చు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఎర్రటి ఎండల్లో కూడా అప్పర్ మానేరు, మిడ్ మానేరు ద్వారా వాగులు, చెరువులు నింపి రైతులను కాపాడాం. ఇప్పుడు సిరిసిల్ల జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. చూస్తూ ఊరుకోం. 48 గంటల్లో నీళ్లు విడుదల చేయకపోతే, మంత్రి ఛాంబర్ ముందు ధర్నా చేస్తా," అని కేటీఆర్ హెచ్చరించారు."కేసీఆర్‌పై కోపం ఉంటే రాజకీయంగా తలపడాలి, రైతులను గోస పెట్టొద్దు. రేవంత్ రెడ్డి ఇప్పటికే 450 మంది రైతులను పొట్టన పెట్టుకున్నాడు. కాంగ్రెస్ రైతు డిక్లరేషన్‌లో ఒక్క మాటను కూడా నిలబెట్టుకోలేదు. రైతు బంధును కూడా ఇవ్వడం లేదు. ఈ ప్రభుత్వానికి కరెంటు ఇచ్చే తెలివి లేదు, నీళ్లు ఇచ్చే తెలివి లేదు," అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు."రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నీళ్లు పాతాళంలోకి, నిధులు ఢిల్లీకి, నియామకాలు గాల్లో కలిసిపోయాయి. ప్రస్తుతం మిడ్ మానేరులో 16 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. 1 టీఎంసీ నీటిని మల్కపేట రిజర్వాయర్‌కు విడుదల చేస్తే ఈ ప్రాంతంలోని రైతులు వ్యవసాయం చేయడానికి సరిపోతుంది. తాగునీటికి 3 టీఎంసీలు చాలు, ఇంకా 13 టీఎంసీలు మిగులుతాయి. తాగునీటికి ఎలాంటి ఇబ్బందీ లేదు," అని కేటీఆర్ స్పష్టం చేశారురైతులు గుండె ధైర్యంతో వ్యవసాయాన్ని కొనసాగించాలన్న కేటీఆర్, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను కాపాడాలన్నారు. సాగునీళ్లు విడుదల చేయకపోతే, అన్నదాతలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని స్వాగతం పలికిన టీపీసీసీ కో ఆర్డినేటర్ దారా భాస్కర్



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని వనపర్తి నియోజకవర్గంలో 1000 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి పూల గుచ్ఛముతో స్వాగతం పలికిన టీపీసీసీ కో ఆర్డినేటర్ దారా భాస్కర్. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గౌరవపూర్వకంగా స్వాగతించారు.అదే విధంగా, నాగర్ కర్నూల్ ఎంపీ డా. మల్లురవి ఆధ్వర్యంలో వివిధ నియోజకవర్గాలకు చెందిన నిరుద్యోగుల కోసం పెద్ద ఎత్తున జాబ్ మేళాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక మల్టీనేషనల్ కంపెనీల ద్వారా అనేక మందికి ఆఫర్ లెటర్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సమన్వయ కర్త ఏ. మధుసూదన్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దరువు అంజన్నకు ఎస్ ఆర్ ఫౌండేషన్ పరామర్శ



దుబ్బాక ప్రతినిధి, మార్చి02(తెలంగాణ పత్రిక):ఓయూ జేఏసీ చైర్మన్, కవి గాయకులు దరువు అంజన్న మాతృమూర్తి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకులు మహమ్మద్ సుల్తానా ఉమర్ ఆదివారం గాజులరామారం హైదరాబాద్ లో అంజన్న నివాసంలో వారి కుటుంబాన్ని పరామర్శించారు. లలితమ్మ చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు ఓయూ జేఏసీ చైర్మన్, కవి గాయకులు దరువు అంజన్న మాతృమూర్తి లలితమ్మ అనారోగ్యంతో ఇటీవలె మృతి చెందారు. దరువు అంజన్న తెలంగాణ ఉద్యమంలో తన ఆట పాటలతో క్రియాశీలకంగా పోరాటం చేశారని అలాంటి వ్యక్తి తల్లి మృతితో తీవ్ర మనస్థాపన గురయ్యారని, మనోధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎస్ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, మహమ్మద్ ఇంతియాజ్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీమా ఎంప్లాయిస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అభి సాయి దత్త ట్రస్ట్‌కి కూలర్ల పంపిణీ







మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 1 ( తెలంగాణ పత్రిక )భారతదేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బీమా కంపెనీలలో ఒకటైన నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ తన వ్యవస్థాపక దినోత్సవాన్ని మార్చి 1, 2025న జరుపుకుంటోంది. ఈ వేడుకల్లో భాగంగా, వృద్ధ తల్లిదండ్రులు అనాథ పిల్లలకు మద్దతు ఇవ్వడానికి కంపెనీ అనేక ఛారిటీ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. అందులో భాగంగా శనివారం హైదరాబాద్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని ఉప్పల్లో అభిసాయి దత్త అనాధ పిల్లల ట్రస్టులో మధ్యాహ్నం 1:00 గంటలకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభి దత్త సాయి చారిటీ అనాధ విద్యార్థులకు జాతీయ బీమా ఎంప్లాయిస్ ట్రస్ట్ ద్వారా రెండు క్రాంప్టన్ కూలర్లను డొనేట్ చేయడం జరిగింది, ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ %ఎ%ఈ ఛారిటీ కార్యక్రమాలు జాతీయ బీమా కంపెనీ సమాజానికి తిరిగి ఇవ్వడం అవసరమైన చోట వ్యాప్తి చేయడం పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తాయి, మా విజయం మా వ్యాపార పనితీరు ద్వారా మాత్రమే కాకుండా, సమాజంపై మాకు ఉన్న సానుకూల ప్రభావం ద్వారా మా సంస్థపై ఉంటుందని మేము విశ్వసిస్తున్నాము. అభిసాయి దత్త ట్రస్టులో జాతీయ బీమా కంపెనీ "ఈ ఛారిటీ కార్యక్రమాలతో మా ఫౌండేషన్ దేను జరుపుకోవడం మాకు గర్వకారణం అవసరంలో ఉన్నవారి జీవితాల్లో అర్థవంతమైన మార్పు తీసుకురావాలని ఎదురుచూస్తున్నాము అని అన్నారు, ఈ గొప్ప లక్ష్యానికి వారి సమిష్టి అంకితభావానికి సాయి దత్త ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ జాతీయ బీమా ఎంప్లాయిస్ ట్రస్ట్ కి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గీతాంజలి కన్నా రీజినల్ మేనేజర్, బి కృష్ణ ప్రసాద్ కె సుజాత మేనేజర్ పరుశురాం ఏ యం సంఘమిత్ర ఏఎం జాతీయ బీమా కంపెనీ ట్రస్ట్ సభ్యులు హాజరయ్యారు.

## నిరుపేద కుటుంబనికి బియ్యం అందించిన కాంగ్రెస్ నాయకులు



చిన్నకోడూరు, మార్చి 02, (తెలంగాణ పత్రిక): చిన్నకోడూరు మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబనికి చెందిన రాళ్లబండి లింగం కూతురు వివాహానికి చిన్నకోడూరు మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం 50 కిలోల బియ్యన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రాజకీయ నాయకుడు నిరుపేద కుటుంబనికి తన వంతు సహాయం చేస్తే జీవితానికి ఒక నిజమైన అర్థం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, ఉపాధ్యక్షులు సందబోయిన పర్శరాం, ఎస్సీసెల్ మాజీ కార్యదర్శి మిట్టపల్లి కనకరాజు, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్, మాజీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, యూత్ కాంగ్రెస్ తాజా ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# డోంకేశ్వర్ - కెనరా బ్యాంక్ శాఖలో నిభందనల ఉల్లంఘన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-02 లంచ్ బ్రేక్ అంటూ తలుపులు మూసివేత గతంలో ఇలాగే ఫిర్యాదులు మారని పరిస్థితిగ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను అందించేందుకు ప్రభుత్వం గ్రామాల్లో బ్యాంకులను ఏర్పాటు చేసింది. కానీ కెనరా బ్యాంక్ ( సిండికేట్ బ్యాంక్ ) డోంకేశ్వర్ శాఖ అధికారులు మాత్రం నిభందనల ఉల్లంఘిస్తు తమకు నచ్చినట్లు వ్యవహరిస్తూ ఖాతాదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.(రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా ) మార్గదర్శకాల ప్రకారం బ్యాంకు ఉద్యోగులకు మధ్యాహ్న భోజన విరామం (లంచ్ బ్రేక్) ఉండే అవకాశం ఉన్నప్పటికీ, బ్యాంకును పూర్తిగా మూసివేయడానికి అనుమతి లేదు. షిఫ్ట్ పద్ధతిలో కొందరు సిబ్బంది బోజనానికి వెళ్లి కొందరు ఖాతాదారులకు సేవలు అందించాలి . కానీ డోంకేశ్వర్ కెనరా బ్యాంక్ శాఖలో మాత్రం లంచ్ బ్రేక్ సమయంలో తలుపులు మూసేస్తూ, ఖాతాదారులను బయట వేచి ఉండేలా చేస్తున్నారు.

### ఇప్పటికే అనేక ఆరోపణలు - మారని ధోరణి..

ఈ శాఖపై ఇప్పటికే అనేక ఫిర్యాదులు వచ్చాయి. సాయంత్రం 5 గంటల ముందు బ్యాంక్ మూసివేయడం, నిర్దేశించిన పని వేళలను పాటించకపోవడం వంటి సమస్యలు తరచుగా ఎదురవుతున్నాయి. దీనిపై బ్యాంక్ హెడ్ ఆఫీస్‌కు ఫిర్యాదులు పంపినా ఇప్పటికీ మార్పు కనిపించడం లేదని ఓ ఖాతాదారుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

### పరిసర గ్రామాల ఖాతాదారుల ఇబ్బందులు...

ఈ శాఖ సేవలను డోంకేశ్వర్ మండల కేంద్రం తో పాటు అన్నారం, సిర్పూర్, నికల్పూర్, కోమటపల్లి వంటి గ్రామాల ప్రజలు అధికంగా వినియోగిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే ఖాతాదారులు లంచ్ టైమ్‌లో తలుపులు మూసేయడంతో గంటల తరబడి బయట వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

### ఖాతాదారుల ఆగ్రహం- చర్యలకు డిమాండ్..

ఇది ప్రభుత్వ బ్యాంకు, ఉద్యోగులు తమ సొంత నియమాలు పెట్టుకుని పనిచేయడం సరైంది కాదు. ఖాతాదారులకు అందుబాటులో ఉండేలా బ్యాంక్ పని వేళలను ఖచ్చితంగా పాటించాలి. తలుపులు మూసివేయడం, ముందే బ్యాంక్ మూసివేయడం కస్టమర్లకు తీవ్ర అన్యాయం. దీనిపై వెంటనే అధికారుల చర్యలు తీసుకోవాలి" అని ఖాతాదారులు మండిపడుతున్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించే బ్యాంకు అధికారులు తమ నిర్లక్ష్య ధోరణిని మార్చుకోనే విధంగా, ఉన్నతస్థాయి అధికారులు దృష్టి సారించాలని ఖాతాదారులు కోరుతున్నారు.

# ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం మరింత బాధ్యతను పెంచింది



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-02 వరదబట్టు వేణు రాజ్ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరదబట్టు వేణు రాజ్ నియామకం కావడం జరిగింది. ప్రస్తుతం వేణు రాజ్ ఎన్ ఎస్ యు ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు .ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కమిటీలో నియామకమైన సందర్భంగా వరదబట్టు వేణు రాజ్ విలేకరులతో మాట్లాడుతూఈ గత 7 సంవత్సరాలుగా జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా అనేక విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో విద్యార్థి నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేసిన నా కష్టాన్ని గుర్తించి ఈరోజు రాష్ట్ర కమిటీలో చోటు కల్పించిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఇంచార్జ్ లు మహమ్మద్ ఫహద్ మరియు ప్రతీక్ సింగ్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకటస్వామి అన్న కు అలాగే నా నియామకానికి కృషిచేసిన జిల్లా కాంగ్రెస్ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నియమించిన జిల్లా ప్రధాన కార్యదర్శిలలో నాకు మొదటి ప్రాధాన్యత కల్పించడంతో నా మీద మరింత బాధ్యత పెరిగిందని జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా ఎలాగైతే విద్యార్థి సంఘం బలోపేతానికి కృషి చేశానో అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా శక్తివంచన లేకుండా అహర్నిశలు విద్యార్థి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అలాగే నా ఈ ప్రయాణంలో నాకు సంపూర్ణ మద్దతు తెలిపి నాకు సహాయ సహకారాలు అందించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మరియు నాతోటి జిల్లా కమిటీ ఎన్ ఎస్ యు ఐ సభ్యులకు,నాయకులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, ఇకపై కూడా మీ అందరి సహాయ సహకారాలు అమూల్యమైన సూచనలు నాకు అందజేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## ఆర్టీసీ ఉద్యోగి పొగాకు సాంబయ్యకు ఘన సన్మానం



నర్సంపేట మార్చి 02 (తెలంగాణ పత్రిక) 1వ వార్డు స్థానికులు ఆర్టీసీ ఉద్యోగి పొగాకు సాంబయ్య పదవి విరమణ సందర్భంగా..వారి స్వగృహం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని పొగాకు సాంబయ్య - రమాదేవి దంపతులను శాల్వతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన 1వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం

## మాజీ సర్పంచ్ రవీందర్ కుమార్ గారి తల్లి నాగమ్మ అంత్యక్రియలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



తెలంగాణ పత్రిక మార్చి 02రాయికోడ్ ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పిపడ్ పల్లి మాజీ సర్పంచ్ రవీందర్ కుమార్ గారి తల్లి నాగమ్మ మరణించడంతో అంత్యక్రియలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాహుల్ కిరణ్, వట్టుపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజినీకాంత్, రాయికోడ్ మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విఠల్ , ప్రధాన కార్యదర్శి కె శంకర్, అల్లాపూర్ మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, పిపడ్ పల్లి మాజీ సర్పంచ్ అనిల్, బీఆర్ఎస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు చదువే ఆయుధం

**- మెరుగైన ఫలితాల కోసం విద్యార్థులు నిత్యం సాధన చేయాలి**
**- విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి**
**- ఏకలవ్య రెసిడెన్షియల్ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**
**- విద్యార్థులకు అందిస్తున్న భోధన, మౌలిక సదుపాయాల తీరుపై ఆరా**





ఎల్లారెడ్డిపేట, మార్చి02,(తెలంగాణ పత్రిక)జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు చదువేఅత్యుత్తమైన ఆయుధమని, మెరుగైన ఫలితాలు సాధించేందుకు నిత్యం సాధన చేయడం ముఖ్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ఆదివారం ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని ఏకలవ్య రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలోని తరగతి గదులు, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్, టాయిలెట్స్, మైదానం, విద్యార్థులకు కల్పిస్తున్న ఇతర మౌలిక వసతులు, సదుపాయాల తీరును కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానికి అనుగుణంగా ముందుకు సాగాలని, చదువే సమాజంలో విలువైన, అత్యుత్తమైన ఆయుధమని తెలిపారు. విద్యార్థులు చదువులో రాణించి, తమ తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని అన్నారు. చదువును మించిన ఆయుధం లేదని, కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యాలయంలోని ప్రతీ తరగతి గదిని సందర్శించి, విద్యార్థులను ఏమైనా సమస్యలు ఉన్నాయా? భోజనం ఎలా ఉంది? ఉపాధ్యాయుల భోధన ఏ విధంగా ఉంది? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఏ విధంగా సన్నద్ధమవుతున్నారు అని ఆరా తీశారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలను సంధించి, విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమంగా రాణించాలని అన్నారు. మెరుగైన ఫలితాలు రావాలంటే ప్రతినిత్యం సాధన చేయాలని సూచించారు. విద్యార్థులకు అత్యుత్తమ భోధన అందిచడంతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు, సౌకర్యాలను కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. డైనింగ్ హాల్ ను సందర్శించి, భోజన తయారీ విధానాన్ని, స్టోర్ రూమ్ నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యాలయం పరిసరాల్లో ఉన్న గడ్డిని తొలగించి, మొత్తం శుభ్రం చేయించాలని గ్రామ పంచాయితీ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు. తనిఖీలో విద్యాలయం ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దు

**- రోగులు నమ్మకంతో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారు... వారికి అత్యుత్తమ వైద్యం అందించడం వైద్యుల కర్తవ్యం**
**- రోగులతో మాట్లాడి వైద్య సేవల తీరును ఆరా తీసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**





సిరిసిల్ల, మార్చి, 02,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని ఆదివారం మిట్ట మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ, జనరల్, ప్రసూతి, ఆర్థో, పిడియాట్రిక్, సర్జికల్ వార్డులను, ఇతర అన్ని విభాగాలను కలెక్టర్ కలియతిరిగి రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రోస్టర్ లో ఎంత మంది వైద్యులు విధులు నిర్వహిస్తున్నారు? ఆసుపత్రిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని వైద్యులు, సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతీ వార్డులో ప్రస్తుతం ఎంత మంది పేషెంట్లు ఉన్నారు? వారికి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు? వారి ఆరోగ్య పరిస్థితి ఏమిటి అనే వివరాలను క్షుణ్ణంగా కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రుల మీద నమ్మకంతో రోగులు అనారోగ్యంతో సుదూర ప్రాంతాల నుండి ఆసుపత్రికి వస్తారని, వారికి అన్ని రకాలుగా భరోసా కల్పించి, మెరుగైన, అత్యుత్తమైన వైద్యం అందించడం ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బంది కర్తవ్యమని గుర్తు చేశారు. లివర్ సమస్యతో బాధపడుతున్న ఒక రోగి పరిస్థితి వైద్యం అందించినా కూడా మెరుగుపడలేదని కుటుంబసభ్యులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే హైదరాబాద్ పంపించి మెరుగైన వైద్యం అందించేలా చూడాలన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని, ప్రతి నిత్యం పర్యవేక్షణ చేయాలని ఆసుపత్రి పర్యవేక్షకులు లక్ష్మీనారాయణ ను కలెక్టర్ ఫోన్ ద్వారా ఆదేశించారు. రోగుల బంధువులు, అటెండర్లతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి ఇక్కడ అందిస్తున్న వైద్యం బాగుందా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. తనిఖీలో వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

# బ్యానర్,స్టిక్కర్లను తొలిగించండి

**- సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు వినతి పత్రం అందజేత.**



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 2.నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహం చుట్టూ ప్రక్కల బ్యానర్లు, స్టిక్కర్లు,జెండాలు, తోరణాలను కట్టడంతో అంబేద్కర్ విగ్రహం కనబడటం లేదన్నారు . వాటిని తొలిగించాలని బి.యస్.పి. రాష్ట్ర ఈసీ మెంబర్ ఎన్. ఈశ్వర్ (న్యాయవాది), బి.యస్.పి. జిల్లా అధ్యక్షులు సింగడే పాండు ఆధ్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.....గత రెండు రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణకు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తే ఆయన అందుబాటులో లేకపోవడంతో కమీషనర్ కు చారవాణి ద్వారా సమాచారం అందిచగా ఆ పని నా పరిధి కాదని సమాధానం చెప్పడంతో సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతి పత్రం అందజేయడం జరిగిందని పాత్రికేయులతో తెలిపారు. మున్సిపల్ ఆఫీస్ నుండి పర్మిషన్లు ఎన్ని రోజుల వరకు బ్యానర్లను స్టిక్కర్లను తోరణాలను జెండాలను కట్టడానికి పర్మిషన్ కు మించి రోజుల ఎక్కువ ఉన్నట్లయితే కట్టిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకొని పెనాల్టీ వేయాలన్నారు.ఆ ప్రదేశంలో హెచ్చరిక బోర్డులు పెట్టాలని ఆయన కోరారు. విగ్రహాన్ని చుట్టూ పరిశుభ్రత ఉంచే విధంగా కార్మికులకు ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ కో కన్వీనర్ నీరడి రవి సభ్యులు సురేందర్ తుకారం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు సేవలు మరువలేనివి



**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- మాజీ స్పీకర్ కు ఘనంగా నివాళి**

సిరిసిల్ల, మార్చి 02,(తెలంగాణ పత్రిక)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీ పాదరావు సేవలు మరువలేనివని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీస్ ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్రపటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వివిధ శాఖల జిల్లా అధికారులు పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు

**-వేడుక లో పాల్గొన్న వలిగొండ మండల బిజెపి పార్టీ నాయకులు.**



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 2యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఏకే ప్యాలస్ లో ఫ్లెక్సీలు కట్ అవుట్ లు కట్టి వారి అభిమానాన్ని చాటుకున్నారు,భారతీయ జనతా పార్టీ శ్రేణులు అభిమానులు మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ను శాలువాతో సన్మానించి వారి సమక్షంలో కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు పార్టీ శ్రేణులు అభిమానులు వలిగొండ మండలం బిజెపి పార్టీ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బూర మాట్లాడుతూ ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు, తన పుట్టినరోజున అన్నదానం పండ్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షు లు ఊట్కూరు అశోక్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బిజెపి పార్టీ పార్లమెంటు మెంబర్ బందారపు లింగస్వామి జిల్లా నాయకులు దంతూరి సత్తయ్య గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల తానేష్ గౌడ్,మండల నాయకులు కొత్త రామచంద్రు మైసొల్ల నరసింహ, బచ్చు శ్రీనివాస్, వివిధ మండలాల మండల అధ్యక్షులకు పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## పాల్వంచలో పలు శుభకార్యాలలో పాల్గొన్న రాష్ట్ర బి.ఆర్.ఎస్ నాయకులు





**- టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్రావు.**

కొత్తగూడెం ఆర్ సి మార్చి 2 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణమునందు, కేటీపీఎస్ యూనియన్ నాయకులు శ్రీధర్ గారి నూతన ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.పాల్వంచ పెద్దమ్మ గుడి వద్ద పొట్ట కామేశ్వరరావు.. శ్రీదేవి దంపతుల కుమారుని వివాహ రిసెప్షన్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.పాల్వంచ పెద్దమ్మగుడి వద్ద బానోత్ రాజునాయక్ గారి కుమారుని వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల శ్రీను,నవభారత్ ఆనంద్ తదితరులు..

# మా డబ్బులతో కట్టించిన నీరాకేఫ్‌ను మా తాడి కార్పొరేషన్‌కు అప్పగించాల్సిందే...





బిక్షమయ్య గౌడ్ పల్లె లక్ష్మణ్ గౌడ్ పల్లె రవి గౌడ్ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ బిజెపి ఓబీసీ మోర్చా గీతా సెల్ మాజీ కన్వీనర్ మాజీ మంత్రి రాజేశం గౌడ్ వృత్తల బాలకృష్ణ గౌడ్ అయిలి వెంకన్న ఎలిగంటి విజయ్ అంబాల నారాయణ శ్రీకాంత్ వేములయ్య చక్రవర్తి గౌడ్ సిద్దు తీగల రామన్న పటేల్ వెంకటేష్ బుర్ర మన్సూర్ దేశ మహేష్ కిరణ్ మీరయ్య పన్నలా కృష్ణ నితీష్ బాబు గోపాల్ గౌడ్ బొంగు రఘు గౌడ్ మహేష్ గౌడ్ తదితరులు గౌడ సంఘాలు పాల్గొన్నారు

**- సర్దార్ సర్వాయి పాపన్న సేన పంజాల శ్రవణ్ గౌడ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 2( తెలంగాణ పత్రిక)గత టిఆర్ఎస్ ప్రభుత్వం నెక్లెస్ రోడ్ లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నీరా కేఫ్ ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం టాడి కార్పొరేషన్ కు అప్పగించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సర్దార్ సర్వాయి పాపన్న సేన రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రివర్యులు శ్రీనివాస గౌడ్ చొరవతో నీరాకేఫ్ ని ఆధునిక హంగులతో ఏర్పాటు చేయడం జరిగింది. కల్లుగీత కార్మిక సంఘం మరియు ఇతర గౌడ, కల్లు గీత సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ప్రారంభ సభలో అన్ని సంఘాల వాళ్ళము పాల్గొన్నాము. రాష్ట్ర బడ్జెట్లో కల్లుగీత కార్మికులకు కేటాయించిన 25 కోట్ల రూపాయలు టాడి కార్పొరేషన్ ద్వారా దీనికోసమే ఖర్చు చేశారు. కానీ దీని నిర్వాహన టూరిజం శాఖకు అప్పగించారు. ఇది సరైనది కాదని కల్లుగీత కార్మిక సంఘం ఆనాడే వారికి చెప్పింది. టూరిజం శాఖ ఈ కేఫ్ లో 6 స్టాల్స్, ఒక హాల్ ని రెంట్ కు ఇచ్చి ఒక స్టాల్ నీరాకు కేటాయించింది. ప్రైవేటు సంస్థ తేనీరా పామ్ ప్రోడక్ట్ డెవలప్మెంట్ సొసైటీ (టీపీడి ఎస్ ) ద్వారా 160 రూపాయలకు లీటర్ నీరా కొనుగోలు చేసి 300 రూపాయల చొప్పున అమ్మి లాభాలు పొందారు. అయినా నష్టాలు వస్తున్నాయ చెప్పి దీనిని తీసివేయాలని చూశారు. బిడ్డింగ్ (వేలంపాట) కు పత్రికలో నోటీస్ కూడా ఇచ్చారు. దీనిని కల్లుగీత కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకించింది. 29-09-2023 న కల్లుగీత కార్మిక సంఘం చొరవతో అన్ని గౌడ కల్లు గీత సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి టిఆర్ఎస్ ప్రభుత్వానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అప్పుడు తాత్కాలికంగా వేలం పాటను నిలిపివేశారు. ఆ తర్వాత శాసనసభ ఎన్నికలు జరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 2024 జనవరిలోనే కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కు మెమోరండం ఇవ్వడం జరిగింది. ప్రధానంగా ఈ విషయం కూడా వారి దృష్టికి తీసుకుపోయాము. 13-06-2024 న ప్రత్యేకంగా నీరాకేఫ్ టాడి కార్పొరేషన్ కు అప్పగించాలని వారికి వినతి పత్రం ఇచ్చాం.దీనిని బేస్ చేసుకొని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి 9-10- 2024 న నీరా కేఫ్ ని టాడి కార్పొరేషన్ కు అప్పగించాలని మెమో ఇచ్చారు.18 -10-2024వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు జరిపి తీర్మానం చేశాము. దీనిని ప్రభుత్వానికి ఇచ్చాము.ఈ సదస్సులో రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పాల్గొని తప్పకుండా ఈ సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అయినా టూరిజం శాఖ దీనిని లెక్క చేయకుండా ఉన్న ఒక్క స్టాల్ ని కూడా తీసివేయాలని చూస్తుంది.ప్రస్తుతం కిరాయికి తీసుకొని నీరా అమ్ముతున్న సంస్థకు మార్చి 6 న కాళీ చేయాలని నోటీసు ఇచ్చారు. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ గౌడ, కల్లుగీత సంఘాలు సర్దార్ సర్వాయి పాపన్న సేన ఆందోళనకు దిగాయి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కల్లుగీత కార్మికులకు బడ్జెట్లో కేటాయించిన డబ్బులతో కట్టించిన ఈ నీరా కేఫ్ ని టాడి కార్పొరేషన్ కి అప్పగించాలి. దీని ద్వారా నెలకు 10 లక్షలకు పైగా ఆదాయం వస్తున్నందున కల్లు గీత కార్మికుల సంక్షేమానికి టాడి కార్పొరేషన్ ద్వారా ఖర్చు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్దార్ పాపన్న సినీ హీరో పంజాల జైహింద్ గౌడ్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ మాజీ ఎమ్మెల్సీ చైర్మన్ కనుక మామిడి స్వామి గౌడ్ మాజీ ఎమ్మెల్యే

## అక్రమంగా నడిరోడ్డులో బోర్వెల్ వేసిన ఇంటి యజమాని



**- సాయి ప్రియ రోడ్ నెంబర్ 03 లో ఇంటి యజమాని నిర్వాహకం**

**- అతనిపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 2( తెలంగాణ పత్రిక )పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని సాయి ప్రియ రోడ్ నెంబర్ 03 లో ఒక ఇంటి యజమాని ఆదివారం అదునుగా అధికారుల కండ్లుగప్పి నడిరోడ్డులో అక్రమంగా బోర్వెల్ వేశాడు.దీంతో ఎవరి అండదండలతో సదరు ఇంటి యజమాని రోడ్డుపై బోరు వేశాడని, అక్రమంగా నడిరోడ్డులో బోర్వెల్ వేసిన యజమానిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## కలెక్టరేట్ లో దుద్దిళ్ల శ్రీపాదారావు జయంతి కార్యక్రమం



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 2:- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని ప్రభుత్వం మార్చి 2న రాష్ట్ర వేడుకగా నిర్వహించింది. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో డి.వై.ఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డి, అధికారులు దుదిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డి.వై.ఎస్.ఓ మాట్లాడుతూ, స్వర్గీయ శ్రీపాద రావు సర్పంచ్‌గా ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానంలో ఎమ్మెల్యేగా, శాసనసభ స్పీకర్‌గా సేవలందించారని అన్నారు. ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టాలలో పాలు పంచుకొని ప్రజానాయకుడిగా ఎదిగారన్నారు. ఈ సందర్భంగా, శ్రీపాద రావు సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు శివరాజ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు ఘన నివాళి అర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



( తెలంగాణ పత్రిక) నూగురు వెంకటాపురం, మార్చి 2 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తోకల శివ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల నాయకులు హాజరై మాట్లాడుతూ అమరులైన అమరవీరుల త్యాగాలను వృధా కానివ్వమని ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని మరో పోరాటానికి అమరుల సాక్షిగా సిద్ధపడాల్సిందిగా కోరారు మీ ఆశయ సాధనలో సాధించి తీరుతామని వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు తోకల శివ, ఎంఆర్పిఎస్ అధికార ప్రతినిధి వేల్పుల మనోజ్, ప్రధాన కార్యదర్శి గుద్దేటి చంటి, ఎంఎస్పి మండల అధ్యక్షుడు యాసం మహేష్, ఎంఎస్పి సీనియర్ నాయకులు కోగిల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కనిపించని కామ ధేనువు అక్షయ పాత్ర కొండ రమేష్

**- ప్రజలే నా సర్వస్వం ప్రజలే నా ప్రాణం ప్రజలే నా కుటుంబం**



ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక/ మార్చి 225 ఏండ్లుగా కనిపించని కామాదేనువు -అక్షయపాత్ర కొ పదవ తరగతి పూర్తి చేసుకుని నిరుపేద కుటుంబం కావడంతో గీత కార్మికుడిగా పనిచేస్తూ కష్టకాలంలో తమ్ముడు మరియు చెల్లి తల్లిదండ్రులను పోషిస్తూ పదవ తరగతి తర్వాత పది సంవత్సరాలుగా పొట్ట కోసం వివిధ కూలీ పనులు చేసుకుంటూ ఉండగా సమాజాన్ని పూర్తిగా అవగాహన చేసుకున్న కొండ రమేష్ మానవ జీవితం శాశ్వతం కాదు ప్రతి ఒక్కరూ ఏదో ఒక రోజు మరణించాక తప్పదు అందరిలాగా ఆలోచించకుండా ఉద్యోగము సంపాదన పెద్ద చదువులు మీద దృష్టి పెట్టకుండా 2002 ప్రాంతంలో ప్రజాసేవ ప్రజల కోసం సేవ ప్రజల కోసం సామాజిక సేవ ఆ కాలంలో ప్రజలు వివిధ ప్రభుత్వ పథకాలు తెలియక ప్రభుత్వ అధికారులతో ఏవిధంగా పని చేయించుకోవాలో తెలియక ఇబ్బంది పడడం గమనించి కుటుంబం ఎంత కష్ట కాలంలో ఉన్న వాటిల్లుంటిని వదిలిపెట్టి 2002 సంవత్సరంలో ప్రజల కోసం గ్రామస్తుల కోసము తన జీవితాన్ని అంకితం చేస్తూ రాజకీయరంగ ప్రవేశం చేశారు. ఆ రోజు నుంచి 25 సంవత్సరాలుగా రాజకీయ రంగం నుంచి వెనక అడుగు వెలుగు చూసుకోలేదు. గ్రామంలో 25 సంవత్సరాల క్రితం నవ యువకుడైన ఉండ రమేష్ ఆర్ఎంపి డాక్టర్ గా ప్రాక్టీస్ చేస్తూ ప్రజల యొక్క ఆరోగ్యాలతో పాటు వారి యొక్క సామాజిక స్థితిని గమనించి ప్రభుత్వ పథకాలు సాధారణమైన ప్రజలకు ఉన్న లోపాలను గమనించి ఆర్ఎంపీ డాక్టర్ గా తన విధి నిర్వహణ పక్కన పెట్టి రాజకీయ రంగ ప్రవేశం చేసినారు. నవ యువకుడైన కొండ రమేష్ గౌడ్ ప్రజాసేవను చురుకుతనాన్ని గమనించిన అప్పటి ప్రభుత్వము అనతి కాలంలోనే ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడిగా నియమించి కొండా రమేష్ గౌడ్ యొక్క సేవలు వినియోగించుకుంటూ పార్టీ యొక్క సంక్షేమ పథకాలు ప్రజల ముందుకు తీసుకెళ్తూ కార్యక్రమాలు ఓటర్ల సంఖ్యను పెంచడం గమనించిన పార్టీ అధిష్టాన వర్గం ఏకంగా పార్టీ హైకమండు తో నేరుగా సంబంధాలు నెలకున్నారు. ఎంత కష్ట కాలంలో కూడా ప్రజాసేవను రాజకీయాలను వదిలిపెట్టుకోకుండా వెన్ను తిరిగి చూసుకోకుండా వెనకడుగు వేయకుండా గత 25 సంవత్సరాలుగా ప్రజాసేవకే అంకితమై ఉండడం గమనించదగ్గ విషయం. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వంలో చేరి యధావిధిగా చురుకుగా పాల్గొంటూ ప్రభుత్వాన్ని మండల స్థాయి ప్రజల మనోభావాల లోపలికి తీసుకెళ్లడంలో విజయవంతం కావడం గమనించిన బిఆర్ఎస్ ప్రభుత్వ అధిష్టాన వర్గము ఇతని సేవలు గుర్తించి నేరుగా పార్టీ అప్పుడు టిఆర్ఎస్ పార్టీలో ఉన్న కొండూరి గాంధీభాపు మరియు టీఎస్ సి ఏ బి తెలంగాణ కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ కొండూరి రవీందర్రావు ఇతని సేవలు గుర్తించి నేరుగా టిఆర్ఎస్ పార్టీ అధిష్టానంతో అనుసంధానం చేసి ప్రభుత్వ పథకాలు మరియు మండలానికి రావలసిన అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు విడుదల చేసే సమయంలో మరియు వివిధ అభివృద్ధి పథకాలు ఏయే పథకానికి ఎన్ని కోట్ల రూపాయలు అవసరమంటాయో కొండ రమేష్ ఇతర నాయకులతో విశ్లేషణ చేసుకున్న తర్వాత నిధులు విడుదల చేయడం జరిగేది దానివల్ల ఎల్లారెడ్డిపేట మండలం అంటేనే రాష్ట్రంలో జనాలు ఎల్లారెడ్డిపేట మారుమూల ప్రాంతాలకు గాని మండలానికి గాని రావడానికి భయపడేవారు మరియు రోడ్లు ఇతర సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడేవారు ఈరోజు ఎల్లారెడ్డిపేట మండలాన్ని ఒక అద్భుతంగా అభివృద్ధి పథంలో నడిపించడానికి తన వంతు కీలకపాత్ర వహించి ఉన్నారు. ఇతని సేవలను గుర్తించి ప్రభుత్వము ఇతనికి 2019 2020 ప్రాంతంలో బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించి వారి సేవలను గుర్తించినారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో మరియు రైతులకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టడంలో అకాల వర్షంలో తడిసిన ధాన్యాన్ని కూడా గిట్టుబాటు ధరకు ప్రభుత్వం పోరాడి కొనిపించిన ఘనత సాధించుకున్నారు. రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఎవరు ఆపదలో ఉండి సహాయార్థం వచ్చిన వారిని అన్నా నేను ఆపదలను ఉన్న అంటే చాలు తక్షణమే ఏ అర్ధరాత్రి అయినా అపరాత్రైనా లేకుండా పూర్తి సహాయస గత 25 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. గ్రామంలో ఎవరు చనిపోయిన కులము మతము బేధము లేకుండా ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ ఆ కుటుంబానికి ఆత్మస్థైర్యాన్ని మరియు ప్రభుత్వం పరంగా రావాల్సిన సహాయము చేస్తున్నారు. ఎవరంటే ఊరంటేనే మనం మనమంటేనే ఊరు మనమందరం కలిస్తేనే ప్రభుత్వం ఒక కుటుంబం ఒక బలగం . గొల్లపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి అన్ని రాజకీయ పార్టీలతో చనువుగా ఉంటూ ఎలాంటి వివాదము లేని సౌమ్యమైన వ్యక్తిత్వం గల మనిషి కావడంతో ఏ ప్రభుత్వ వచ్చిన ఇతని యొక్క ప్రతిపాదనలు గ్రామ అభివృద్ధి కోసం ఆమోదరలు పొందుతున్నాయి దానితోపాటు పేద ప్రజలకు ఆరోగ్యం రీత్యా వైద్యం విద్య చదువు రీత్యా తన వంతు పూర్తి సహాయము గత 25 సంవత్సరాలుగా చేస్తూనే ఉన్నారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా తన సొంత గ్రామం తన సొంత తల్లిగా భావిస్తూ ఎన్ని ఒడిగడుగులు వచ్చిన ఎన్ని విమర్శలు వచ్చినా అన్నిటికి తట్టుకొని ఇప్పటికీ మనిషిలో మార్పు లేకుండా గత మూడు దశాబ్దాల క్రితం ఏ విధంగా అయితే ఉన్నాడో అదే విధంగా మనిషిలో మార్పు లేకుండా ప్రజాసేవలో నిరంతరం మాజీమంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే కేటీఆర్ గారిని వారి గృహంలో వ్యక్తిగతంగా కలిసి గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపించడానికి కావలసిన నిధులను ఎమ్మెల్యే కోటా కింద మరియు ప్రభుత్వం తో మాట్లాడి నిధులు కేటాయించమని వ్యక్తిగతంగా ఊరుకోం రాజయ్య పడడం జరిగింది. వివరాల్లోకి వెళ్లి పరిశీలించగా ఇతను ఒక కనిపించని కామాదేనువు కనిపించని అక్షయపాత్ర ఎవరు ఏ ఆపాద అని వచ్చినా ఎవరు ఏ ఆపదలో ఉన్నారని తెలుసుకొని వెళ్లి మరి మూడో కంటికి తెలియకుండా వారి వంతు ఆర్థిక రాజకీయ సహాయము చేయడంతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే బాధితులకు నిధులు ఇప్పించడంలో ఒక అనుభవజ్ఞుడు గా ప్రజలు భావిస్తున్నారు. తన జీవితం మొత్తం గ్రామ ప్రజల కోసం వారి సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం వారి సమస్యలు తీర్చడం కోసం తన జీవితాన్ని గుర్తిస్తాయిలో అంకితం చేయడం చెప్పుకోదగ్గ విషయం. జిల్లా స్థాయి నాయకులు అధ్యక్షుడు చీటీ నర్సింగరావు చిక్కాల రామారావు జిందం చక్రపాణి కళ మంచ శ్రీనివాస్ చీటీ లక్ష్మణరావు సీనియర్ నాయకులు అందే సుభాష్ జిల్లా స్థాయి నాయకులు మరియు గౌరవ ఎమ్మెల్యే కేటీఆర్ అనుసంధానం తో వారి ఆశీస్సుల తన రాజకీయ జీవితం ముందుకు నడుస్తుందని తెలిపారు కొండ రమేష్

# విజ్ఞాన్ వైభవ్ 2025 జాతీయ విజ్ఞాన దినోత్సవం






ఇబ్రహీంపట్నం,మార్చి2,(తెలంగాణ పత్రిక) విజ్ఞాన్ వైభవ్ 2025 (జాతీయ విజ్ఞాన దినోత్సవం - రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ), వైమానిక సంఘం (ఏఈఎస్ఐ), యువత శ్రేష్ఠత కొరకు కలాం సంస్థ (కేఐవైఈ))విజ్ఞాన్ వైభవ్ 2కే25, జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని 2025 ఫిబ్రవరి 28 నుండి మార్చి 2 వరకు హైదరాబాద్ గచ్చిబౌళి స్టేడియంలో అట్టహాసంగా జరిగింది. రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ), వైమానిక సంఘం (ఏఈఎస్ఐ), మరియు యువత శ్రేష్ఠత కొరకు కలాం సంస్థ (కేఐవైఈ) సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం, భారతదేశ రక్షణ, వాయుసేన, శాస్త్ర పరిశోధనలలో సాధించిన పురోగతిని కళ్ళకు కట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గార్లు హాజరయ్యారు. ఈ ప్రదర్శన లక్షకు పైగా ప్రజలను ఆకర్షించింది. యువత శ్రేష్ఠత కొరకు కలాం సంస్థ వ్యవస్థాపకులు మరియు ఛైర్మన్ నరేష్ ఇండియన్, మరియు మార్గదర్శకులు డాక్టర్ జి. సతీష్ రెడ్డి, మాజీ ఛైర్మన్ రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ. యువత శ్రేష్ఠత కొరకు కలాం సంస్థ విద్యార్థి సమన్వయకర్తలు ఎస్.కే. గౌస్, కడారి జోహానస్ కెప్లర్, ప్రధాన నిర్వాహకుడు మనోజ్, సమన్వయకర్తలు ధనరాజ్, అనిల్, సృజన్, ఆకాష్, వినయ్ వంటి వారు లక్ష మంది విద్యార్థులతో సమన్వయం చేశారు. రక్షణ సాంకేతికతలు, ఉపాధి అవకాశాలను వివరిస్తూ, డ్రోన్లను గుర్తించి నిలువరించే అధునాతన జామ్మర్‌ను ప్రదర్శిస్తూ ఈ ప్రదర్శన విజయవంతమైంది.